PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 37, పేజీలు : 10+4 వెల : 6.50


# కవితకు నోటీసు

## లిక్కర్ స్కాంలో కదులుతున్న డొంక

## నేడు ఢిల్లీలో విచారణకు రావాలని ఇడి ఆదేశం

## దీక్ష కారణంగా తేదీ మార్చాలని కోరిన కవిత..

## అంగీకరించిన ఇడి, 11కు మార్పు

## తాజా పరిణామాలపై తెలంగాణలో ఉత్కంఠ



బుధవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలో కవిత

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో బుధవారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో సిబిఐ ఎఫ్ఐఆర్‌లో నిందితురాలిగా వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి, సిఎం కెసిఆర్ తనయ కవితకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీచేసి గురువారం నాడు ఢిల్లీలో జరిగే విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. కాగా తనకు ఈడీ నుంచి తాఖీదులు అందిన మాట నిజమేనని వెల్లడించిన కవిత గురువారం నాడు విచారణకు రాలేనని, ముందస్తు షెడ్యూల్‌వల్ల ఈ నెల15వ తేదీ తరువాత ఎప్పుడైనా విచారణకు ≫2

## హస్తిన చేరిన కవిత

### రేపు దీక్షకు రెడీ

### ఆందోళన వద్దు.. పార్టీ అండగా ఉంటుంది: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి8:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. కవితతో మాట్లాడేందుకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు బయట మీడియా ప్రతినిధులు ఎదురుచూశారు. మీడియా అడిగినప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వెళ్లిపోయారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలన్న ≫2



## ఇక కేంద్రంపై ముమ్మర పోరాటం

### పార్టీ శ్రేణులకు సిఎం కెసిఆర్ దిశానిర్దేశం

### రేపు బిఆర్ఎస్ విస్తృత కార్యవర్గ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి8:** తాజా పరిస్థితులపై చర్చించేందుకు బిఆర్ఎస్ ఈనెల 10న సమావేశం కానుంది. పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన పార్లమెంటరీ పార్టీ,శాసనసభా పక్షం,రాష్ట్ర కార్యవర్గం సంయుక్త సమావేశం జరుగనున్నది. ఈ సంయుక్త సమావేశానికి హాజరు కావాలని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇప్పటికే ఆహ్వానం పంపారు. ఈ విస్తృత సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గం,జిల్లా అధ్యక్షులు,జెడ్పీ,కార్పొరేషన్ల చైర్మన్లు హాజరుకానున్నారు. ఎన్నికల సంవత్సరమైన నేపథ్యంలో ప్రజల్లోకి ప్రభుత్వ కారక్రమాల అమలుతీరు... పార్టీ కార్యకలాపాలు... తదితర అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ కార్యాచరణపై నేతలకు అధ్యక్షుడు కెసిఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ప్రభుత్వ,పార్టీ కార్యకలాపాలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఆహ్వానితులు ప్రతీ ఒక్కరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని నేతలకు ఆదేశాలుఅందాయి. ఒకవేళ ఈడీ నోటీసులు అందుకున్న కవిత ఆరెస్ట్ అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో కేంద్రం విమర్శలు సంధిస్తూ ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదే సమయంలో కేంద్రంలోని బిజెపి పరిపాలనా తీరు, విపక్షాలపై చేస్తున్న దాడులకు నిరసనగా కార్యకమాలు చేపట్టాలని సిఎం స్పష్టం చేసే అవకాశం ఉంది. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేయడం బిఆర్ఎస్ పార్టీలో ≫7

# 'ఆరోగ్య మహిళ' కొత్త గిఫ్ట్



బుధవారం కరీంనగర్‌లో 'ఆరోగ్య మహిళ' పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

### పథకాన్ని ప్రారంభించిన మంత్రి హరీష్‌రావు

### మహిళా దినోత్సవం రోజున ఇది సిఎం కెసిఆర్ కానుక

### 100 ఆసుపత్రుల్లో తొలుత ఆరంభం

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** మహిళల ఆరోగ్యమే.. కుటుంబ ఆరోగ్యమని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మహిళా దినోత్సవం రోజు సిఎం కెసిఆర్ మహిళలకు అందిస్తున్న మరో గొప్ప గిఫ్ట్ ఆరోగ్య మహిళ పథకం అని కితాబిచ్చారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని బుట్టి రాజారాం కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ పథకాన్ని మంత్రి హరీష్‌రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కష్టాలు తీర్చేందుకు అనేక పథకాలు తెచ్చిన ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. ఆడపిల్లల కోసం రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభించామని, గర్భిణుల కోసం ఆరోగ్య లక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని, మహిళల రక్షణ కోసం షీ టీంలు, ఆడపిల్లల పెళ్లి కోసం కళ్యాణలక్ష్మి పథకాలు చేపడుతున్నామన్నారు. మహిళలు తాము పడుతున్న ఆరోగ్య సమస్యలు బయటకు చెప్పుకోవడానికి బిడియపడుతుంటారన్నారు. ఆసుపత్రిలోని మగ డాక్టర్లకు సమస్యలు చెప్పుకోలేక ఆసుపత్రికి వెళ్లడమే మానేశారన్నారు. అలాంటి వారి కోసమే ఆరోగ్య మహిళ పథకం అన్నారు. ఇందులో మహిళలు సాధారణంగా ఎదుర్కొనే 8 రకాల వైద్య సేవలు అందుతాయన్నారు. ఇకపై మహిళా వైద్యులతో, మహిళా సిబ్బందితో ఆరోగ్య మహిళ పేరుతో బుధవారం నుండి 100 ఆసుపత్రుల్లో ప్రారంభిస్తున్నామన్నారు. ఆసుపత్రుల సంఖ్యను దశలవారీగా పెంచుతామన్నారు. ప్రతి మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 100 ఆసుపత్రుల్లో మహిళల కోసం ప్రత్యేక పరీక్షలు చేసి మందులు, వైద్యం ఉచితంగా అందిస్తామన్నారు. సర్జరీలు, ఇతర అడ్వాన్స్‌డ్ వైద్య పరీక్షల కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక సెంటర్ పెడుతున్నామన్నారు. తల్లి బాగుంటేనే కుటుంబం బాగుంటుందన్న ఆశయంతో ఈ పథకం ప్రారంభిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఆరోగ్య మహిళ ఆసుపత్రుల సంఖ్యపెంచుతామన్నారు. మహిళలంతా ఈ పథకాన్ని సద్వినియోగం ≫2

# నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

### గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల పేర్లు ఖరారు

### ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ, పోడు పట్టాలపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి8:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం గురువారం సమావేశం కానుంది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన ప్రగతి భవన్‌లో గురువారం మధ్యాహ్నం కేబినెట్ భేటీ కానుంది. ఇండ్లు,ఇళ్ల స్థలాలకు సంబంధించిన అంశాలు, అర్హులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. సొంత జాగా ఉన్నవారు ఇళ్లు నిర్మించుకునేందుకు మూడు లక్షల రూపాయల ఆర్థిక సాయం ఇచ్చే పథకాన్ని కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన విధి విధానాలపై కేబినెట్‌లో చర్చించి ఖరారు చేయనున్నారు. ఇళ్ల స్థలాలపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం.... ఇళ్ల స్థలాలు,క్రమబద్దీకరణ, పట్టాల పంపిణీ దిశగా కసరత్తు చేస్తోంది. అవకాశం ఉన్నచోట పట్టాల పంపిణీ కోసం అనువైన స్థలాలు, వాటి వివరాలను గుర్తించారు. దీంతో ≫2






## ప్రభుత్వ ఆస్తులు తరిగి కల్వకుంట్ల ఆస్తులు పెరిగాయి

-కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 8,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్తులు తరిగాయని, కల్వకుంట్ల కుటుంబ ఆస్తులు పెరిగాయని కేంద్ర సాంస్కృతిక,పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్వకుంట్ల కుటుంబానికి ఆపదొస్తే తెలంగాణ సమాజానికి ముడిపెట్టడం ఏంటని ప్రశ్నించారు. తొమ్మిదేండ్లుగా తెలంగాణను దోచుకున్నది చాలదన్నట్లు ఢిల్లీలో దోస్తీ కట్టి లిక్కర్ కుంభకోణానికి తెరలేపారన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో ఐదేండ్లు మహిళా మంత్రి లేకుండా పాలన కొనసాగించి నేడు మహిళా బిల్లు గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక 2014లో మహిళల జనాభాకంటే పురుషుల జనాభా ≫7



# జననం.. మరణం నకిలీ!

## 21వేల ధ్రువపత్రాల జారీపై మేయర్, కమిషనర్ ఆగ్రహం

### సూత్రధారుల ఏరివేతకు విజిలెన్స్ విచారణ

### రద్దయిన వారికి నోటీసులు



నకిలీ జనన ధ్రువపత్రం

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధి(జిహెచ్ఎంసి)లో నకిలీ జనన, మరణ ధృవపత్రాల జారీపై విజిలెన్స్ విచారణ ప్రారంభమైంది. కీలక పాత్ర ఎవరు? సూత్రధారులుఎవరు? అన్న అంశంపై అధికారులు దృష్టిసారించారు. అయితే ఈ కేసును ఎంత మేర విచారణ చేస్తారు? ఎంత మందిపై కఠిన చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే. బల్దియాలో ఏ సంఘటన జరిగినా మూడు నాళ్ల ముచ్చటగానే ముగిస్తుంది. గతంలో నాలాల పూడికతీతకు సంబంధించి నకిలీ బిల్లులను డబ్బులు డ్రా చేసుకున్న సంఘటన తెలిసిందే. ద్విచక్ర వాహనాలు, ఆటోలలో పూడిక తీతను తరలించినట్లు బిల్లుల ద్వారా కోట్లాది రూపాయలను ఖజానా నుంచి డ్రా చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో తూతూమంత్రంగా విచారణ జరిపి ముగించారు. తాజాగా జనన, మరణ దృవపత్రాల కేసు విషయంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటి వరకు జిహెచ్ఎంసి పరిధిలో 21వేల ≫2





మొతెరా స్టేడియం ప్రేక్షకులకు అభివాదం చేస్తున్న ప్రధానులు మోదీ, అల్బనీస్

గురువారం అహ్మదాబాద్‌లోని మొతెరా స్టేడియంలో భారత్-ఆస్ట్రేలియా క్రికెట్ కెప్టెన్‌లతో ఇరుదేశాల ప్రధానులు మోదీ, అల్బనీస్

# సందడే సందడి..

≫ ఇద్దరూ టాస్‌కిముందు మైదానంలోకి వచ్చారు. తర్వాత గ్యాలరీలో కూర్చుని కాసేపు మ్యాచ్‌ని వీక్షించారు. మ్యాచ్‌మొదలైన అర్ధగంట తర్వాత నరేంద్రమోడీ స్టేడియంనుంచి వెలుపలికి వచ్చేసారు. మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ జట్టుకి మోడీ స్టేడియంలో ఉన్నపుడే ఆసీస్ ఫస్ట్ వికెట్‌తీసే ఛాన్స్ వచ్చింది. కానీ వికెట్ కీపర్ కెఎస్‌భరత్ ఆవికెట్‌ను చేజార్చాడు. ఫాస్ట్‌బౌలర్ ఉమేష్‌యాదవ్ బౌలింగ్‌లో ఓపెనర్ ట్రావిస్‌హెడ్ ఇచ్చిన క్యాచ్‌ని భరత్ నేలపాలు చేసాడు. దాంతోమోడీ నిరాశతో స్టేడియం బయటికి వెళ్లిపోయారు. మ్యాచ్‌కి ముందు భారత ఆటగాళ్లను ప్రధాని మోడీకి కెప్టెన్ రోహిత్‌శర్మ పరిచయం చేయగా రోహిత్‌కి టీమిండియా టెస్టు క్యాప్‌ని మోడీ అందచేసారు. కాగా స్టేడియంకకు వచ్చిన ఇద్దరుప్రధానులను బిసిసిఐ ఘనంగా సత్కరించింది. బిసిసిఐ తరపున అధ్యక్షుడు రోజర్‌బిన్నీ ఆసీస్‌ప్రధానికి ప్రత్యేక మెమోంటోను అందచేసారు. బిసిసిఐ కార్యదర్శి జైషా ప్రధాని మోడీకి జ్ఞాపికను అందించారు. ఇరుదేశాలమధ్య 75 ఏళ్ల స్నేహబంధానికి గుర్తుగా ఇరువురుప్రధానులు గురువారంమొతేరా స్టేడియంలో సందడిచేసారు. మ్యాచ్‌కు ముందు ఇరుదేశాలప్రధానులు ఇరుజట్ల కెప్టెన్లకు కెప్టెన్సీ టోపీలను అందచేసారు. రెండుజట్లలోని సభ్యులను ఇరుదేశాలప్రధానమంత్రులకు జట్టు కెప్టెన్లు పరిచయంచేసారు.

# రాకేశ్‌రెడ్డికి జీవితఖైదు

≫ మరో 11 మందిని నిర్దోషులుగా తేల్చింది. ఏసీపీ మల్లారెడ్డితో పాటు మరో ఇద్దరు సిఐలను నిర్దోషులుగా ప్రకటించింది. హనీట్రాప్‌తో జయరాం హత్యకు కుట్రపన్నిన రాకేశ్‌రెడ్డి.. జయరాంను దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు పక్కా ఆధారాలతో చార్జిషీట్ దాఖలు చేయడంతో నిందితుడికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. చిగురుపాటి జయరాం మృతదేహాన్ని 2019 జనవరి 31న అప్పటి కృష్ణా జిల్లా నందిగామ సమీపంలో ఐతవరం వద్ద ఒక కారులో అక్కడి పోలీసులు గుర్తించారు. ఏపీపోలీసులు దర్యాప్తు చేసి జూబ్లీహిల్స్‌లోని రాకేశ్‌రెడ్డి అద్దె నివాసంలో హత్య జరిగినట్లు తేల్చి కేసును తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేశారు. 2019 ఫిబ్రవరి 7న జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఈ సంఘటనపై జయరాం మామ పిచ్చయ్య చౌదరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. 2019లో నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. అందులో తెలిపిన వివరాల ప్రకారం.. అమెరికానుంచి వచ్చిన జయ రాంను హనీట్రాప్ చేసి జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్‌కు పిలిపించి అక్కడ సినీనటుడు పింగ్‌పాంగ్ అలియాస్ సూర్యప్రసాద్‌కు చెందిన కారులో రాకేశ్‌రెడ్డి కిడ్నాప్ చేశాడు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 10లోని తన అద్దె ఇంటిలో హతమార్చారు. ఇందుకు విస్లావత్ విశాల్, రాకేశ్‌రెడ్డి అపార్ట్‌మెంట్ కాపలదారు దున్నే శ్రీనివాస్, ఎస్‌ఆర్‌నగర్‌కు చెందిన నీనావత్ నగేశ్ సహకరించారు. అనంతరం మృతదేహాన్ని కారులో వేసుకొని విజయవాడ వైపు వెళ్లారు. ఈ హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు మృత దేహాన్ని నందిగామ వైపు తీసుకెళ్లేందుకు అప్పటి నల్లకుంట ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాసులు, రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ ఎం.రాంబాబు, ఇబ్రహీంపట్నం ఏసీపీ మల్లారెడ్డి సాయం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ముగ్గురు పోలీస్ అధికారులతో పాటు కూర అంజిరెడ్డి, నర్సింహా రెడ్డి, సుభాష్‌చంద్రారెడ్డి, పింగ్‌పాంగ్‌లతో పాటు మొత్తం 12 మందిని పోలీసులు ఈ కేసులో నిందితులుగా చేర్చారు. నేరారోపణలు రుజువు కాకపోవడంతో రాకేశ్‌రెడ్డి మినహా మిగిలిన నిందితులపై కేసును కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఏ2గా ఉన్న విస్లావత్ విశాల్ ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో ఉన్నాడు. ఇతనిపై ఇతర కేసులు లేకపోతే జైలు నుంచి విడుదల చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసులో ప్రధాన సూత్రదారి రాకేశ్‌రెడ్డి నాలుగేళ్లుగా జైలులోనే ఉన్నాడు. రాకేశ్‌రెడ్డి ఓ వ్యక్తి ద్వారా సెల్‌ఫోన్‌ను జైలుకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలోనే కొందరు వ్యక్తులతో కలిసి ఈ కేసును వాదిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లపై బెదిరింపులకు పాల్పడి పోలీసులకు చిక్కాడు. ఈ కేసుపై దాదాపు నాలుగేళ్ల పాటు విచారణ జరగగా చివరికి రాకేశ్‌రెడ్డికి జీవిత ఖైదు విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువడింది.

## వారం - వర్జ్యం

**10-3-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాభాద్ర
తదియ రా.08-20; చిత్త తె.06-01
వర్జ్యం ప.01-28 ల 03-07
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** గృహ లాభం. శుభ కార్యాల కోసం అధిక ధనం ఖర్చు చేస్తారు.

**వృషభం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగం లభిస్తుంది. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**కర్కాటకం:** ఉద్యోగులకు బాగుంటుంది. వ్యాపారులకు ఆర్థిక లాభాలుంటాయి.

**సింహం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తవుతాయి.

**కన్య:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. జాయింటు వ్యవహారాలు పరిష్కారం.

**వృశ్చికం:** కుటుంబ సౌఖ్యం. ఉన్నతాధికారులతో సహనంతో ప్రవర్తించండి.

**ధనుస్సు:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. మానసిక ఆందోళన.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కుంభం:** ధార్మిక చింతన అలవడుతుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఆగస్టు 16న దళితబంధు వేడుకలు

≫ పథకం కోసం ఇటీవల బడ్జెట్‌లో రూ.12వేల కోట్లను కేటాయించామని పేర్కొన్నారు. గృహ నిర్మాణ సంస్థ ద్వారా గతంలో నిర్మించుకున్న ఇందిరమ్మపథకంలో రూ.4వేలకోట్ల ఇళ్ల అప్పులను రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. అప్పటి ప్రభుత్వాలు పేదల ఇళ్ల నిర్మాణాలకు ఆర్థికసాయం అందించక పోవడంతో అవి బకాయిలుగానే ఉండిపోయాయని, ఒక్కో ఇంటికి రూ.60వేలు, రూ.90వేలు అప్పులుగా ఉండిపోయాయని ఆయన స్పష్టం చేశారు.

**ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరిస్తాం**

ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఒక్క రూపాయి లేకుండా జీవో 58,59 కింద దరఖాస్తులను పరిష్కరించి ఇంటిపై హక్కు కల్పించాలని కేబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు. జీవో 58 కింద ఒక లక్షా 45వేల 668 మందికి పట్టాలు ఇచ్చామని, జీవో 59 కింద 42వేల మంది లబ్ధి పొందారని తెలిపారు. ఈ జీవోల కింద సకాలంలో కొందరు దరఖాస్తు చేసుకోలేకపోయారని, కటాఫ్ డేట్ రిలాక్సేషన్ ఇవ్వాలని ప్రజాప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు అందాయని, ఆ విజ్ఞప్తులనుదృష్టిలో ఉంచుకొని మరోసారి వారికి అవకాశం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. కొత్తగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఇళ్లపై పేదలకు హక్కును కల్పించేందుకు కటాఫ్ డేట్ నెల రోజుల పాటు రిలాక్సేషన్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మాణ పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 14న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నామని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలోని దళితులందరినీ హైదరాబాద్ తీసుకొచ్చి లక్షలాది మంది సమక్షంలో ఒక గొప్ప పండుగ మాదిరిగా ఈ కార్యక్రమం నిర్వహిస్తామని, భారీబహిరంగ సభఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. సచివాలయం, అమరుల స్మారక స్థూపం పనులు తుది దశలో ఉన్నాయని, నెల రోజులు అటు ఇటుగా జూన్ 2లోగా వీటిని కూడా ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్రంలో గొర్రెల పంపిణీ కోసం 7.31లక్షల మంది లబ్ధిదారులను గతంలోనే గుర్తించామని, అందులో రెండో విడుత గొర్రెల పంపిణీ పూర్తి చేయాలని కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. ఇందుకోసం రూ.4,463 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్‌లో ప్రారంభించి... ఆగస్టు నాటికి పూర్తి చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో 4లక్షల ఎకరాల పోడు భూములకు సంబంధించి 1,55,393 మంది అడవి బిడ్డలకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని, ఇప్పటి వరకుగుర్తించిన లబ్ధిదారులకు పట్టాలు ముద్రించి పంపిణీకిసిద్ధంగా ఉన్నాయని, ఈ ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి హరీష్‌రావు తెలిపారు. పోడు భూముల పంపిణీ వెంటనే ప్రారంభించాలని కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు.

కాశీ, శబరిమలల్లో రాష్ట్ర భక్తుల కోసం భవనాలు

రాష్ట్రం నుంచి కాశీ, శబరిమల యాత్రలకు ప్రజలు భారీగా వెళ్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే కాశీ, శబరిమలల్లో రాష్ట్ర భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెండు చోట్ల వసతి భవనాలు నిర్మించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించినట్లు చెప్పారు. కాశీలో వసతి గృహ సముదాయం కోసం రూ.25కోట్లు, శబరిమలలో వసతి గృహం కోసం రూ.25కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. కాశీలో వేగంగా పనులు పూర్తి చేసేందుకు సిఎస్, మంత్రుల బృందం కాశీ వెళ్లి అక్కడి అధికారులతో చర్చించనుందని, అక్కడ ప్రభుత్వ స్థలం లభ్యంకాకపోతే ప్రైవేటు స్థలం కొనుగోలు చేసి అన్ని వసతులతో కూడిన సముదాయం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శబరిమలలో కూడా వసతి గృహ నిర్మాణం కోసం కేరళ వెళ్లేందుకు సిఎంవో అధికారిణి ప్రియాంక వర్గీస్‌కు అప్పగించారు. గతంలోనే సిఎం కెసిఆర్ కేరళ ముఖ్యమంత్రితో మాట్లాడినప్పుడు శబరిమలలో మంచి స్థలం ఇచ్చేందుకు ఆ రాష్ట్ర సిఎం అంగీకరించారని మంత్రి హరీష్‌రావు తెలిపారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:09/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 252816
2nd Prize Rs.7000/- 56013
3rd Prize Rs.3500/-
06006 08264 22223 44736 44898
69987 75552 83297 92522 95621
4th Prize Rs.200/-
0876 2234 4039 4090 6365 6953 8826
8874 9359 9822
5th Prize Rs.100/-
1156 1647 3951 4840 5571 5959 6066
6082 7343 9993
6th Prize Rs.50/-
0211 1330 2882 4613 6335 7745 9008
0238 1658 2891 4669 6474 7762 9282
0350 1686 2898 4767 6665 7766 9435
0483 1734 3103 4790 6744 7801 9580
0621 1815 3275 4791 6745 7844 9693
0636 1862 3288 4792 6747 8004 9694
0660 1987 3299 4867 6776 8006 9794
0737 2106 3307 4940 7130 8103 9850
0862 2168 3329 5079 7356 8425 9875
1056 2233 3501 5516 7358 8432 9933
1070 2523 3534 5582 7421 8464
1081 2544 3610 5596 7429 8482
1109 2600 3690 5605 7431 8514
1195 2664 4025 6007 7465 8597
1303 2866 4068 6325 7498 8811

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 189935
2nd Prize Rs.7000/- 38894
3rd Prize Rs.3500/-
05292 10976 19143 25240 40050
44000 49793 59404 91762 96430
4th Prize Rs.200/-
1324 1540 1944 4135 5093 5714 8899
9409 9694 9726
5th Prize Rs.100/-
0399 0703 1700 2994 3826 3834 4347
8272 8587 9882
6th Prize Rs.50/-
0115 1592 3358 4871 6241 8287 9259
0118 1623 3414 4919 6279 8321 9288
0288 1749 3441 5049 6294 8356 9484
0342 1816 3510 5072 6305 8449 9494
0587 1952 3987 5082 6353 8474 9522
0635 1966 4103 5134 6385 8680 9554
0645 2242 4159 5201 6484 8690 9654
0742 2301 4189 5324 6767 8697 9880
1015 2358 4379 5570 6786 8749 9903
1127 2363 4392 5588 6984 8759 9997
1214 2496 4419 5653 7073 8781
1304 2756 4512 5837 7253 8871
1358 2851 4567 5839 7316 8909
1421 2940 4789 5974 7367 8940
1457 3057 4869 6233 7602 9211

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:09/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 451748
2nd Prize Rs.7000/- 68884
3rd Prize Rs.3500/-
02383 10417 11520 13991 32016
35975 44460 47123 60989 98790
4th Prize Rs.200/-
0985 1845 2450 2591 4316 4786 5341
7357 7832 9375
5th Prize Rs.100/-
0145 2538 3006 4035 4736 7226 8553
9913 9949 9986
6th Prize Rs.50/-
0055 1570 2785 5130 6670 7634 9557
0144 1577 2922 5329 6712 7650 9560
0301 1734 2951 5362 6863 8029 9605
0547 1819 3214 5673 6906 8265 9615
0592 2106 3236 5696 6914 8341 9628
0705 2115 3579 5852 6939 8380 9629
0736 2211 3768 5883 7026 8502 9638
0793 2314 3806 5958 7127 8519 9768
0835 2447 3832 5989 7137 8982 9789
1012 2475 3860 5997 7138 9069 9960
1164 2551 3912 6112 7165 9153
1350 2597 4340 6233 7436 9222
1423 2610 4436 6384 7455 9303
1433 2675 4495 6448 7507 9424
1555 2783 5058 6549 7579 9527

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 637392
2nd Prize Rs.7000/- 39865
3rd Prize Rs.3500/-
16113 25226 26316 31286 37529
78177 81867 83980 87397 94776
4th Prize Rs.200/-
0957 2633 2957 4105 4139 4650 6131
7587 9310 9785
5th Prize Rs.100/-
0133 0475 3778 4066 4567 6082 6513
8017 9066 9533
6th Prize Rs.50/-
0120 1784 3602 5136 6722 8146 9373
0181 2053 3616 5187 6765 8275 9515
0294 2116 3634 5460 6809 8296 9519
0337 2189 4058 5580 6837 8419 9561
0686 2332 4079 5663 7015 8558 9622
0703 2436 4152 6041 7193 8651 9702
0723 2615 4187 6121 7243 8680 9852
0740 2663 4203 6185 7341 8733 9898
0748 2927 4354 6324 7378 8819 9904
0785 2947 4536 6411 7428 8941 9972
0965 3013 4587 6468 7488 9070
0994 3147 4609 6539 7623 9141
1046 3318 4674 6555 7632 9318
1049 3359 4794 6585 7925 9351
1077 3375 4841 6638 8131 9359

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:09/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 156324
2nd Prize Rs.7000/- 37848
3rd Prize Rs.3500/-
10656 36440 44718 64743 67735
67979 78863 87501 88898 91375
4th Prize Rs.200/-
3499 3953 4178 4787 7287 7956 9256
9424 9631 9916
5th Prize Rs.100/-
3469 4099 4156 4336 5579 5898 6251
6984 7922 8464
6th Prize Rs.50/-
0119 2079 3507 4421 5510 7025 8913
0164 2222 3692 4530 5774 7028 8926
0268 2267 3710 4651 5833 7039 9132
0548 2329 3719 4756 5837 7257 9206
0550 2425 3774 4831 5992 7430 9281
0608 2491 3884 4968 6052 8068 9575
0614 2603 3894 5056 6101 8111 9616
0835 2699 4026 5105 6137 8166 9761
0894 2743 4114 5137 6222 8179 9812
1073 2917 4131 5235 6271 8188 9894
1180 3260 4166 5387 6467 8260
1324 3344 4172 5403 6508 8330
1413 3379 4264 5411 6816 8364
1928 3436 4278 5462 6956 8484
2078 3473 4330 5484 6987 8772

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 469587
2nd Prize Rs.7000/- 58467
3rd Prize Rs.3500/-
01241 12338 15739 35542 37162
42848 42898 43984 46532 71302
4th Prize Rs.200/-
0109 3322 3457 4520 4904 4995 6484
6624 7683 7697
5th Prize Rs.100/-
1250 2759 4414 4772 5534 6047 6553
7018 7040 7689
6th Prize Rs.50/-
0031 1191 2999 4392 5381 6921 8809
0126 1233 3010 4393 5637 6943 9262
0236 1572 3159 4404 5670 7083 9278
0244 1627 3423 4436 5812 7170 9510
0248 1698 3605 4443 5900 7176 9642
0258 1839 3630 4456 5966 7274 9659
0397 1977 3646 4700 5986 7384 9672
0589 2141 3654 4847 6051 7650 9894
0645 2252 3808 4925 6232 7878 9949
0713 2400 3833 4930 6449 7956 9988
0937 2462 4017 4935 6540 8001
0974 2677 4061 4973 6547 8019
1137 2756 4211 5047 6621 8097
1170 2781 4337 5183 6893 8654
1180 2836 4372 5204 6906 8718

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:09/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 335112
2nd Prize Rs.7000/- 10463
3rd Prize Rs.3500/-
06472 28037 43292 49669 54988
60881 75658 77013 85882 91462
4th Prize Rs.200/-
0561 1242 6293 6927 7407 7607 7651
9220 9228 9617
5th Prize Rs.100/-
1047 1173 2346 7223 7653 8118 8121
8129 8232 8675
6th Prize Rs.50/-
0158 1933 3772 4905 6593 7952 9330
0243 1962 3840 4993 6708 8054 9448
0313 1994 3913 5141 6772 8080 9572
0364 2046 4116 5145 7016 8146 9647
0544 2228 4127 5374 7144 8152 9775
0629 2249 4214 5462 7153 8154 9871
0644 2580 4252 5535 7498 8235 9879
0851 2614 4336 5582 7518 8352 9959
0946 2672 4365 5646 7573 8385 9977
1189 2841 4397 6027 7706 8421 9999
1258 2939 4436 6160 7734 8477
1502 3302 4472 6298 7769 8879
1547 3479 4579 6326 7870 8901
1656 3639 4640 6568 7913 9012
1711 3709 4832 6584 7923 9153

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 578418
2nd Prize Rs.7000/- 18045
3rd Prize Rs.3500/-
13880 46735 53549 60000 62678
64399 82504 86020 99199 99254
4th Prize Rs.200/-
1289 1798 3249 3683 5462 6437 7736
7879 8682 9124
5th Prize Rs.100/-
1749 2317 3524 4779 4825 6452 6489
8027 9134 9759
6th Prize Rs.50/-
0147 1516 3056 5037 6929 8301 9133
0226 1576 3176 5558 7010 8427 9177
0256 1638 3713 5805 7086 8447 9236
0657 1660 3810 5990 7417 8471 9241
0722 1682 3875 6047 7476 8659 9316
0781 2036 3878 6123 7543 8676 9459
0790 2127 3968 6209 7575 8775 9775
0928 2181 4200 6296 7685 8780 9841
0945 2401 4342 6332 7733 8820 9928
1010 2668 4510 6454 8015 8865 9991
1075 2699 4541 6628 8049 8899
1109 2712 4726 6706 8053 9024
1221 2804 4750 6823 8097 9060
1308 2891 4829 6864 8177 9079
1384 2966 4880 6895 8190 9122

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:09/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 844335
2nd Prize Rs.7000/- 22712
3rd Prize Rs.3500/-
14485 15282 17587 45824 55523
72179 74633 89246 98951 99840
4th Prize Rs.200/-
0907 3051 4206 4560 5464 6967 7659
8253 9220 9621
5th Prize Rs.100/-
0249 2314 3477 3513 3557 4925 5379
6655 7013 7294
6th Prize Rs.50/-
0059 1744 2839 3850 5500 6825 8462
0149 1894 2876 3915 5526 6896 8521
0169 2058 2902 4157 5543 7103 8630
0189 2145 2960 4232 5546 7188 8947
0317 2148 2977 4356 5689 7226 9244
0485 2233 3081 4475 5701 7349 9274
0817 2526 3098 4497 5742 7669 9436
0876 2540 3140 4557 5809 7794 9753
0987 2542 3207 4585 5841 7866 9958
1023 2606 3438 4682 6018 7890 9973
1254 2627 3495 4868 6024 8125
1533 2644 3582 4897 6087 8202
1568 2781 3594 4904 6520 8365
1591 2802 3713 5127 6618 8373
1617 2836 3734 5172 6778 8422

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 662646
2nd Prize Rs.7000/- 48424
3rd Prize Rs.3500/-
00401 05222 15332 25082 25722
31149 44716 54229 84951 87486
4th Prize Rs.200/-
1390 1707 2645 3181 4053 4678 5273
6559 7872 7897
5th Prize Rs.100/-
0294 1919 2751 4435 4919 5295 5677
6604 8326 9360
6th Prize Rs.50/-
0186 1487 3229 4274 5439 6809 9018
0262 1551 3269 4381 5572 6830 9131
0310 1830 3428 4428 5600 6833 9181
0476 1857 3680 4484 5639 6851 9208
0554 1942 3685 4536 5676 6983 9257
0590 2148 3718 4555 5809 7199 9271
0680 2154 3752 4796 5824 7205 9282
0704 2313 3872 4821 5984 7332 9420
0715 2540 3887 4830 6017 7557 9774
0889 2547 3963 4978 6050 7822 9844
0927 2702 4100 5010 6279 7833
1081 2713 4126 5052 6338 7987
1249 2721 4163 5099 6449 8349
1298 2814 4187 5149 6469 8551
1333 2826 4218 5265 6641 8898

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:09/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 173834
2nd Prize Rs.7000/- 51245
3rd Prize Rs.3500/-
16381 16789 27320 38449 49131
51808 62914 73712 84894 95640
4th Prize Rs.200/-
0784 1036 1094 3787 4611 5870 5895
6269 8057 8373
5th Prize Rs.100/-
0624 1177 3003 4236 4810 4963 5354
7137 8190 8285
6th Prize Rs.50/-
0015 1178 2879 4925 5898 7379 8944
0024 1317 3148 5011 5986 7734 9057
0244 1574 3368 5018 6006 7884 9066
0270 1628 3571 5115 6198 8003 9075
0500 1721 3830 5120 6305 8039 9345
0680 1878 3904 5246 6327 8092 9363
0707 1915 3996 5282 6606 8110 9537
0768 2190 4035 5346 6663 8145 9606
0802 2207 4123 5381 6712 8187 9634
0876 2353 4462 5579 6803 8648 9786
0936 2421 4517 5654 6841 8652
0938 2483 4535 5701 7013 8699
0943 2583 4637 5736 7115 8761
0986 2600 4691 5738 7267 8783
1014 2795 4913 5844 7312 8854

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 315130
2nd Prize Rs.7000/- 94392
3rd Prize Rs.3500/-
15586 26531 37355 37944 48546
59301 59930 61926 72648 83930
4th Prize Rs.200/-
2022 2309 3169 3295 6014 7302 7827
7831 8353 8414
5th Prize Rs.100/-
1937 2218 3061 3101 4830 8341 9351
9628 9781 9959
6th Prize Rs.50/-
0028 1413 3506 4947 6572 8220 9297
0064 1521 3517 4971 6643 8287 9307
0165 1603 3730 5146 6784 8322 9525
0557 1906 3774 5228 7167 8361 9600
0583 2334 3876 5360 7196 8382 9626
0712 2397 4058 5515 7220 8453 9627
0754 2554 4239 5533 7230 8470 9868
0796 2789 4311 5723 7356 8534 9960
0800 2956 4322 5940 7419 8663 9980
0910 3033 4424 6142 7482 8717 9994
0963 3065 4538 6332 7548 8837
1058 3292 4716 6365 7724 8954
1117 3336 4763 6380 7813 9007
1231 3393 4881 6421 7847 9046
1335 3471 4942 6505 7852 9262



గురువారం అమృత్‌సర్ విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న పంజాబ్ సిఎం భగవంత్ మాన్

# దీక్షకు రెడీ

≫ ఢిల్లీలో మీడియాతో కవిత మాట్లాడుతుండగానే పలు కారణాలతో దీక్షకు అనుమతి ఇవ్వలేమని పోలీసులు సమాచారం ఇచ్చారు. భద్రతా కారణాల రీత్యా కొంచెం స్థలాన్ని మాత్రమే వాడుకోవాలని, లేకుంటే వేదికను మరో చోటకు మార్చుకోవాలని సూచించారు. తాము ముందే అనుమతి తీసుకున్నామని, ఇప్పుడు ఇలా రద్దు చేయడం ఏమిటని కవిత ప్రశ్నించారు. 5వేల మందితో సభ నిర్వహించేందుకు 10 రోజుల క్రితమే అనుమతి ఇచ్చారని తెలిపారు. దీక్ష నిర్వహించుకునేందుకు ముందుగా అనుమతిచ్చి... తర్వాత ఎలా నిరాకరిస్తారని మండిపడ్డారు. తమ దీక్షలో ఎలాంటి మార్పు లేదని... ఎట్టి పరిస్థితుల్లోనూ దీక్ష నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు. ఈ విషయంపై ఢిల్లీ పోలీసులతో మాట్లాడతామన్న కవిత... దీక్షకు అనుమతి ఇవ్వాలని కోరతామని వెల్లడించారు. దీక్షకు ముందు అనుమతి ఇచ్చి... తర్వాత ఎలా రద్దు చేస్తాని ప్రశ్నించారు. తాము తలపెట్టిన దీక్షలో ఎలాంటి మార్పు లేదని, కొనసాగితీరుతుందని పేర్కొన్నారు. జంతర్‌మంతర్ వద్ద సగం స్థలమే వాడుకోవాలని పోలీసులు సూచించారు.

ఐదు, ఆరు వేల మంది ధర్నాకు హాజరవుతారని అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని, తాము ధర్నా చేసే ప్రాంతంలో ఇతరులు ధర్నా చేస్తున్నారని తమకు తెలియదన్నారు. ఆకస్మాత్తుగా బిజెపివాళ్లు వాళ్లు కూడా వేరే అంశంపై ధర్నాకు దరఖాస్తు చేసుకున్నారని పోలీసులు చెబుతున్నారని, ధర్నా జరిగే ప్రాంతాన్ని ఇతరులకు కాకుండా జాగృతి తలపెట్టిన ధర్నా కోసం కేటాయించాలని కోరామని, ఢిల్లీ పోలీసులు సహకరిస్తారని భావిస్తున్నామని తెలిపారు.

**బిజెపి తన హామీని అమలు చేయాలి**

చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎమ్మెల్సీ కవిత గతంలో డిమాండ్ చేశారు. ఇందుకోసం 10వ తేదీన ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేపడతామని ప్రకటించారు. 2014, 2018 ఎన్నికల సమయంలో బిజెపి తన మేనిఫెస్టోల్లో రెండుసార్లు హామీ ఇచ్చి... ఇప్పటి వరకు అమలు చేయడం లేదని ఆరోపించారు. ఇందుకు నిరసనగా ఢిల్లీలో ఒకరోజు దీక్ష చేపడుతున్నామన్నారు. ఇందుకు అన్ని పార్టీలు, సంఘాలను ఆహ్వానిస్తున్నామని... సహకరించాలని కవిత కోరారు.

# తీవ్ర చర్యలొద్దు.. సిబిఐని ఆదేశించండి

≫ కోరారు. దస్తగిరి అక్కడ... ఇక్కడ విని చెప్పిన మాటల ఆధారంగానే సిబిఐ విచారణ కొనసాగుతోందని, నాకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యాధారాలు లేకపోయినప్పటికీ ఈ కేసులో నన్ను ఇరికించే ప్రయత్నం జరుగుతోందని అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. వివేకా హత్య కేసులో దర్యాప్తు అధికారి పనితీరు పక్షపాతంగా ఉందని, వివేకా హత్య ఎలా జరిగిందో ముందుగానే నిర్ణయించుకుని అదే కోణంలో విచారణ చేస్తున్నారని, తప్పుడు సాక్ష్యాలు చెప్పేలా విచారణాధికారి కొందరిపై ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. విచారణలో చెప్పిన విషయాలను కూడా విచారణ అధికారి మార్చేస్తున్నారని ఆయన పిటీషన్‌లో వెల్లడించారు.

వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డిని మొదటి నుంచి అనుమానిస్తున్న సిబిఐ.. జనవరి 28న మొదటిసారి విచారించింది. అప్పట్లో పలు కీలక అంశాలను సేకరించినట్లు సమాచారం. ఫిబ్రవరి 24న రెండవసారి ప్రశ్నించింది. అప్పటి వరకు తమ దర్యాప్తులో వెల్లడైన అంశాల ఆధారంగా సిద్ధం చేసిన ప్రశ్నలను సిబిఐ సంధించింది. మరోవైపు అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డికి సైతం సిబిఐ అధికారులు నోటీసులు జారీ చేశారు. భాస్కర్‌రెడ్డి ఈనెల 12న విచారణకు హాజరు కానున్నారు.

# డబుల్ ఇంజిన్

≫ చౌదరిపై రూ.6వేల కోట్ల కేసు ఏమైంది? అదానీపై కేసులు ఏమయ్యాయి? డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఒక ఇంజిన్ మోడీ... మరో ఇంజిన్ అదానీ. ఆయనకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం పాలసీ చేసింది. స్కామ్ అంటే అదీ, అదానీ పోర్ట్‌లో డ్రగ్స్ దొరికితే స్కామ్ కాదా? ఎమ్మెల్యేలకు ఎర కేసులో బిజెపి నేత బిఎల్ సంతోష్‌ను విచారణకు పిలిస్తే దాక్కున్నారని ఆరోపించారు. కర్ణాటకలో అత్యంత అవినీతి ప్రభుత్వం ఉందని పత్రికలు చెబుతున్నాయని పేర్కొన్నారు. బిజెపిలో ఉన్న వాళ్లంతా హరిశ్చంద్రుడి సోదర సోదరీమణులా? అదానీపై శ్రీలంక చేసిన ఆరోపణల్లో నిజం లేదని ప్రజల ముందుకొచ్చి చప్పగలరా? అని కెటిఆర్ నిలదీశారు.

అదానీపై హిండెన్ బర్గ్ సంస్థ రిపోర్టు ఇచ్చిన కేంద్రం మాట్లాడలేదని, ఎల్ఐసి, ఎస్‌బిఐకి చెందిన రూ.13లక్షల కోట్ల డబ్బులు ఆవిరైనా... ఈ దేశ ప్రధాని ఉలకడు పలకడు.. ఆర్థిక మంత్రి స్పందించరు. బినామీని కాపాడుకునే బాధ్యత వారిపై ఉంది కాబట్టి స్పందించడం లేదని కెటిఆర్ నిప్పులు చెరిగారు.

2014 తర్వాత ప్రతిపక్షాలపై 5,422 ఈడీ కేసులు నమోదు అయ్యాయని, 23 కేసుల్లో మాత్రమే తీర్పు వచ్చిందన్నారు. ప్రతిపక్షాలు లేకుండా చేయాలనేది మోడీ ప్రధాన ఉద్దేశమని, కాంగ్రెస్ మీద 24, టిఎంసీ మీద 19, ఎన్సీపీ మీద 11, ఉద్ధవ్ ఠాక్రే పార్టీ మీద 8 కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు.

ఒక పరంపరలో భాగంగా దేశంలో గత 8 ఏళ్లుగా జరుగుతున్న ప్రహసనంలో భాగంగా ఇవాళ అయితే జుమ్లా లేకపోతే హమ్లా అనే నినాదంతో మోదీ ప్రభుత్వ ఉందని పేర్కొన్నారు. మూ మంత్రి గంగుల కమలాకర్ మీద ఈడీ, సిబిఐ దాడులు చేయించారు. మల్లారెడ్డి మీద ఐటీ దాడులు చేయించారని, తలసాని శ్రీనివాస్ యాదవ్ పిఏ ఇంటి మీద ఈడీ దాడి చేసిందని, జగదీశ్‌రెడ్డి పిఏ ఇంటి మీద ఐటీ దాడులు చేసిందని, నామా నాగేశ్వరరావు మీద ఈడీ దాడులు చేయించిందని, వద్దిరాజు రవిచంద్రపై సిబిఐ దాడులు చేసిందని, పార్థసారథిరెడ్డి, మన్నె శ్రీనివాస్‌రెడ్డిపై ఐటీ దాడులు చేయించారని, ఎమ్మెల్సీ రమణపై ఈడీ విచారణ జరిపారని తెలిపారు.

మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డిని ఈడీ విచారించిందని తెలిపారు. మోడీ ప్రభుత్వం కేంద్రంలో చేయగలిగింది ఏమీ లేక దేశంలో బిఆర్‌ఎస్ పురోగమిస్తున్న విధానం, తెలంగాణలో ఒక అజేయమైన శక్తిగా ఎదిగిన విధానాన్ని గమనించిన తర్వాత ఎమ్మెల్సీ కవితకు కూడా ఈడీ సమన్లు పంపిందన్నారు. ఇది రాజకీయంగా చిల్లర ప్రయత్నమని, సిబిఐ, ఈడీ, ఐటీ కేంద్రం చేతుల్లో కీలుబొమ్మగా మారాయని కెటిఆర్ ధ్వజమెత్తారు.

## లైంగిక వేధింపుల కేసులో ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్

**చిన్నశంకరంపేట,మార్చి 9, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం సూరారంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదగిరిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఇదే పాఠశాలలో పని చేస్తున్న సహ ఉపాధ్యాయురాలును యాదగిరి లైంగిక వేదింపులకు పాల్పడుతున్న విషయంపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లా విద్యాధికారి కార్యాలయంలో కూడ ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విచారణ చేపట్టి గురువారం సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి రాధాకిషన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను పాఠశాల ఇంచార్జ్ వెంకయ్యకు మండల విద్యాధికారి యాదగిరి అందచేశారు.

## కాలిఫోర్నియాకు మంచు తుపాన్ ముప్పు
### కోటీ 75 లక్షల జనాభాపై తీవ్ర ప్రభావం



**కాలిఫోర్నియా, మార్చి 9:** అమెరికాలోని కాలిఫోర్నియాకు భీకక మంచు తుపాన్ పొంచి ఉండటంతో ఆ రాష్ట్ర అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్రంలోని మధ్య, ఉత్తర ప్రాంతాల్లో తుపాన్ బీభత్సం సృష్టించే అవకాశమున్నదని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాలు, మంచు కరగడం వల్ల వరదల ముప్పు పొంచి ఉన్నదని వారు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుపాన్ వల్ల చిన్న కాలువలు, సరస్సులు పొంగుతాయని, నదుల్లో నీటి ప్రవాహం పెరగడంవల్ల రోడ్లన్నీ వరదనీటితో నిండిపోతాయని పేర్కొన్నారు. ఈ తుపాన్ ఆ రాష్ట్రంలోని కోటీ 75 లక్షలమందిపై ప్రభావం చూపనున్నట్లు అంచనా వేశారు. వాటిలో శాన్ ఫ్రాన్సిస్కో తీరప్రాంతం, రాష్ట్ర రాజధాని సాక్రామెంటో కూడా ఉన్నాయి. ఈ హెచ్చరికల నేపథ్యంలో మాంటిరే కౌంటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ తమ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసింది. రెండు వారాలకు సరిపడా సరుకులు దగ్గర ఉంచుకోవాలని సూచించింది. వరదల నుంచి తమను తాము కాపాడుకునేందుకు ఇసుక బ్యాగులను దగ్గర ఉంచుకోవాలని సూచించింది. కొన్నిరోజులుగా కాలిఫోర్నియాను మంచు తుపాన్ వణికిస్తోంది. ఫిబ్రవరిలో భారీగా మంచు కురియడంతో ఆ రాష్ట్ర ప్రజలు బిక్కుబిక్కుమంటూ తలదాచుకున్నారు.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-6
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా
ప్రాథమిక ప్రకటన
భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) ... [illegible]
G2/128/2023 ... తేది: 14.02.2023.
[illegible]
షెడ్యూల్
[illegible]
DIPR.NO: 1279/LA/PP/Advt/Pub/2022-23


## రాజ్యసభ కమిటీలకు అనుబంధంగా వ్యక్తిగత సిబ్బందిని నియమించిన ఉపరాష్ట్రపతి
### ప్రతిపక్షాల నుంచి విమర్శలు



**న్యూఢిల్లీ, మార్చి 9:** రాజ్యసభ కమిటీలకు అనుబంధంగా తన వ్యక్తిగత సిబ్బందిని ఉపరాష్ట్రపతి, ఆ సభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ నియమించారు. రాజ్యసభ సచివాలం ఉత్తర్వుల మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయంలోని నలుగురితోసహా 8మంది 20 కమిటీలకు అనుబంధంగా కొనసాగుతారు. ఇలా నియమితులైనవారిలో ఉపరాష్ట్రపతి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ(ఒఎస్‌డి) రాజేశ్ ఎన్ నాయక్, ప్రైవేట్ కార్యదర్శి సుజీత్‌కుమార్, అదనపు ప్రైవేట్ కార్యదర్శి సంజయ్‌వర్మ ఉన్నారు. రాజ్యసభ కమిటీల్లో ఎక్కువభాగం ప్రతిపక్ష నేతలు నేతృత్వం వహించేవి ఉంటాయి. గత సంప్రదాయం ప్రకారం రాజ్యసభ సెక్రటేరియట్ సిబ్బంది ఈ కమిటీలకు సహాయకులుగా మాత్రమే ఉంటారు. ఇప్పుడు చైర్మన్ తీసుకున్న నిర్ణయం కొత్త సంప్రదాయంగా భావిస్తున్నారు. కమిటీలకు అవసరమైన సమాచారాన్ని సమకూర్చడంలో సిబ్బంది సహాయపడ్తారని అధికారులు చెబుతున్నారు. అయితే, చైర్మన్ నిర్ణయం పట్ల ప్రతిపక్ష ఎంపీల నుంచి విమర్శలొస్తున్నాయి. కమిటీలపై నిఘా కోసమే ఉపరాష్ట్రపతి ఈ నియామకాలు చేపట్టారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ నియామకాలు గత సంప్రదాయాలకు విరుద్ధమని విమర్శించారు. దీని వల్ల గోప్యంగా ఉండాల్సిన కమిటీల కార్యకలాపాలు లీకయ్యే ప్రమాదమున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దీని వెనుక ఉన్న తర్కం లేదా తప్పనిసరి పరిస్థితి ఏమిటో తనకు అర్థం కావడంలేదని కాంగ్రెస్ ఎంపి జైరామ్ రమేశ్ అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ స్థాయీ సంఘానికి రమేశ్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

## గవర్నర్లకు నోరు మాత్రమే ఉంది చెవులు లేనట్లుంది : తమిళనాడు సిఎం స్టాలిన్



**చెన్నై, మార్చి 9:** గవర్నర్ల పనితీరుపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి పరిస్థితులు చూస్తుంటే గవర్నర్లు ఎక్కువగా మాట్లాడ్తూ, తక్కువగా వింటున్నట్లు అనిపిస్తోందని స్టాలిన్ అన్నారు. ఆన్‌లైన్ జూద నిరోధంపై తమిళనాడు ప్రభుత్వం రూపొందించిన బిల్లును ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి తిప్పి పంపిన నేపథ్యంలో స్టాలిన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. స్టాలినే ఉంగలిల్ ఒరువన్' పేరుతో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల నుంచి వచ్చిన పలు ప్రశ్నలకు ఆయన ఆ కార్యక్రమంలో సమాధానాలిచ్చారు. ' ఇటీవల గవర్నర్ల చర్యలు చూస్తుంటే వారికి నోరు మాత్రమే ఉంది. చెవులు లేనట్లు అనిపిస్తోంది' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను అరెస్ట్ చేయడాన్ని స్టాలిన్ ఖండించారు. ప్రతిపక్షాలను బిజెపి బెదిరిస్తోందనేందుకు అది స్పష్టమైన ఉదాహరణ అన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను తమ రాజకీయ లక్ష్యాల కోసం బిజెపి ప్రభుత్వం వాడుకుంటోందని ఆయన విమర్శించారు. తమిళనాడులోని వలస కార్మికుల విషయంలో ప్రచారమవుతున్న వదంతులపైనా ఆయన స్పందించారు. ఉత్తరాదికి చెందిన కొందరు బిజెపి నేతలే ఇలాంటి తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.

# ఎవర్‌గ్రీన్ రంగం ఇంజినీరింగ్

**- సృజనాత్మకతతో అపార ఉపాధి అవకాశాలు**
**- వెల్లూరు విట్ డీన్ ఆచార్య రమేష్‌బాబు**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి9, ప్రభాతవార్త:** మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజ అవసరాలు తీర్చేలా విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని వెల్లూరు( తమిళనాడు)లోని విట్ స్కోప్ డీన్ ఆచార్య కె.రమేష్‌బాబు సూచించారు. వర్సిటీలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు గురు వారం రీసెంట్ ట్రెండ్స్ ఇన్ కంప్యూటింగ్ టెక్నాలజీస్' అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఆచార్య రమేష్‌బాబు మాట్లాడుతూ ఇంజ నీరింగ్ అనేది ఎవర్‌గ్రీన్ రంగంగా నిలుస్తుం దన్నారు. ఈ కోర్సు దశాబ్దాల నుంచి మనుగడ సాగిస్తుందన్నారు. విద్యార్థులు, నైపుణ్యంను, సృజనాత్మకతను పెంపొం దించు కోవాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ అనేది నిరంతరం ఉంటుందని దానిలో వచ్చే మార్పులను అవగాహన చేసుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోడైతే కంప్యూటర్ సైన్స్‌లో ఉన్నతంగా రాణించవచ్చునన్నారు. ప్రస్తుతం ఉన్న ఐఓటి, బ్లాక్‌చైన్, బయో ఇన్ఫర్‌మేటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ వంటి కోర్సులకు అధికంగా డిమాండ్ పెరుగుతుందన్నారు. వాటిపై నాలెడ్జ్ సాధించిన వారికి అపార ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. వీటిల్లో వచ్చే వేతనాలు సైతం అత్యధికంగానే ఉంటాయని పేర్కొన్నారు. దీనికి కారణం వ్యాపార, ఉత్పత్తి రంగాల్లో రోజుకో క్రొత్త ఆవిష్కరణ వస్తుందన్నారు. కొత్త కొత్త ఉత్పత్తి వినియోగదారుల ముందు ఉంటోందని పేర్కొన్నారు. వీటి తయారీ వెనుక ఎంతోశ్రమ, పరిశోధన ఇమిడి ఉంటాయని వాటికి సంబందించిన రీసెర్చ్ అ ండ్ డెవలప్‌మెంట్ నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ మానవ మేథస్సుతోనే సాంకేతికత వృద్ధి చెందుతుందని అవసరాలకు తగినట్లుగానే సాంకేతికతను వినియోగించుకోవాలని సూచిం చారు. వాటికి బానిసలుగా కాకూడదన్నారు. వర్సిటీలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఉద్యో గాలతో వెళ్ళేలా చర్యలు తీసుకుంటున్నా మన్నా రు. అందులోబాగంగా నిరంతరం ఆయా రంగా ల్లో నిష్ణాతులైన వారిని ఆహ్వానించి సదస్సులు నిర్వహిస్తున్నామని, వాటిపై అవ గాహన పెంచుతున్నా మన్నారు. ఇటువంటి కార్యక్రమా లను విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఏదైనా కష్టపడితే సాధించవచ్చు అంటారు కానీ అందులో ఇష్టం కూడా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఆదిశగా నూతన సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిసారించి ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్ధయ్య, డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'శోభకృత్' ఉగాదికి దివ్యదర్శనం టోకెన్లు!
### ఎలాంటి దర్శన టిక్కెట్లు లేకుండా కాలినడక భక్తులకే అవకాశం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దాదాపు మూడుసంవత్సరాల క్రిందట కరోనా వైరస్ లాక్‌డౌన్‌తో ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుని దర్శనార్థమ్ కాలినడకన విచ్చేసే భక్తులకు రద్దయిన "దివ్యదర్శనం"టోకెన్లు పునరుద్దరించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ సిద్దం చేస్తోంది. ఇందుకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తూ, ఆఫ్‌లైన్‌లోగానీ,ఆన్‌లైన్‌లో గానీ ఎలాంటి దర్శన టిక్కెట్లు,టోకెన్లు లేకుండా తమ మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలకు వచ్చే భక్తులకు ఈ టోకెన్లు అవకాశం కలగనుంది. ఇప్పటికే రోజువారీగా ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు రోజుకు 25వేలు, ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో రద్దీలేని రోజుల్లో రోజుకు 15వేల సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు, వారాంతం, రద్దీరోజుల్లో రోజుకు 25వేల టోకెన్లు కేటాయిస్తున్నారు. ఈ టోకెన్లు అందుకున్న సామాన్యభక్తులు తమ దర్శన సమయానికి రెండు గంటల ముందు తిరుమలకు చేరుకుంటే నాలుగైదు గంటల్లోపే ఏడుకొండలస్వామి దర్శనం సంతృప్తిగా చేసుకునేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇదేగాక ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలు,సిఫార్సు లేఖలపై ఆఫ్‌లైన్‌లో ఏరోజుకారోజువి 300 రూపాయలు ప్రత్యేక దర్శన టిక్కెట్లు, వృద్దులు, దివ్యాంగులకు దర్శన టోకెన్లు తదితరాలు కలిపి మరో ఐదువేలమంది వరకు భక్తులు వస్తున్నారు. ఇవేవీ కూడా దొరకని సామాన్యభక్తులకు ,తమ కష్టాలు తీరాయనో, తమ ఆపదలు తొలగిపోయాయని ముడుపుకట్టి కాలినడకన వచ్చే భక్తులకు ప్రత్యేకంగా ఎలాంటి దర్శన టోకెన్లుగానీ, టిక్కెట్లు లేనివారికి "దివ్యదర్శనం"టోకెన్లు జారీచేయాలనేది టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆలోచన. దీనివల్ల సామాన్యభక్తులు మరికొంతమంది వరకు అదనంగా ఈ దివ్యదర్శనంలో స్వామివారిని దర్శించుకునే వీలుకలుగుతుంది. వీరికి వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లోనుంచి ప్రవేశం కల్పిస్తారు.

**దివ్యదర్శనం"పై పలువురు భక్తుల ఆసక్తి!** 2020 వ సంవత్సరానికి ముందు (కరోనా వైరస్ లాక్‌డౌన్‌కు ముందు)పరిస్థితుల్లో తిరుమలకు వచ్చే భక్తులకు పలురకాలుగాదర్శనాల టిక్కెట్లు అమలయ్యేవి. అంతేగాక ఈ టిక్కెట్లపై లడ్డూప్రసాదాల జారీ కూడా రకరకాలుగా ఉండేది.

# అన్నా, చెల్లెళ్లు చెప్పేవన్నీ అబద్ధాలే

### తెలంగాణ సమాజం సిగ్గుతో తల దించుకునేలా చేశారు
### ప్రజలు కవితను ఢిల్లీకి వెళ్లి లిక్కర్ స్కాం చేయమని చెప్పారా?
### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్ మార్చి 9 ప్రభాతవార్త:** కల్వకుంట్ల కుటుంబం కేంద్ర ప్రభుత్వం టార్గెట్ చేసేంత గొప్పొళ్లు ఏమీ కాదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ అన్నాచెల్లెలు మీడియా సమావేశాలు పెట్టి అన్ని అబద్దాలే మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబ ప్రతినిధులు దశల వారీగా మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి మేమే చాలా నీతిమంతులం, మా మీద అక్రమ కేసులు పెడుతున్నారని అంటున్నారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారన్నారు. వారి తీరు ఉల్టా చోర్ కొత్వాల్ అన్న సామెతను తలపిస్తుందన్నారు. మీరు ఢిల్లీకి వెళ్లండి, అక్కడ మద్యం స్కాం చేసి డబ్బులు సంపాదించమని తెలంగాణ ప్రజలు, ఆడబిడ్డలు ఏమైనా చెప్పారా? మీ అక్రమ వ్యాపారానికి, తెలంగాణ సమాజానికి ఎందుకు లింకు పెడుతున్నాని ప్రశ్నించారు. మహిళలు చీదరించుకునేలా అక్రమ వ్యాపారం చేసింది మీరు, సిఎం బిడ్డ, ఒక మహిళా ఢిల్లీ నడిబొడ్డున అక్రమ వ్యాపారం చేసినందుకు తెలంగాణ పరువు పోయిందన్నారు. తెలంగాణలో మద్యం పెంచిపోషిస్తున్న ప్రభుత్వ పరంగా కెసిఆర్ బెల్టుషాపులు పెట్టి, రాష్ట్ర ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తున్నారన్నారు. మద్యాన్ని ప్రధాన ఆదాయ వనరుగా పెట్టుకుని రాష్ట్ర సర్కార్ పనిచేస్తుందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం మాట్లాడుతున్నారు కాబట్టే ఈడి నోటీసులు ఇచ్చిందని చెబుతున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై మాట్లాడే నైతిక హక్కు కల్వకుంట కుటుంబానికి ఉన్నదా అన్నారు.

సిఎం కెసిఆర్ మొదటి దశలో ఒక్క మహిళా మంత్రి కూడా లేదు, అలాంటి మీకు మహిళా రిజర్వేషన్ గురించి ప్రశ్నించే హక్కు ఉందా అంటూ ప్రశ్నించారు. ఈ మిత్ర పక్షం మజ్లీస్ పార్టీని మీరు ఒప్పించారా? ఆర్‌జెడి, ఎస్పీ లాంటి మీ మిత్ర పక్షాలే కదా మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నాయి. మద్యం కేసులో అరెస్టు కాబోతునాన్రని తెలిసే మహిళా రిజర్వేషన్ పేరుతో కొత్త నాటకానికి కల్వకుంట్ల కుటుంబం తెరలేపిందన్నారు. సానుబూతి కోసం చేస్తున్న డ్రామా ఇది అన్నారు. రాజ్యసభకు ఒక్క మహిళను కూడా పంపని మీకు మహిళల గురించి మాట్లాడే హక్కు ఉన్నదా? అన్నారు. శాసనమండలిలో ఎంత మందికి అవకాశం ఇచ్చారని ప్రశ్నించారు.

ఈ దేశంలో సిఎం బిడ్డలకు, సామాన్యులకు ఒక చట్టం ఉంటుందా? మీరు నీతిమంతులైతే, మీరు అక్రమ వ్యాపారం చేయనట్లయితే ఎందుకు భుజాలు తడుముకుంటున్నారన్నారు. ఎందుకు లక్షల విలువ చేసే సెల్‌ఫోన్లు ధ్వంసం చేశారన్నారు. దీనికి జవాబు చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం, మోడిని టార్గెట్ చేసేంత గొప్పొళ్లు కాదు మీరు కాదన్నారు. అక్రమ వ్యాపారం చేసింది మీరు అయితే దానిపై దర్యాప్తు చేస్తే తప్పు నరేంద్రమోడిదా? అన్నారు. తెలంగాణ సమాజంలో మీకు వ్యతిరేక వస్తుందని, తెలంగాణ సమాజం మీ కుటుంబ పాలన పోవాలని కోరుకుంటుందన్నారు. ఎవరు వద్దనా? కాదన్నా? ఎవరు ధర్నా చేసినా ఖచ్చితంగా అవినీతికి వ్యతిరేకంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఛానళ్లను బ్యాన్ చేయడం, ప్రజాస్వామ్యాన్ని అణచివేయడం కల్వకుంట్ల కుటుంబానికి అలవాటు అన్నారు. తప్పుఉ చేసినప్పుడు దర్యాప్తు సంస్థలు విచారించడం సహజమేనని, ఆ విచారణను ఎదుర్కొవాలే తప్ప మోదిపై, కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసే నైతిక హక్కు కవితకు, కల్వకుటుంబానికి లేదన్నారు. ముఖ్యమంత్రి కుమారుడు కూడా బిజెపిపై, కేంద్ర ప్రభుత్వంపై అబద్దాలను ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణలో ఆ కుటుంబానికి, ఆ పార్టీని ప్రజలు వ్యతిరేకిస్తున్న సందర్భంలో ఏం చేయాలో తోచక బిజెపిపై విమర్శలు చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్‌ఎస్‌కు ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్తారన్నారు. 2014లో అవినీతి వ్యతిరేక, ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించే నినాదంతో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ఎవరిని వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం లేదన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష అనుభవించక తప్పదన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-6
ప్రాథమిక ప్రకటన
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు వారి కార్యాలయము (భూసేకరణ) గద్వాల
భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము
జిల్లా కలెక్టరు జోగులాంబ గద్వాల ప్రొసీడింగ్స్ నెం.G/67/2023 తేది: 15.02.2023.
ప్రత్యేక ఉపకలెక్టరు, (భూసేకరణ) జె.యల్.ఐ.పి.లేఖ నెం.A2/12/2015 తేది: . . 2023.
జిల్లా రాజ పత్రం నెం.83/2022
జోగులాంబ గద్వాల జిల్లా కె.టి.దొడ్డి మండలము ఇర్కిచేడు గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.1.11 సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా Package No.104 D5/4L Sub Minor Canal నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా గారు భావిస్తున్నారు. తెలంగాణ భూసేకరణ సవరణ చట్టము 2016 (యాక్ట్ నెం. 21/2017) సెక్షన్ 10ఎ క్రింద మినహాయింపు ఇచ్చియున్నారు. కావున నీటి పారుదల శాఖ ప్రాజెక్టుకు సామాజిక ప్రభావము అధ్యయన వేదిక అవసరం లేనందున అనుబంధంలో పేర్కొనిన భూములకై నోటీసు జారీ చేయనైనది.
షెడ్యూలు
గ్రామము : ఇర్కిచేడు | మండలము : కె.టి.దొడ్డి | జిల్లా : జోగులాంబ గద్వాల

| క్ర. సం | సర్వే నెం./ ఎస్. డి. నెం. | పట్టా/ ఇనాం ఈ., | భూవర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు వివరములు | చెట్లు సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 153 | రావణి పట్టా | మెట్ట | 1.11 | 1) నర్సమ్మ భర్త : శాతెప్ప | | | | | - | - | - | - |
| | మొత్తం విస్తీర్ణము | | | 1.11 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునః స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టరు, జోగులాంబ గద్వాల జిల్లా గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, జె.ఎల్.ఐ.పి., గద్వాల, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.
సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకణపై ఏమైనా అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గానీ ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, జె.ఎల్.ఐ.పి., గద్వాల గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.
సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టరు జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గద్వాల | సం/- అదనపు కలెక్టరు జోగులాంబ గద్వాల జిల్లా | సం/-కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా
DIPR.NO: 1265/LA/PP/Advt/Pub/2022-23


# దేశప్రగతికి ఆర్థిక క్రమశిక్షణ దోహదం
## ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ రాజశేఖర్



బిర్లా గ్లోబల్ వర్సిటీ పూర్వ వీసి ఆచార్య సుధాకర్ పాండాను సన్మానిస్తున్న ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి9, ప్రభాతవార్త:** ఆయా దేశాల అభివృద్ధిలో ఆర్థిక ప్రగతే కీలకంగా ఉంటుందని, ఆర్థిక క్రమశిక్షణ కలిగిఉంటే ఏదేశమైనా అభివృద్ధిలో పయనిస్తుందని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 75ఏళ్ళ భారతదేశ ఆర్థిక వ్యవస్థ -ఆర్థికవృద్ధి- పంపిణీ సమన్యాయం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ నేటి సమాజంలో సామాజిక సమన్యాయం చూడాలంటే అది కేవలం ఆర్థిక సమన్యాయంతోనే సాధ్యమౌతుందన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాన్ని పెంపొందిండానికి పటిష్టమైన ఆర్థిక విధానం దోహదపడు తుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన నిష్పత్తిలో కనీస అవసరాలను పెంపొందించడమే సమన్యాయ పంపిణీ లక్ష్యంగా ఉండాలని సూచించారు. ఇటువంటి ప్రక్రియ విఫలం చెందితే దాని దుష్పరిణామాలు సమాజంపై పడతాయన్నారు. ప్రముఖ ఆర్థిక వేత్తలు జాన్‌రాల్స్, రాబర్ట్ నాజిక్‌లు స్వేచ్ఛాయుత ఆస్థిహక్కు సమన్యాయం పంపిణీలో ఒక భాగమేనని అభిప్రాయపడ్డట్లు పేర్కొన్నారు. భారతప్రభుత్వం ఎగుమతులను పెంచి దిగుమతులను తగ్గించుకోవడం ద్వారా కోవిడ్ కారణంగా క్షీణించిన దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు చేసిన ప్రయత్నాలు సానుకూల ఫలితాలు ఇస్తున్నాయని వివరించారు. కీలకోపన్యాకులుగా పాల్గొన్న భువనేశ్వర్‌లోని బిర్లా గ్లోబల్ వర్సిటీ పూర్వ వీసి ఆచార్య సుధాకర్ పాండా మాట్లాడుతూ ఆర్థిక ప్రణాళికల అమలుతోనే భారతదేశ అభివృద్ధి మెరుగుపడుతూ వస్తున్నదన్నారు. కరోనా వంటి సమయంలో దేశంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి విద్యా వైద్య, ఆర్థిక రంగాల్లో తన సత్తాను చాటిందన్నారు. 75ఏళ్ళ నుంచి ప్రభుత్వాలు ఆర్థిక ప్రణాళికలను రూపొందిస్తూ అభివృద్ధి సాధిస్తూ వచ్చాయనా న్నరు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్థిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు పంచవర్ష ప్రణాళికలను రూపకల్పన చేశారని గుర్తుచేస్తూ అందులో వ్యవసాయం, పరిశ్రమలు వంటి వాటిని అభివృద్ధి చేసుకుంటూ వచ్చారన్నారు. ఇందిరాగాంధీ హయాంలో బ్యాంకులను సామాన్యులకు అందుబాటులో ఉంచాలని జాతీయా కరణ చేశారన్నారు. ఎన్‌డిఏ హయాంలో వాజ్‌పేయి, మోడిలు మేక్‌ఇన్ ఇండియా, ఆత్మనిర్బర్ భారత్, జన్‌ధన్ యోజన వంటి వాటిని అమలుచేశారన్నారు. సదస్సు డైరెక్టర్, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి, సిడిసి డీన్ ఆచార్య కమిడి మధుబాబు మాట్లాడుతూ సదస్సులో ఎంచుకున్న లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, పాలకమండలి సభ్యులు ఆచార్య సరస్వతీ రాజుఅయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడు సమావేశంతో ఎపి టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం

**కర్నూలు న్యూసిటీ, మార్చి 9, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా టిడిపి కార్యాలయంలో జరిగిన అచ్చెంనాయుడు సమావేశంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం ఏర్పడిందని తెదేపా నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో అచ్చెంనాయుడు మాట్లాడుతూ పట్టభద్రుల తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని ఖచ్చితంగా గెలిపించాలని ఆయన కోరారు. జిల్లాల వారీగా పర్యటనలు నిర్వహించి ముఖ్యమైన నాయకులు కలిసి వారి అభిప్రాయాలు సేకరించి దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ముందుండి సహకరించాలని జగన్ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా ఇంతవరకు ఎన్నో వాగ్దానాలు నెరవేర్చలేదని ఈ విషయాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం నింపి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజయానికి దోహదపడాలని సూచించారు. ఉపాధ్యాయులకు, యువతను మోసపూరిత వాగ్దానాలుచేసి మభ్యపెట్టిందన్నారు. అనంతరం సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బిటి నాయుడు, ఎన్ఎండి ఫరూక్, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, మాజీ ఎమ్మెల్యేలు బిసి జనార్ధన్‌రెడ్డి,బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, భూమా బ్రహ్మానందరెడ్డి, ఏరాసు ప్రతాపరెడ్డి, జయనాగేశ్వర్‌రెడ్డి, అకెపోగు ప్రభాకర్, గౌరుచరితారెడ్డి, తిక్కారెడ్డి, సుజాతమ్మలు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్ధి గెలుపుతో వైసిపీకి కనువిప్పు కలగాలని పేర్కొన్నారు.



వార్త


ప్రసంగం అంటే నాగరికతయే. ప్రసంగం పరిచయాన్ని కాపాడుతుంది. నిశ్శబ్దం వేరు చేస్తుంది.

-థామస్ మాన్

# అమలు చేయలేని చట్టాలెందుకు?

చేసింది చెప్పుకోవడం సులభం. కానీ చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. హామీలిచ్చి మాటమార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రమే ఇచ్చిన మాట నిలబెట్టుకొని ప్రజలహృదయాల్లో స్థానం సంపాదించుకొని చిరస్థాయిగా నిలిచిపోయారు. అందుకే మాట ఇచ్చేముందు అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులు న్నాయా? తదితర అంశాలను పరిశీలించుకొని మాట ఇవ్వాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటను నిలబెట్టుకోలేకపోతున్నారు. అందుకు ప్రధాన కారణం అమలులో త్రికరణశుద్ధి లేకపోవడమే. చట్టాలు చేసేటప్పుడు, నిబంధనలను విధించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. అందుకే ఈ వ్యవస్థ అంతకంతకు పెరిగిపోతున్నది. కరోనా రక్కసి ప్రభావం నుండి విద్యారంగం ఇంకా బయటపడలేదనే చెప్పొచ్చు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది విద్యార్థులు ప్రధానంగా నిరుపేదల పిల్లలు బడిబాట మానివేసి బాలకార్మికుల అవతారం ఎత్తారు. వారిని తిరిగి బడిబాట పట్టించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. మొన్న ఉత్తర భారతదేశం నుంచి వచ్చి తెలుగు రాష్ట్రాల్లో బాలకార్మికులుగా పనిచేస్తున్న దాదాపు యాభై, అరవై మంది పిల్లలకు విముక్తి కల్పించి వారి వారి రాష్ట్రాలకు పంపారు. గతంలో కూడా ఎన్నోసార్లు ఇలా బాలకార్మికులను ఆ వెట్టిచాకిరి నుంచికాపాడి స్వస్థలాలకు పంపిన సంఘటనలు ఎన్నో వెలుగుచూశాయి. కంప్యూటర్, వాట్సాప్ ఫోన్లు కొనలేక, కొన్నా సాంకేతిక పరిజ్ఞానం లేక ఇవన్నీ ఉంటే ఆయా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో చాలామంది విద్యార్థులు చదువులకు స్వస్తి చెప్పి వ్యవసాయ పనుల్లోనో, పరిశ్రమల్లోనో ప్రధానంగా ఇటుకబట్టీల్లో కార్మికులుగా జీవనం గడుపుతున్నారు. దేశవ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల మందికిపైగా అదనంగా ఈ కరోనా సమయంలో బాలకార్మికవ్యవస్థలో చేరుకున్నట్లు సమాచారం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టాలు చేయడం, ప్రకటనలు చేయడం, ఆ తర్వాత ఆచరణలో ఆ శ్రద్ధ కన్పించకపోవడం జరుగుతున్నది. చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాతచట్టాలకు పదును పెట్టి, కొత్త చట్టాలు తీసుకువచ్చామని ఎన్నిసార్లు పాలకులు ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలున్నట్లు ఏదోఒక మార్గంలో, ఏదోఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు వచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో విఫలం కావడంతో ఆ ఊబి నుంచి బయటకు వచ్చినా తిరిగి అక్కడికే చేరుకుంటున్నారు. ఇది ఎన్నోఏళ్ల నుంచి జరుగుతున్నా అధికారులకు తెలిసినా పాలకులకు నమ్మించేందుకు కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. బాలకార్మికులను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేతవయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. చివరకు తల్లిదండ్రులు కూడా తమ ఆర్థికఅవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన భారంపనుల్లో నియమించరాదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. అయినా నేటికీ కోట్లాది మంది బాలబాలికలతో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేసే బాలకార్మికుల సంఖ్య తక్కువేమీకాదు. వెట్టిచాకిరిలో మగ్గిపోతున్న బాలబాలికలను ఎందరినో బయటకు తీసుకువచ్చి వారి వారి రాష్ట్రాలకు పంపడంలో కొందరు పోలీసు అధికారులు ఎంతో కృషి చేస్తున్నారు. కానీ ఆ కూపం నుండి బయటకు వచ్చిన వారికి సరైన పునరావాసం కల్పించకపోవడంతో పాత పనులవైపే మొగ్గుచూపుతున్నారు. తల్లిదండ్రులే తమ పిల్లలను నాలుగు డబ్బుల కోసం ఇలాంటి పనుల్లో చేరుస్తున్నారనే వాదనను తోసిపుచ్చలేం. పాలకులు మనసుపెట్టి ఒక విషయాన్ని ఆలోచించాలి. లేత వయసులో చదువు సంధ్యలతో ఆడుతూపాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక వేదనకు గురవుతుంటారో వేరే చెప్పక్కర్లేదు. ఏ తల్లిదండ్రులు అయినా పిల్లలను మనస్ఫూర్తిగా ఆపనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితేనన్నది సత్యం. ఆ పిల్లలు చేయరాని, చేయకూడని, చేయలేని పనులెన్నో చేస్తూ ఎన్నో బాధలు అనుభవిస్తున్నారనేది తల్లిదండ్రులకు కూడా తెలియందికాదు. అయినా వారి ఆర్థిక పరిస్థితులు వారిని నోరువిప్పనీయడం లేదు. తల్లిదండ్రులకు దూరమై వారి ప్రేమావాత్సల్యాల కోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు. అటు తల్లిదండ్రులకు, ఇటు పిల్లలకు ఇష్టంలేని వ్యవస్థలోకి బలవంతంగా ప్రవేశించకతప్పడం లేదు. ఇందుకు కేవలం ఆ కుటుంబాన్నిపట్టి పీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకు అయినా సమస్యకు పరిష్కారం దొరుతుంది. అంతేకానీ మూలాలు వదిలిపెట్టి చట్టాలు చేశాం, అమలు చేస్తున్నాం, సమావేశాలు, సమీక్షలు చేస్తున్నాం, లక్ష్యాన్ని చేరుకుంటున్నాం అంటూ ప్రకటనలు ఇచ్చుకోవడం మనలను మనం మోసం చేసుకోవడమే.

పంచదార పేరు చెప్పినంత మాత్రాన నాలుకకు దాని రుచి తగలదు. కనుక దైవానుభవం లేకుండానే నానా ప్రసంగాలు చేయకూడదు.



తుకారాం

చారిత్రాత్మక, విప్లవాత్మక సంఘటనలు ఏవీ రాతవల్ల సంభవించలేదు. నేటి మాట ద్వారానే అవి సాధ్యం.



హిట్లర్

## ప్రజావాక్కు



### బాల్య వివాహాలను అరికట్టాలి

బాలికలు ఆరోగ్యంగా పెరిగినట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారు. చిన్నవయసులో జరిగే వావాహాలు, గర్భధారణవలన అనేక ఆరోగ్యసమస్యలువస్తాయి. కాబట్టి అమ్మాయికి 18 ఏళ్ల వరకు పెండ్లిచేయకుండా అంటే బాల్య వివాహాలు జరగకుండా చూడటం కూడా సమాజ బాధ్యత. ఇందుకోసం ప్రభుత్వంతోపాటు, స్వచ్ఛందసంస్థలు, ఉపాధ్యాయులు, మేధావులు ఇతోధికంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజంలో నెలకొన్ని ఉన్న కట్నాలు వంటి దురాచారాల వలనతల్లిదండ్రులు ఆడపిల్లల్ని కనడానికి భయపడుతున్నారు. ఆడపిల్ల పుట్టిందని తెలియగానే వడ్లగింజ గొంతులో వేసి చంపేయడం, ఏముళ్లపొదలోనో పారేయడం వంటి అమానత్వ సంఘటనలకు నేటికీ పాల్పడుతున్నారు. ఇంకా వైద్య శాస్త్రంలోని టెక్నాలజీని వాడుకొని కడుపులో ఉన్నబిడ్డ ఆడా మగా అని తెలుసుకొని ఆడబిడ్డల్ని చంపేసేవారు ఎందరో ఉన్నారు. ఫలితంగాజీవసమతుల్యతలోఆడపిల్లలు తగ్గిపోయికేవలం మగ పిల్లలుమాత్రమేఉంటే సమాజంలో సమతుల్యత లోపి స్తుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళంజిల్లా

### షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వండి!

రాష్ట్ర శాసనమండలికి పట్టభద్రుల, ఉపాధ్యాయుల, స్థానిక సంస్థల ప్రతినిధుల నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికల్లో పాలకపార్టీ ప్రజావ్యతిరేక పోకడలకు నిరసనగా ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరూ తమ తీర్పునివ్వాలి. ఒకసారి షాక్‌ట్రీట్‌మెంట్ ఇస్తేపాలకులు భూమ్మీదకు దిగివస్తారు. ఎటువంటి ప్రలోభాలకు, సంకుచిత ఆలోచన లకు తావివ్వకుండా మీఓటు హక్కును సద్వినియోగం చేసుకోగలరు. అధికార దుర్వినియోగంతో ప్రజాస్వామ్య వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న పాలకులకు మీ తీర్పు కనువిప్పుకావాలి.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### రాయలసీమలో నీటి కొరత

రాయలసీమలో గుక్కెడు నీటి కోసం తపిస్తుంటారని, ఉపాధిలేక గ్రామాలకుగ్రామాలు వలసపోతున్నాయని గతఇరవై సంవత్సరాలుగా కథనాలు వస్తున్నా దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం విషాదం. తత్ఫలితంగా రాయలసీమలో అభివృద్ధి అనేది నేతి బీరకాయ చందంగా మారింది. నీటి వృధాను అరికట్టేందుకు మినీ జలాశయాలు విరివిగా నిర్మించాలని మూడు దశాబ్దాల క్రితమే మన శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. అయితే ఇవి ఇప్పటివరకు కార్యాచరణకు నోచుకోలేదు.

-ఎన్.సత్యనారాయ, శ్రీకాకుళం

### బాధ్యులు ఎవరు?

విశాఖ విమానాశ్రయంలో నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్‌రెడ్డి గారిపై దాడి జరిగితే ఇంత వరకు కేసు విచారణ దశకు చేరుకోలేదు. అంటే కేంద్ర జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్.ఐ.ఎ పనితీరు పూర్తిగా లోపభూయిష్టం అని చెప్పాలి. ఇంకా న్యాయస్థానం స్వాధీనం చేసుకున్న వస్తువులుకోర్టుముందుఉంచమని అడుగుతుందంటే అసలుఈ సంస్థ ఉనికే ప్రశ్నార్థకం. ఘటనలో బాధితుడిని కోర్టులో ప్రవేశ పెట్టే విషయంపైనా సదరు సంస్థలకు స్పష్టత లేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలు రాజకీయ ఒత్తిళ్లకు లొంగిపనిచేస్తున్నాయా అన్న అనుమానం సామాన్యుడికి సైతం కలుగుతుంది. రాజధాని కేసులను సత్వరమే పరిష్కరించమని అడుగుతున్న పాలకులు ఇటువంటి కేసుల విషయంలో దాగుడుమూతలు ఆడటం, కేసులవిచారణ ముందుకుసాగకుండాచేయడంపలుఅనుమానాలకు తావిస్తోంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఇస్రో శాస్త్రవేత్తల సత్తా

ఇప్పటివరకు శాటిలైట్లుప్రయోగించడమే చూశాం. ఇప్పుడు శాటిలైట్లు కూల్చివేత కూడా చూస్తున్నాం. భూకక్ష్యలో పరిభ్రమిస్తున్న మెఘ- ట్రోపికన్-1 ఉపగ్రహాన్ని విజయవంతంగా ధ్వంసం చేసి ఇస్రో శాస్త్రవేత్తలకు సత్తాను చటారు. వాతావరణంలో మార్పులు, పర్యావరణ అధ్యయనం కోసం 2011లో ప్రయోగించిన వెయ్యి కిలోలు బరువున్న ఈ బాహుబలి శాటిలైట్ పనితీరు 2021 తర్వాత నిలిచిపోయింది. చైనా ఉపగ్రహాలు తరచూ భూ వాతావరణంలోకి ప్రవేశించి ప్రమాదకరంగా మారుతున్న తరుణంలో భారతఉపగ్రహాల వల్ల అలాంటి పరిస్థితులు తలెత్తకుండా నివారించాలని ఇస్రోశాస్త్రవేత్తలు నిర్ణయించి శాటిలైట్‌ను విజయవంతంగా ధ్వంసం చేశారు. ఈ ఉపగ్రహాన్ని ధ్వంసం చేయడంద్వారా గతితప్పినకాలం చెల్లిన ఉపగ్రహాలను కూల్చేసే సత్తాకలిగినఅమెరికా, రష్యా, చైనాల సరసన ఇస్రోకూడా చేరింది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వైద్యసదుపాయాలు పటిష్టం చేయాలి

తెలుగురాష్ట్రాల్లో అనేక ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీశైలం, తిరుపతి, మంత్రాలయం, బ్రహ్మంగారి మఠం, యాగంటి, మహానంది, కాళహస్తి, ద్వారకాతిరుమల, అన్నవరం ఇలా అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈపుణ్యక్షేత్రాలకు దేశంలో అన్నిప్రాంతాల నుంచి యాత్రికులు వస్తుంటారు. యాత్రికుల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కూడా ప్రభుత్వం కల్పించాలి.

-ఎస్. రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా


ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ర్యాగింగ్ రోగానికి మందే లేదా?

**ర్యాగింగ్ వేధింపులను ఎదుర్కొనేవారు మౌనంగా భరించవద్దు. ఆ సమస్యను తల్లిదండ్రులతోనో, సన్నిహితులతోనూ పంచుకుంటే పరిష్కారం దొరుకుతుంది. ఆత్మహత్యలే అంతిమ మార్గం కారాదు. మనస్సు నుంచి ఆత్మహత్యల ఆలోచనను తరిమివేయాలి. ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి. ఉన్నత చదువులు, మహోన్నత ఆశయాలు, లక్ష్యాల ముందు క్షణికావేశానికి లోను కారాదు. ప్రపంచంలో అతి విలువైనది ఏదైనా ఉందా అంటే అది ప్రాణం ఒక్కటే. కావున అంత విలువైన జీవితకాలాన్ని చేజార్చుకోవద్దు. జీవన ప్రయాణంలో పారిపోవద్దు. పోరాడుదాం. సమస్యలను పరిష్కరించుకుందాం. ఒత్తిళ్లను తరిమేద్దాం అనే దీమాతో ముందుకు సాగాలి. ప్రభుత్వాలు ర్యాగింగ్, ఆత్మహత్యల ఘటనల సందర్భంలో కుల, మత, రాజకీయ, ప్రాంతీయ కోణంలో చూడకుండా ఈ అమానవీయ పైశాచిక మృగ సంస్కృతిని తుదముట్టించి, మరో సంఘటన పునరావృతం కాకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలి.**

మేకిరి దామోదర్

విద్యాలయాలు విలువలకు నిలయాలు. చదువులు సంస్కారాలద్దాల్సిన చోట ర్యాగింగ్ విష సంస్కృతి జడలు విప్పి యువత జీవితాలతో చెలగాటమాడుతున్న సంఘటనల నేపథ్యంలో వీటికి ఎవరు బాధ్యత వహించాలి? యజమానులా, ప్రభుత్వాలా, సమాజమా. ఓసారి తాజా పరిస్థితులను పరిశీలిద్దాం. ఉన్నత వృత్తి విద్య, వైద్య కళాశాలలో ర్యాగింగ్ విషసంస్కృతి, వేధింపుల కబంధహస్తాల్లో ఎందరో యువతీ, యువకులు అర్థాంతరంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎన్నో ఆశలు, ఆశయాలు, లక్ష్యాలతో ఉన్నత చదువుల కోసం వచ్చి ర్యాగింగ్ బారినపడుతున్నారు. తప్పు చేసిన వాళ్లకు శిక్షలు పడే సంగతేమో కానీ భరించలేని బాధితులు వాళ్లకు వాళ్లే శిక్షలు వేసుకుంటున్నారు. వాళ్ల తల్లిదండ్రులకు వారిపై ఆధారపడ్డ బంధువులకు కడుపుకోతను మిగుల్చుతున్నారు. ఆయా రంగాల్లో సమాజానికి ఎంతో చేయూతను ఇవ్వాల్సిన యువతరం వారి బంగారు భవిష్యత్తును బలి చేసుకుంటున్నారు. ఇలా ఈ మధ్య ఇద్దరు అమ్మాయిలు వైద్య, ఇంజినీరింగ్ విద్యార్థులు ర్యాగింగ్ వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఎంతో ఆదర్శంగా ఉండాల్సిన బాధ్యతలను విస్మరించి, ర్యాగింగ్ చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేయడం ముమ్మాటికి మంచి పద్ధతికాదు. శృతిమించుతున్న సీనియర్ల ఆగడాలు, బరితెగింపులు వ్యాఖ్యలు, వికృత చేష్టల గురించి కళాశాల యాజమాన్యాలు, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంవల్ల ఇటు తల్లిదండ్రులకు చెప్పుకోలేక సీనియర్ల ఆగడాలు తట్టుకోలేక ఆత్మహత్యలకు లోనవుతున్నారు. ఇటువంటిపరిస్థితుల్లో ఈ సమాజం, ప్రభుత్వాలు లోపాన్ని సరిదిద్దడంలో ఉదాసీనత వీడాలి. ప్రజల ఆరోగ్యాలకు భరోసా ఇచ్చే వైద్యులను కనిపించే దేవుళ్లుగా ప్రాణబిక్ష పెట్టే ప్రాణప్రదాతలుగా గౌరవిస్తారు. ఇలాంటి పవిత్రమైన బాధ్యతాయుతమైన వైద్య విద్యార్థులు ఎంతో ఓర్పును, నేర్పును కలిగి ఉండాలి. తమ తోటి వైద్య విద్యార్థుల పట్ల కిరాతకంగా, అమానవీయంగా ప్రవర్తించే వాళ్లు భవిష్యత్తులో వైద్యపట్టాలు పుచ్చుకున్నాక, రోగులకు సాంత్వన, ఆరోగ్య భరోసా, నమ్మకం ఏర్పలచగలరా! ఈ పైశాచిక విష సంస్కృతి మూలంగా ఉన్నత చదువులు చదివి ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి, సమాజానికి ఎంతో సేవలు చేయాలనే సదాశయాలను మరిచి తమ జీవితాలను అంతం చేసుకుంటున్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో సీనియర్ల దౌర్జన్యాలను, తీవ్రమైన పనిభారాన్ని వైద్యవిద్యార్థులు తట్టుకోలేక 119 మంది ఆత్మహత్యలకు పాల్పడినట్లు జాతీయ వైద్యమండలి (ఎన్.ఎం.సి) గణాంకాలు చెప్తున్నాయి. సీనియర్ల వికృత చేష్టలు, కళాశాలలో, వసతి గృహాల్లో పరాకాష్ఠకు చేరి హద్దులు దాటిపోతుంది. గుంజీలు తీయించడం, గోడకుర్చీలు వేయించడం, ఆహారం, మద్యం తెమ్మనడం, ఒత్తిళ్లు, శారీరక హింసలు చేస్తూ ఉన్నట్లు ఇంతకుముందే ఈ బాహ్య ప్రపంచానికి సామాజిక మాధ్యమాల్లో వైరలైన విషయం అందరికీ తెలిసిందే. వాటి నుంచైనా కఠినశిక్షలు, కౌన్సిలింగ్ చేసిజాగ్రత్తలు తీసుకుంటే నేడు ఈ పరిస్థితులు దాపురించేవికావు. ఇంకొందరి మరణాలు జరిగేవి కావు. ఈ నిర్లక్ష్యం ఇంకెన్నాళ్లు? ఇంకెంతమంది ఈ



ర్యాగింగ్ భూతానికి బలవాలి!అని బాధిత కుటుంబాలు, సమాజం దిగ్భ్రాంతికి గురవుతోంది. ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో వసతి గృహాల్లో, భోజనశాలల్లో తదితర చోట్ల సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉంచాలి. వాటిని ఎప్పటికప్పుడు పనిచేసేలా ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలి. జాతీయ వైద్య కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి వైద్య కళాశాలలో ర్యాగింగ్ నిరోధక బృందాన్ని ఏర్పరిచి పర్యవేక్షణ పెంచాలి. ఇవి ఉత్సవ విగ్రహం కారాదు. ర్యాగింగ్ బాధితులు ఫిర్యాదు చేయడానికి వీలుగా ఫిర్యాదు పెట్టెలను, ఫోన్ నెంబర్లను కనబడేలా ఉంచాలి. కొత్త, పాత విద్యార్థుల మధ్య ప్రత్యక్షంగా పరిచయాలు చేయాలి. ర్యాగింగ్ చర్యలకు పాల్పడితే శిక్షలు, జరిమానాలు, కఠినచట్టాల గూర్చి అవగాహన పరచాలి. అనునిత్యం కౌన్సిల్ నిర్వహిస్తూ గాడి తప్పుతున్న విధానాలను, గురుతర బాధ్యతలను, ఒకరినొకరు గౌరవించుకునే విధానాన్ని నైతిక విలువలను కళాశాలలో పెంపొందించాలి. అన్ని చోట్ల సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలి. ర్యాగింగ్‌కు పాల్పడిన, తోడ్పడిన వారిని వైద్యవిద్యకు అనర్హులుగా ప్రకటించాలనే చట్టాన్ని ఈ మధ్య జరుగుతున్న వరుస అమానవీయ ఆత్మహత్య సంఘటనలతో అమలు చేయాలనే డిమాండ్ ముందుకొస్తున్నదని విద్యార్థులను హెచ్చరించాలి. విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుందని మానవీయ దృక్పథంతో ఉపేక్షించడం వల్ల వీరి ఆగడాలు మితిమీరిపోతున్నాయి. మితిమీరుతున్న వరుసల సంఘటనల దృష్ట్యా ర్యాగింగ్ నిరోధక కమిటీలు, నిఘా బృందాలు, కళాశాల యాజమాన్యాలు, ప్రభుత్వాలు ఉదాసీనత వీడి కఠిన చర్యలకు పూనుకోవాలి. ర్యాగింగ్‌ను ఆత్మహత్యలను తగ్గించడానికి ఎప్పటికప్పుడు కళాశాలలో విద్యార్థుల మధ్య కౌన్సిలింగ్ శిబిరాలు నిర్వహించాలి. ర్యాగింగ్ శృతిమించి పరాకాష్ఠకు చేరి హత్యలు, ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి. కావున ర్యాగింగ్‌కు ఆస్కారం ఉన్న కళాశాలలపై, కార్యాలయాలపైన, వసతి గృహాలైన, పబ్లిక్ ప్రదేశాలైన ర్యాగింగ్ వేధింపులను నివారించడానికి బలమైన యంత్రాంగం, ఫిర్యాదు అందగానే ఆ ప్రదేశానికి చేరి బాధితులను రక్షించడం, బాధ్యులను శిక్షించేలా నిఘాయంత్రాంగాన్ని పెంచాలి. ర్యాగింగ్ వేధింపులను ఎదుర్కొనేవారు మౌనంగా భరించవద్దు. ఆ సమస్యను తల్లిదండ్రులతోనో, సన్నిహితులతోనూ పంచుకుంటే పరిష్కారం దొరుకుతుంది. ఆత్మహత్యలే అంతిమమార్గం కారాదు. మనస్సు నుంచి ఆత్మహత్యల ఆలోచనను తరిమివేయాలి. ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి. ఉన్నత చదువులు, మహోన్నత ఆశయాలు, లక్ష్యాలముందు క్షణికావేశానికి లోనుకారాదు. ప్రపంచంలో అతి విలువైనది ఏదైనా ఉందా అంటే అదిప్రాణం ఒక్కటే. కావున అంత విలువైన జీవిత కాలాన్ని చేజార్చుకోవద్దు. జీవన ప్రయాణంలో పారిపోవద్దు. పోరాడుదాం. సమస్యలను పరిష్కరించుకుందాం. ఒత్తిళ్లను తరిమేద్దాం అనే దీమాతో ముందుకు సాగాలి. ప్రభుత్వాలు ర్యాగింగ్, ఆత్మహత్యల ఘటనల సందర్భంలో కుల, మత, రాజకీయ ప్రాంతీయ కోణంలో చూడకుండా ఈ అమానవీయ పైశాచిక మృగ సంస్కృతిని తుదముట్టించి, మరో సంఘటన పునరావృతం కాకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. బాధ్యులను శిక్షించాలి. అంతేకాదు ఇంత విపరీతంగా జరుగుతున్న పరిణామాలకు మూలాలను గుర్తించి చరమగీతం పాడాలి. సెన్సును సైన్సును బ్యాలెన్స్‌చేసి సమాజంలో నైతికవిలువలు పెంపొందించేదే సోషల్ సైన్స్. కాని నేడు ప్రభుత్వాలు, సమాజం, సామాజిక శాస్త్రాలకు తిలోదకాలు ఇవ్వడం వల్ల పాఠశాల విద్య నుండి ఉన్నత, విశ్వవిద్యాలయాల వరకు విద్యావ్యాపారీకరణ, సైన్స్ విద్యకు పోటీ పెరిగిపోవడం వల్ల విద్యార్థులు సామర్థ్యానికి మించిన ఒత్తిళ్లు పెంచుకుంటూ సమాజంలో నైతిక విలువలను ఆశించడం అనేది ఇసుక నుండి తైలం తీయడం లాంటిదే. కావున ఆత్మహత్యలకు, ర్యాగింగ్‌కు మూలాలను గుర్తించి అన్ని దశల్లో ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు దిద్దుబాటు చర్యలు చేపడితేనే సామాజిక విలువలతో కూడిన సుహృద్భావ వాతావరణం ఏర్పడుతుంది. వెంటనే ప్రభుత్వాలు, సమాజం, తల్లిదండ్రులు ఆలోచించి పోరాడుతూ ముందుకుసాగాలి. ●

# 'గ్లాకోమా' పట్ల అప్రమత్తత అవసరం

బుర్ర మధుసూదన్‌రెడ్డి

ప్రకృతి అందాల విందు ఆరగించడానికి రెండు కళ్లు చాలవు. కంటిచూపు ఉన్నప్పుడే సప్తవర్ణ సింగిడి రంగుల ప్రపంచాన్ని దర్శించవచ్చు. భగవంతుడి సృష్టిని కళ్లారా చూడగలగడమే ఓ అపూర్వమైన ఆస్తి. దృష్టి దోషమున్న అభాగ్యుల జీవితాల్లో కారు చీకట్లే రాజ్యమేలుతాయి. కంటిచూపును పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తలను విధిగా తీసుకోవాలి. చికిత్సకన్న నివారణే మిన్న అని భావించాలి. తరచుగా నేత్రపరీక్షలు చేయించుకుంటూ, ప్రమాదకర అంధత్వ కారణ గ్లాకోమా దుస్థితి నుంచి దూరంగా ఉండే ప్రయత్నాలు చేయాలి. కంటిచూపు క్రమంగా మందగించడంతో ఏర్పడే దృష్టి లోపాన్ని గ్లాకోమా వ్యాధిగా గుర్తించాలి. ప్రపంచవ్యాప్తంగా అంధత్వానికి కారణమైన రెండవ అతిపెద్ద వ్యాధి అయిన గ్లాకోమా అనే నేత్ర సంబంధలోపాన్ని నివారించడానికి తరచుగా కంటి పరీక్షలు చేసుకోవడం, తొలి దశలోనే గుర్తించడం, వైద్యంతో నయం చేసుకోవడం జరగాలి. గ్లాకోమా ముదిరితే కంటిచూపు తగ్గిపోతూ, వైద్యులు కూడా నయం చేయలేని నిస్సహాయ దుస్థితికి చేరి, చివరకు కోలుకోలేని అంధత్వం ఆవహిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2.3 శాతం ప్రజలు గ్లాకోమా సమస్యతో సతమతం అవుతున్నారని, 4.5మిలియన్ల గ్లాకోమా రోగులు దృష్టి కోల్పోయారని, 2020నాటికే వీరి సంఖ్య 11.2 మిలియన్లకు చేరి ఉండవచ్చునని అంచనా వేశారు. ఇండియాలో కనీసం 12 మిలియన్ల ప్రజలు గ్లాకోమా సమస్యతో బాధపడుతున్నారని, వీరిలో 1.2 మిలియన్లు అంధత్వం పొందారని తేలింది. తెలంగాణలో ఐదు లక్షల గ్లాకోమా బాధితులు ఉన్నారని అంచనా. సాధారణంగా 90 శాతం కేసుల్లో గ్లాకోమా సమస్య ఉందని కూడా తెలియదు. వయసు పెరిగిన కొద్దీ గ్లాకోమా వ్యాధిబారిన పడే అవకాశం పెరుగుతుంది. ఇలాంటి ప్రమాదకర దృష్టిదోష సమస్య తీవ్రతను గుర్తించిన ప్రపంచ గ్లాకోమా అసోసియేషన్ నిరంతర కృషితో గ్లాకోమా వ్యాధి పట్ల సామాన్య ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలో ప్రతి యేటా మార్చి ఆరు నుంచి 12 వరకు ప్రపంచ గ్లాకోమా వారం (వరల్డ్ గ్లాకోమా వీక్) పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. 'ది వరల్డ్ ఈజ్ బ్రైట్, సేవ్ యువర్ సైట్' అనబడే అంశం పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గత దశాబ్దకాలంగా గ్లాకోమా సంబంధ దృష్టి లోపాన్ని అనుభవిస్తున్న ప్రజల్లో ముఖ్యంగా వృద్ధులలో 30శాతం పెరిగిందని తేలింది. కంటిచూపుకు ప్రధానమైన దృష్టి నాడి దెబ్బ తినడం కారణంగా బయటపడే దృష్టిలోపాన్ని గ్లాకోమాగా పిలుస్తారు. నేత్రాలు సక్రమంగా విధులు నిర్వహించడానికి నేత్ర నిర్దిష్ట ఆకారం నిలవడానికి కనీస నేత్ర పీడనం (11-21 యంయం మెర్క్యూరీ) అవసరం అవుతుంది. దృష్టి నాడి బలహీన పడడం లేదా దెబ్బతినడంతో నేత్ర పీడనం అతిగా పెరిగినప్పుడు దృష్టి నాడి దెబ్బతిని కంటిచూపు క్రమంగా తగ్గిపోతూ, సకాలంలో గుర్తించని యెడల శాశ్వత అంధత్వం రావచ్చు. నేత్ర వ్యవస్థలో నిరంతరం నియమిత పరిమాణంలో జలద్రవాలు ఊరుతూ, కొంత ద్రవం కంటిలోంచి బయటకు వస్తుంది. ఈ జలద్రవం అవసరం కన్న తక్కువ ఉత్పత్తి అయినప్పుడు కంటి వ్యాధులకు దారితీస్తుంది. పుట్టుకతో, నవజాత శిశువుల్లో, చిన్నతనంలోనూ వచ్చే అవకాశం ఉన్నగ్లాకోమా వ్యాధి 40ఏళ్ల పైబడిన వారిలో ఎక్కువగా కనిపిస్తుంది. గ్లాకోమా వ్యాధికి తీవ్రమైన లక్షణాలు ఏవీ కనిపించని కారణంగా కంటినొప్పి లాంటి లక్షణాలు అనుభవంలోకి వచ్చినప్పుడు నేత్ర వైద్యున్ని సంప్రదించాలి. తరుచుగా కంటి పరీక్షలు చేయించుకోవడం అనే మాత్రమే గ్లాకోమా ఎదుర్కొనే ఏకైకమార్గమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్లాకోమా వ్యాధిలో దీర్ఘకాలిక ( క్రోనిక్) తీవ్రమైన (అక్యూట్) గ్లాకోమా రకాలు ఉన్నాయి. వయస్సు, మానవజాతి, బిపి, షుగర్, ఇతర వ్యాధులు, కుటుంబ నేపథ్యం హ్రస్వదృష్టి లాంటి అంశాలపై దీర్ఘకాలిక గ్లాకోమా ఆధారపడి ఉంటుంది. నేత్రపీడనం అతిగా పెరిగినప్పుడు తీవ్రమైనగ్లాకోమా లక్షణాలకు దారితీస్తూ, అంధత్వం రావచ్చు. గ్లాకోమా సమస్య వచ్చిన తరువాత తిరిగి నయం చేయడం అసాధ్యం కావడంతో ఈ వ్యాధిని నిశ్శబ్ద అంధత్వవ్యాధి లేదా చూపును దోచుకునే దొంగ వ్యాధిగా వర్ణిస్తారు. తొలిదశలో గ్లాకోమాను గుర్తిస్తే నయం చేసి దృష్టిని కాపాడవచ్చు. వ్యాధి ముదిరితే నయం చేయడం వీలుకాదని తెలుసుకుందాం. తొలిదశలో గుర్తించబడిన రోగులకు కంటి చుక్కలు, ఔషధాలు, శస్త్రచికిత్స విధానంతో నయంచేసే ప్రయత్నాలు చేస్తారు. గ్లాకోమా ప్రమాదం 40 ఏళ్లు దాటిన ప్రజల్లో సాధారణంగా కనిపిస్తాయని తెలుసుకొని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి విధిగా నేత్ర పరీక్షలు చేసుకొని గ్లాకోమాకు దూరంగా, వెలుగులకు దగ్గరగా ఉండటానికి ప్రయత్నం చేద్దాం. ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకపోవడంతో గ్లాకోమా పట్ల ప్రజలకు జాగరూకత అత్యవసరం. ప్రపంచగ్లాకోమా వారం సందర్భంగా సమాజంలో ఉచిత నేత్ర పరీక్షల నిర్వహణ, గ్లాకోమా రోగులకు అవసరం చికిత్స, అవగాహన వేదికలు, ఉపన్యాసాలు, ప్రసారమాధ్యమాల ద్వారాప్రచారం, విద్యాలయాలలో వ్యాధి పట్ల సంపూర్ణఅవగాహన కల్పించడం జరగాలి. అదృశ్యశత్రువుగ్లాకోమా, ముందుచూపుతో తరుచుగా పరీక్షలు చేయించుకోవాలి. ●

# సమాన విద్యకోసం పరితపించిన 'సావిత్రి'

తండ సదానందం

పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్నట్లు బాల్యంలోనే సమాజ సేవ, పోరాడే తత్వం, ధైర్యం, నాయకత్వ లక్షణాలుగల ధీరవనిత. తాడిత, పీడిత ప్రజల బాగుకోసం, వారిని చైతన్యం చేయడం కోసం ఆజన్మాంతం కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి, మహిళ చైతన్యమూర్తి, విద్య ద్వారానే మహిళ అభివృద్ధి సాధ్యమని నమ్మి భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా స్త్రీవిద్యను ప్రవేశపెట్టిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే. విద్యనుంచి దూరం పెట్టబడి శూద్రులు, దళితులు, స్త్రీలకు సంబంధించిన విద్యపై ఎన్నో ఆంక్షలున్నా, వాటన్నింటిని ధైర్యంగా ఎదుర్కొని ప్రాణాలను పణంగా పెట్టి విద్యను అందించిన మహిళా విద్యాప్రదాత. చదువుల తల్లి అణగారిన వర్గాల మహిళలపట్ల వారి అభివృద్ధి పట్ల హక్కుల పట్ల నిరంతరం ఆలోచిస్తూనే విద్యావిషయంలో మాత్రం కుల ప్రసక్తి లేకుండా అన్ని కులాల వారికి బ్రాహ్మణ స్త్రీల కోసం కూడా విద్యను అందించడానికి, సమాన విద్యకు ఆనాడే నాందివేసిన విద్యాజ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే. సావిత్రిబాయి పూలే దక్షిణ మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నాయగావు అనే చిన్న పల్లెటూరులో లక్ష్మీబాయి, కండోజి నేవసే పాటిల్ దంపతులకు మాలికులంలో జన్మించారు. ఆనాటి కాలంలో ఆడపిల్లకు ఆరేళ్లు రాగానే వివాహం చేసేవారు. సావిత్రిబాయికి తొమ్మిదవ యేటా 13సంవత్సరాల జ్యోతిబా పూలేతో వివాహం జరిగింది. జ్యోతిబా పూలే స్త్రీ విద్యావ్యాప్తి కోసం తన పొలంలోని మామిడి చెట్టు కింద పాఠశాల ప్రారంభించాడు. అందులో మొదటగా సుగుణబాయి, సావిత్రిబాయిలు విద్యార్థులు. ఇది స్త్రీవిద్యా ప్రయోగశాలగా చరిత్రలో నిలిచిపోయింది. పొలం పనులు పూర్తి అయ్యాక భోజనాలు ముగించుకొని ఆ మామిడి చెట్టు కింద భాషా సాహిత్యం, గణితం, సామాన్యశాస్త్రం వంటి అంశాలను అధ్యయనం చేయడం నేర్చుకోవడం జరిగింది. స్త్రీ విద్య పాపమని భావించే రోజుల్లో స్త్రీ విద్యావ్యాప్తి కోసం 1948లో పూణెలోని ఒక భవంతిలో స్త్రీల కోసం పాఠశాలను ఏర్పాటు చేశారు. ఆనాడు భారతీయులు అనేక కులాలుగా విభజించబడి అందరికంటే దయనీయమైన స్థితిలో స్త్రీ జీవించేది. స్త్రీలపట్ల నీచమైన అభిప్రాయాలు కలిగి ఉండడాన్ని గ్రహించిన సావిత్రిబాయి పూలే, ఆ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడటానికి ఆమె విద్యను అస్త్రంగా చేసుకుంది. జ్యోతిబాపూలే తోడుగా స్త్రీ విద్య, స్వేచ్ఛ రెండు లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు అడుగు వేసింది. 1851 సెప్టెంబర్ 18న పూణెలోని రాస్తాపేటలో అమ్మాయిల కోసం మరొక పాఠశాలను ప్రారంభించారు. ఇది సహించని వారు పూలే దంపతులపై దాడులు చేయడం, ఉపాధ్యాయులను పాఠశాలకు రాకుండా చేయడం వంటి కుట్రలు చేశారు. దీంతో సావిత్రిబాయిపాఠాలు చెప్పేందుకు స్కూల్‌కి వెళ్లగా ఆ విషయం తెలిసి కోపోద్రిక్తులైన శత్రువర్గం స్కూల్‌కి



నేడు సావిత్రిబాయి పూలే వర్ధంతి

వెళ్తున్నప్పుడు సావిత్రిబాయిపై పేడ, రాళ్లు విసరడం వంటి అవమానాలకు గురి చేయగా, చదువు చెప్పేందుకు వెళుతున్న నాపై పేడ రాళ్లు విసురుతున్నారా? ఇవి నాకు పూలతో సమానం. ఇలా ప్రోత్సాహం అందిస్తున్నందుకు నాకెంతో సంతోషంగా ఉంది అని లెక్కలేనటువంటి అవమానాలను, కష్టాలను భరిస్తూ సమాన విద్యకోసం కృషిచేశారు. ఈ క్రమంలోనే శాస్త్ర విరుద్ధమైన కార్యక్రమాలు జ్యోతిబా పూలే దంపతులు చేస్తున్నారని, జ్యోతిబాపూలే తండ్రి గోవిందరావుకు కోపంవచ్చేలా చెప్పి వారిని ఇంటి నుండి గెంటివేయించడం జరిగింది. సమాజం కోసం సర్వస్వం త్యాగం చేయాలని నిశ్చయించుకొని లక్ష్యం కోసం కష్టాలకు భయపడకుండా భర్తతోపాటే నడిచి విద్యాభివృద్ధికోసం, ప్రజలందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసం సుఖసంతోషాలను త్యాగం చేశారు. సమాజంలో జరుగుతున్న దురాచారాలను, బాల్య వివాహాలను అరికట్టి, వితంతు వివాహాలను ప్రోత్సహించి స్త్రీలకు అండగా నిలిచారు. కాశీబాయి అనే బ్రాహ్మణ వితంతు గర్భిణీ మహిళ ఆత్మహత్య చేసుకోబోగా ఆమెను రక్షించి, వారి ఇంటిలోనే ప్రసవం పోసి పుట్టిన మగ బిడ్డను దత్తత తీసుకొని చదివించి డాక్టర్ను చేశారు. యశ్వంతరావు పేదవారికి ఉచితంగా వైద్యం అందించేవాడు. 1876-77లోమహారాష్ట్రలో భయంకరమైన కరవు వచ్చి తిండి గింజలన్నీ పూర్తి అయిపోయి అంతా ఆకలితో అలమటిస్తున్నటువంటి సందర్భంలో పూలే దంపతుల హృదయం ద్రవించి, అలాంటి విపత్కర పరిస్థితిలో సత్యశోధక్ సమాజ్ అనే సంస్థ ద్వారా అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేసి నిరాశ్రయులైన పిల్లలకు భోజనం ఏర్పాటుచేశారు. వీరిఉత్సాహం, ధైర్యం, పట్టుదల సహకార భావాన్ని చూసిన మిత్రులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. శారీరకంగా బలహీనులైనా మానసిక ధైర్యంతో ఉండి సమాజ సేవకు సావిత్రిబాయి పూలేని ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే 1890నవంబరు 28న తుదిశ్వాసవిడిచారు. అయినా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగిన సావిత్రిబాయి పూలే 1897 సంవత్సరంలో పూణె నగరాన్ని ప్లేగు మహమ్మారి చుట్టుముట్టినప్పుడు విలవిల్లాడుతున్న ప్రజానీకానికి నిరంతర సపర్యాలు చేసి ఆమె కూడా అదే వ్యాధికి గురై 1897 మార్చి 10వ తేదీన 66 సంవత్సరాల రెండు నెలల ఏడురోజుల వయసులో మరణించింది. దేశం కోసం పనిచేసిన వారు మరణించినా జీవించి ఉంటారని భగత్‌సింగ్ అన్నట్లు ఆమె జీవితం నిలువెత్తు నిదర్శనం. ఆకాలంలోనే విద్యద్వారానే అభివృద్ధి సాధ్యమని, మరి ముఖ్యంగా మహిళల విద్యఅవశ్యకమని భావించిన పూలే దంపతులు ఆ దిశగా కృషిచేయడం అద్వితీయం. నేటి పరిస్థితులు పరిశీలించినట్లయితే ప్రజాస్వామిక పాలక ప్రభుత్వాలు విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. సావిత్రిబాయిపూలే ఆశయాలను గాలికి వదిలేయడమే. మహనీయులను మరవకుండా, వారి ఆశయాలను కొనసాగించేలా ప్రజాస్వామిక వాదులు, బుద్ధిజీవులు, మేధావులు కృషి చేయాలి. ●

# భారత ప్రగతిలో మహిళల పాత్ర ఎంతో కీలకం: ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ, మార్చి 8:** భారత ప్రగతి అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు. తమ ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా నిరంతరం పనిచేస్తుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారిశక్తి విజయాలను మరోసారి స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత ప్రగతిలో మహిళల పాత్రను ఎప్పటికీ మరువలేమని అన్నారు. నవీనభారతావనికి నారీశక్తి ఎంతో కీలకమని అన్నారు. స్వాతంత్ర్య సముపార్జనలో అవిరళ కృషిచేసిన మహిళా మహనీయుల పేర్లను, వారి జీవిత ప్రయాణాలను ఈసందర్భంగా పేర్కొన్నారు. మన్‌కీ బాత్‌లోకూడా ఈ మహిళా మణుల జీవితగాధలను ప్రస్తావించిన అంశాన్ని ఆయన గుర్తుచేసారు.

## హోలీ వేడుకల్లో సందడి చేసిన యుఎస్ అత్యున్నత అధికారి

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఢిల్లీలోని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధికారిక నివాసంలో బుధవారం హోలీ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో కేంద్ర మంత్రులు జైశంకర్, కిరణ్ జిజుతో పాటు యుఎస్ అత్యున్నత అధికారి గినా రైమోండో పాల్గొన్నారు. ఆమె ముఖానికి రంగులు పులుముకుని, ఓ దండ ధరించి డ్రమ్ బీట్‌లకు లయబద్ధంగా స్టెప్‌లు వేసి సందడి చేశారు. ఆ వేడుకలో కృష్ణుడి వేషధారణలో ఒక కళాకారుడు అక్కడున్న ప్రేక్షకులను బాగా అలరించాడు. కాగా ఇండో యుఎస్ సిఇఒ ఫోరమ్‌లో పాల్గొనేందుకు యుఎస్ వాణిజ్య కార్యదర్శి రైమోండో న్యూఢిల్లీ వచ్చారు. ఆమె మార్చి 7 నుంచి 10 వరకు భారత్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆమె భారత్ యుఎస్‌ల మధ్య కొత్త వాణిజ్య, పెట్టుబడి అవకాశాలకు మార్గం సుగమం చేసేలా వివిధ రంగాల సహకారంపై చర్చిస్తారు. గతేడాది యుఎస్ ఇండియా సిఇఒ ఫోరమ్‌ను కేంద్ర మంత్రి పియూష్ గోయల్, ఎంఎస్ రైమోండో గత నవంబర్‌లోనే



ప్రారంభించారని యుఎస్ వాణిజ్య విభాగం పేర్కొంది.

## పాక్ మాటలకు స్పందించడం కూడా దండగే

### ఐక్యరాజ్యసమితి భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంభోజ్ విమర్శలు




**న్యూయార్క్, మార్చి8:** అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్యసమితిలో మహిళల భద్రతపై చర్చ సందర్భంగా కశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాది పాక్‌కు భారత్ గట్టి సమాధానమిచ్చింది. అలాంటి ద్వేషపూరిత, అసత్య ప్రచారాలకు ప్రతిస్పందించడం కూడా దండగే అని దుయ్యబట్టింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో మహిళ, శాంత, భద్రత అనే అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ మరోసారి జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఐక్యరాజ్యసమితికి భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ ఘాటుగా స్పందించారు. ఈ రోజు మనం ప్రపంచవ్యాప్తంగా మహిళలకు భద్రత, శాంతియుత పరిస్థితులను నెలకొల్పాలనే ముఖ్యమైన అంశంపై చర్చ జరుపుతున్నాం. ఈ చర్చ ఆవశ్యకతను మేం గుర్తించి దానికి పూర్తి గౌరవిస్తున్నాం. దానిపైనే మా దృష్టంతా. ఈ సమయంలో జమ్మూకశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధులు చేసిన పనికిమాలిన, నిరాధారమైన, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. అలాంటి ద్వేషపూరిత, అసత్య ప్రచారాలకు ప్రతిస్పందించడం కూడా దండగే అని ఆమె మండిపడ్డారు. కశ్మీర్ అంశాన్ని ఎత్తిచూపి అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను దోషిగా నిలబెట్టాలని పాక్ గతంలోనూ పలుమార్లు ప్రయత్నించి భంగపాటుకు గురైన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ పూర్తిగా భారత్‌లో అంతర్భాగమేనని, వాటిపై ఎవరూ జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని భారత్ ఇదివరకే దాయాదికి గట్టిగా చెప్పింది. పొరుగు దేశంతో తాము సాధారణ సంబంధాలనే కోరుకుంటున్నామని న్యూఢిల్లీ మరోసారి స్పష్టం చేసింది. అయితే ఆ బంధం కొనసాగాలంటే భీభత్సం, శత్రుత్వం లేని వాతావరణాన్ని సృష్టించాల్సిన బాధ్యత ఇస్లామాబాద్‌పైనే ఉందని నొక్కి చెప్పింది.

## బాద్‌షా మేకప్‌రూమ్‌లో నక్కిఉన్న ఆగంతకులు

**ముంబయి, మార్చి 8:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ ఇంట్లోకి చొరబడిన ఆగంతకులు పోలీసులనుంచి తప్పించుకోవడంకోసం బాద్‌షా మేకప్‌రూమ్‌లోనే ఎనిమిది గంటలపాటు నక్కి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గత వారంలో కొందరు గుర్తుతెలీని వ్యక్తులు షారూక్‌ఖాన్ ఇంట్లోకి చొరబడ్డారు. ఇద్దరు యువకులు పఠాన్ సాహిల్ సలీమ్‌ఖాన్, రామ్ సరాఫ్ కుష్వాహాలుగా పోలీసులు వీరిని గుర్తించారు. గుజరాత్‌లోని బారుచ్‌ప్రాంతంనుంచి వచ్చినవీరు పఠాన్ హీరోను కలిసేందుకు వచ్చారు. అయితే సెక్యూరిటీ గార్డులు వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. చొరబాటుకు యత్నించిన అభియోగాలకింద వీరిపై ఐపిసి కింద కేసులునమోదుచేసారు. షారూఖ్‌ఖాన్ భవనంలోని మూడో అంతస్తులో ఉన్న మేకప్‌రూమ్‌లో వీరు దాక్కున్నట్లు గుర్తించారు. ఇద్దరు నిందితులు కూడా ఖాన్‌ను కలిసేందుకు ఆయన నివాసం మన్నత్‌లోకి చొరబడ్డారు. ఆయన మేకప్‌రూమ్‌లోకి వెళ్లి ఖాన్ వస్తాడని ఎనిమిది గంటలపాటు వేచి ఉన్నారు. తెల్ల వారుఝామున మూడు గంటలకు ప్రవేశించిన వీరిని పోలీసులు మరుసటిరోజు ఉదయం పదిన్నర గంటలకు పట్టుకున్నారు. బంగ్లా మేనేజర్ కల్లీన్ డి సౌజా మాట్లాడుతూ ఇద్దరి చొరబాటుపై ఫిర్యాదుచేసారన్నారు.

## మనీష్ సిసోడియా హత్యకు కుట్ర: ఆప్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయి జ్యుడిసియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలుకు వెళ్లిన ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్య నేత మనీష్ సిసోడియా భద్రత విషయంలో ఆ పార్టీ నేతలు ఆందోళన వ్యకనతం చేస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన నేరస్తులను ఉంచే తీహార్ జైలుకు సిసోడియాను పంపించడంతో ఆయనభద్రత పట్ల ఆందోళన చెందుతున్నట్లు ఆప్ నేత సంజయ్‌సింగ్ పేర్కొన్నారు. మొదటి సారి ఖైదీని ఎవరినైనా అలాంటి నేరస్తుల మధ్య లోగడ ఉంచారా? అని ప్రశ్నించారు. విచారణలో ఖైదీని తీహార్‌జైలు ఒకటో సెల్‌కు పంపిచడం ఇదే మొదటిసారి అని ఆప్‌నేత సౌరభ్ భరద్వాజ్ అన్నారు. ఒకటో సెల్‌లో ప్రమాదకర నేరస్తుల మధ్య ఉంచినట్లు ఆరోపించారు. విచారణలో ఉన్న వ్యక్తిని సెల్ నంబర్‌లో ఒకటిలో ఉంచ లేదు. హత్యలకు పాల్పడినవారు అక్కడ ఉన్నారు. మనీష్ సిసోడియాకు విపాసన సెల్‌లో ఉంచాలని కోర్టు నుంచి ఆదేశాలున్నాయి. మేము రాజకీయ ప్రత్యర్థులం. కేంద్రం రాజకీయహత్యలకు పాల్పడుతుందా? అని సౌరభ్ పేర్కొన్నారు.

## ప్రపంచదేశాల్లో 68 కోట్లు దాటేసిన వైరస్ కేసులు 68.06 లక్షలకు చేరుకున్న మృతులు

జెనీవా, మార్చి 8: ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. బుధవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.09 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.06 లక్షలమంది చని పోయారు. మరో 40,518 మందిపరిస్థితి ఆందో ళనగా ఉంది. రికవరీలు 65.38 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.66 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.20 లక్షలమందిచనిపోయారు. మరో 6484 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.66 లక్షలమంది ఇప్పటికి మృత్యువుతోపోరాటంచేస్తు న్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.48 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 16.13 లక్షలమంది చనిపోయారు. మరో 7733 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.01కోట్లవరకూ నమోదుకాగా మరో 30.24 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తు న్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.46 కోట్లకుపైగా కేసులురాగా 15.37 లక్షలమంది చనిపోయారు. మరో 15,512 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.92 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవు తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.80 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,186 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.93 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదయి 2,58,603 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,62,747 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 26,221 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 1,39,703 మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

## భారత్‌లో అమెరికా రాయబారిగా గార్సెట్టి నియామకం సెనేట్ ఓటింగ్‌కు అధ్యక్షుడు బైడెన్ ప్రతిపాదన

**వాషింగ్టన్, మార్చి 8:** భారత్‌లో అమెరికా రాయబారిగా ఎరిక్ గార్సెట్టి నియామకానికి అమెరికా సెనేట్ ఆమోదం తెలపాల్సి ఉంది. అధ్యక్షుడు జోబైడెన్ లాస్ ఏంజెల్స్ మాజీ మేయర్ ఎరిక్ గార్సెట్టిని భారత రాయబారిగా నియమిస్తున్నట్లుప్రకటించారు. అయితే ఆయన నియామకాన్ని సెనేట్ ఆమోదించాలిసన ఉంది. అయితే 52 ఏళ్ల గార్సెట్టిపై లైంగిక అనైతిక ప్రవర్తన వంటివి ఉన్నాయి. మేయర్ కార్యాలయంలోని సిబ్బందిపట్ల అనుచితంగా వ్యవహరించేవారన్న ఆరోపనలున్నాయి. భారత్‌లో గడచిన రెండేళ్లుగా అమెరికా రాయబారి పదవి ఖాళీగానే ఉంది. బైడెన్ యంత్రాంగం గత ఏడాది ఎలిజబెత్ జోన్స్‌ను ఛార్జిడి అఫైర్స్‌గా తాత్కాలికంగా నియామకంచేసారు. గార్సెట్టిని జోబైడెన్ గత 2021 జులైలోనే నియమించారు. అయితే ఆయన నియామకాన్ని సెనేట్ ఓటింగ్‌కెఉ తెచ్చారు. అధికార డెమొక్రాట్లు ఆయనకు సానుకూలంగా మెజార్టీ సభ్యులు రాలేదు. రిపబ్లికన్లు, మరికొందరు గార్సెట్టిపార్టీ ప్రతినిధులు ఆతని నామినేషన్‌ను తిరస్కరించారు. ప్రత్యేకించి లాస్‌ఏంజెల్స్ మేయర్ కార్యాలయ సిబ్బందిపై లైంగిక హింసకు పాల్పడిన ఆరోపణలే ఆయనకు అడ్డంకిగా మారాయి. ఆయనపై ఉన్న అనిశ్చితి తొలగిపోయినా కాంగ్రెస్‌ప్రతినిదుల సభ ఆమోఎదం పొందలేదు. బైడెన్ మరోసారి గార్సెట్టిని ఈ జనవరిలో ప్రతిపాదించారు. సెనేట్ విదేశీ వ్యవహారాలకమిటీ ఓటింగ్ విధిగా పూర్తిచేయాల్సి ఉంది. ఇప్పటివరకూ ఓటింగ్ వాయిదాపడుతూ వచ్చింది. రిపబ్లికన్ సెనేటర్ చుక్ గ్రాస్లీ గార్సెట్టి నామినేషన్ స్తంభింపచేయడంలో కీలకంగా వ్యవహరించారు. సెనేట్‌సభ్యులు ఆతనికి వ్యతిరేకంగా ఓటువేయాలని కోరారు. మేయర్‌గా ఉన్న కాలంలో ఉన్న ఆరోపణలపై గార్సెట్టి ఉద్దేశ్యపూర్వకంగా తప్పించుకున్నారని ఆయన ఆరోపించారు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 326 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,88,693

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చ్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 326 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,88,693కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,54,842 మంది కోలుకోగా 3076 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,775కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,985కి చేరగా,79,89,207 మంది వరకు కోలుకున్నారు.

# త్రిపుర సిఎంగా రెండోసారి మాణిక్‌సాహా ప్రమాణస్వీకారం



### కేబినెట్‌లోకి తొమ్మిది మంది మంత్రులు

**అగర్తలా, మార్చి 8:** ఈశాన్యంలోని అత్యంత సున్నిత సరిహద్దు కలిగిన రాష్ట్రం త్రిపురలో రెండోసారి ముఖ్యమంత్రిగా మాణిక్‌సాహా బుధవారం ప్రమాణస్వీకారంచేసారు. 70 ఏళ్ల సాహాతోపాటు ఎనిమిది మంది మంత్రులు కూడాప్రమాణం చేసారు. వారిలో రతన్‌లాల్‌నాథ్; పరంజిత్ సింఘరాయ్, శాంతన చక్మా, బికాస్ దెబ్‌బర్మ, శుక్లాచరణ్ నోవాటియాలు ప్రమాణ స్వీకారంచేసినవారిలో ఉన్నారు. రాష్ట్ర గవర్నర్ సత్యదేవ్ నారాయణ్ ఆర్య వీరందరిచేత ప్రమాణంచేయించారు. ప్రధాని నరేంద్రమోడీ హోంమంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా, మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్‌సింగ్‌లు కూడా మాణిక్‌సాహా ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. ఎనిమిది మంది మంత్రులు బిజెపినుంచి కాగా మిత్రపక్షం ఐపిఎఫ్‌టినుంచి కూడా ఒకరికి స్థానం కల్పించారు. వారే నోవాటియా. తొమ్మిది మంది మంత్రుల కేబినెట్‌లో నలుగురు కొత్తవారుకాగా ఐదుగురు మంత్రులు అంతకుముందు కేబినెట్‌లో పనిచేసినవారే. భగబాన్‌దాస్, మనోజ్‌కాంతిదేబ్; రామ్‌ప్రసాద్‌పాల్, రామాదా జమాతియాలు గత ప్రభుత్వంలో పనిచేసారు. ఇపుడు వీరందరినీ కొత్తకేబినెట్‌లో స్థానం కల్పించలేదు. ముగ్గురు గిరిజన ప్రాంతాల ఎమ్మెల్యేలకు కేబినెట్‌లో బెర్తులు లభించాయి. కేంద్రమంత్రి ప్రతిమా భౌమిక్ ఈ ఎన్నికల్లో ధన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు. అయితే ఆమె మాత్రంప్రమాణంచేయలేదు. మరో మూడు మంత్రుల స్థానాలు కూడా భర్తీచేయాల్సి ఉరంది. వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బాయ్‌కాట్‌చేసాయి. ఎన్నికలనంతర హింసపై వారు నిరసన తెలిపారు. పిసిసి అధ్యక్షుడు బిరజిత్ సిన్హా మాట్లాడుతూ మాణిక్‌సాహా ప్రమాణస్వీకారం బాయ్‌కాట్‌చేస్తున్నట్లు ప్రకటించారు. తిప్రా మోతానుంచి ఎన్నికయిన 13 మంది ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు. అయితే పార్టీ సుప్రీమో ప్రద్యోత్‌కిశోర్ మాణిక్య దేబ్‌బర్మ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతూ టిప్రా ఎప్పటికీ వేచిచూసే ధోరణికి అంగీకరించదని పేర్కొన్నారు. మా రాజ్యాంగపరమైన సమస్య పరిష్కారానికి కేంద్రంతో సంప్రదింపులు కోరుతున్నామని, 14 లక్షల మందిటిప్రా ప్రజల భవిష్యత్తును కోరుతున్నట్లు తెలిపారు.

త్రిపురలోని అసెంబీన లెన్నికల్లో బిజెపి 32 స్థానాలు గెలుచుకోగా మిత్రపక్షం ఐపిఎఫ్‌టి ఒకస్థానం దక్కించుకుంది. గతంలో 2022లో కూడా మాణిక్‌సాహా ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆనాటి సిఎం బిప్లబ్‌కుమార్‌దేవ్‌ను మార్చి ఆయనస్థానంలో సాహాను నియమించారు. త్రిపురలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నందున బిప్లబ్‌దేబ్ ప్రభావం తగ్గుతున్నందున బిజెపి వెంటనే ఆతడిని మార్చి సాహాను నియమించింది.

## అతివ ఆలోచన.. సంపన్న దేశాన్ని సృష్టించగలదు

**న్యూఢిల్లీ, మార్చి 8:** మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నప్పటికీ, లింగ సమానత్వం కోసం ఇంకా కృషి చేయాల్సిన అవసరముందని భారత ప్రథమ మహిళ ద్రౌపదీ ముర్ము అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె దేశ మహిళలకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఆడపిల్లలు ఇంటికే కాదు, యావత్ దేఆనికి గర్వకారణమని తెలిపారు. అటు ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహా పలువురు రాజకీయ ప్రముఖులు కూడా సామాజిక మాధ్యమాల వేదికగా నారీశక్తిని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. నేడు మహిళలు అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. మునుపెన్నడూ లేని రికార్డులు సాధిస్తున్నారు. నాయకత్వ స్థానాల్లోనూ ప్రతిభ చాటుతున్నారు. వారి ఆలోచనలు, విలువలు, సంతోషకరమైన కుటుంబాన్ని, ఆదర్శవంతమైన సమాజాన్ని, సంపన్న దేశాన్ని తయారుచేయగలవు. లింగ సమానత్వం, మహిళా సాధికారత సాధించడానికి మనం ఇంకా కృషి చేయాల్సిన అవసరముంది. నాణ్యమైన విద్య ద్వారా మన ఆడ బిడ్డలను మరింత శక్తిమంతం చేసేందుకు దేశం కట్టుబడి ఉంది. మన ఆడపిల్లలు మన కుటుంబాలకు కాదు, యావత్ దేశానికే గర్వకారనం. అతివల భవిష్యత్తు మరింత సంతోషకరంగా ఉండాలని, వారు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నా అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. దేశ నారీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మన జీవితంలో అతివల సహకారాన్ని గుర్తించడానికి ఇది ఒక సందర్భం. మహిళా సాధికారతతోనే సమాజ సాధికారత. మెరుగైన ప్రపంచ నిర్మాణం కోసం మన సోదరీమణులు, కుమార్తెలకు అండగా నిలబడాలనే సంకల్పంతో ముందుకెళ్దాం అని ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన నారీ శక్తి సాధించిన విజయాలకు అభినందనలు. దేశ పురోభివృద్ధిలో మహిళల పాత్రకు మేం ఎంతో గర్విస్తున్నాం. మహిళా సాధికారత కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. నారీ శక్తికి యావత్ భారతం గర్విస్తోంది. దేశ నిర్మాణంలో వారి త్యాగాలు అనంతరం. వారి ధైర్యం, సాహసం, దృఢ సంకల్పం మనలో ఎంతో స్ఫూర్తి నింపుతుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ సెల్యూట్ అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.




## ముంబయి తీరంలో నేవీ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

**ముంబయి, మార్చి 8:** భారత నౌకాదళానికి చెందిన తేలికపాటి హెలికాప్టర్ రోజువారి విధినిర్వహణలో ఉండగానే ఆకస్మికంగా విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో అత్యవసర ల్యాండింగ్ అయింది. అయితే హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ముగ్గురు నావికాదళ సిబ్బంది పైలట్లకు ఎలాంటిప్రమాదం లేదు. వెనువెంటనే నావికాదళం పెట్రోలింగ్ విమానం వారిని సురక్షితంగా బయటకి తరలించింది. వెంటనే విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో అల్లంత ఎత్తున ప్రయాణించే హెలికాప్టర్ వెంటనే దూసుకుంటూ సముద్రజలాల్లోకి వచ్చేసింది. జలాలపైనే తేలియాడేవిధంగా పైలట్ ప్రయత్నిస్తున్న తరుణంలో నౌకాదళం రక్షక వాహనం అక్కడికి చేరుకుని అందరినీ రక్షించింది. ఐఎన్‌ఎస్ శిక్రాలో నేవీ హెలికాప్టర్‌లోనే వారిని వైద్యపరీక్షలకు తరలించినట్లు తెలిపారు. ముగ్గురు ప్రస్తుతం ఎలాంటి హాని లేకుండా సురక్షితంగా ఉన్నారన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తునకు కూడా నౌకాదళం అధికారులు ఆదేశించారు. ముంబయి కోస్తా తీరప్రాంతంలో తరచూ నావికాదళం హెలికాప్టర్లు తనిఖీలకు గస్తీలు తిరుగుతుంటాయి. అదేపనిలో ఈ హెలికాప్టర్ చక్కర్లు కొడుతున్న సమయంలోనే విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. పైలట్ నేర్పుతో కొంతమేర ప్రమాదంనుంచి బయటపడినట్లు నావికాదళంప్రకటన విడుదలచేసింది.

## మహిళాహక్కుల అణిచివేతలో ప్రపంచంలో అధ్వాన్నదేశం అఫ్ఘానిస్థాన్

### ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిషన్ నివేదిక



**ఐక్యరాజ్యసమితి,మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచదేశాల్లో మహిళల హక్కులనను హరించివేస్తున్న దేశాలపై ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగందృష్టిపెట్టింది. ప్రపంచ వ్యాప్తంగా మహిళా సంరక్షణలో అత్యంత అధ్వాన్నమైన దేశంగా ఆఫ్ఘనిస్తాన్‌ను పేర్కొంది. తాలిబన్లు పాలన చేపట్టిన తర్వాత మహిళలపై విధించిన ఆంక్షలు, ఉన్నతవిద్యపై నిషేధం, బురఖా ధారణ వంటివి అమలుచేస్తోంది. అంతేకాకుండా మహిళలు ఇల్లు విడిచి బయటకు రాకూడదన్న ఆంక్షలు కూడా అక్కడ ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి ఆఫ్ఘనిస్తాన్‌మిషన్ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక ప్రకటన విడుదలచేస్తూ ఆఫ్ఘన్‌లోని తాలిబన్ పాలకులు ఇప్పటికీ ఏకపక్ష విధానంతో మహిళలను చూస్తున్నారని, వారిని ఇంటికేపరిమితంచేస్తున్నారని వెల్లడించింది. మహిళా హక్కులపరంగాచూస్తే తాలిబన్ల పాలనలోని ఆఫ్ఘనిస్తాన్ ప్రపంచంలోనే అధ్వాన్నదేశంగా నిలుస్తోందని స్పష్టంచేసింది. ప్రజాబాహుళ్యంలోకి ఆఫ్ఘన్ మహిళలు, యువతులను రానీయడంలేదని, యుఎన్ మిషన్ ప్రతినిది రోజా ఒతున్‌బయేవా పేర్కొన్నారు. 2021 ఆగస్టులో పాలన పగ్గాలుచేపట్టినప్పటినుంచి ఆఫ్ఘన్‌లోని కొత్త నాయకులు బాలికలు, మహిళలకు ఉన్నతవిద్యను నిషేధించారు. జాతీయ, అంతర్జాతీయ ప్రభుత్వ,ప్రైవేటు సంస్థల్లో పనిచేయడాన్ని నిషేధించారు. తలనుంచి కిందిభాగంవరకూ కప్పుకునే తిరగాలని ఆదేశించారు. ఇళ్లనుంచి బయటకు రాకూడదని, ప్రభుత్వ నిర్ణయాల్లోకూడా వీరి పాత్ర ఉండకూడదని ఆంక్షలు విధించింది. అంతర్జాతీయ కార్మికసంస్థ గణాంకాలప్రకారం ఆఫ్ఘనిస్తాన్‌లో మహిళల ఉపాధి 25శాతం తగ్గింది. తాలిబన్లు తమ ఆంక్షలను సమర్థించుకుంటున్నారు. మహిళలకు ఒక డ్రెస్‌కోడ్ అవసరమని, ఇంజనలరింగ్, వ్యవసాయం చదివేవారికి కూడా ఈ డ్రెస్‌కోడ్ వర్తిస్తుందన్నారు. అయితే ఈ ఆంక్షలు తాత్కాలికమేనని చెపుతున్నారు. అయితే ఈ ఆంక్షలకారణంగా ఆఫ్ఘన్‌లో అనేకమంది మహిళలు యువతులు ఆత్మహత్యల పాలవుతున్నారు.

బాలికా వివాహాలు, నిర్ణీత వయసుకుముందే గర్భధారణ వంటివి కొనసాగుతున్నాయి. పేదరికం తాండవిస్తున్నది. గృహహింస, లైంగిక హింస మహిళలపై పెచ్చుమీరిందని సమితి మానవహక్కుల మిషన్ అభిప్రాయపడింది. తాలిబన్ పాలకులపై అమెరికా వీసా ఆంక్షలను కూడా ప్రకటించింది.

## గ్యాస్ పైపులైన్‌ను ఉక్రెయిన్ మద్దతుదారులే పేల్చివేసి ఉండొచ్చు: అమెరికా



**వాషింగ్టన్, మార్చి 8:** జర్మనీ సహా ఇతర ఐరోపా దేశాలకు గ్యాస్ సరఫరా చేసే నార్డ్‌స్ట్రీమ్ పైపులైన్ పేల్చివేతపై అమెరికా సరికొత్త వాదనను తెరపైకి తెచ్చింది. తమకు వచ్చిన ఇంటెలిజెన్స్ ఆధారంగా ఉక్రెయిన్ అనుకూల గ్రూపు ఈ పని చేసి ఉండొచ్చని పేర్కొంది. అమెరికా దర్యాప్తు బృందాలు సంపాదించిన సరికొత్త ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపింది. ఈ దాడిలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ లేదా ఆయన సహాయకుల హస్తం లేదని వెల్లడించింది. రష్యా నుంచి పశ్చిమ ఐరోపాలోని దేశాలకు అనుసంధానిస్తూ నిర్మించిన నార్డ్‌స్ట్రీమ్ గ్యాస్ పైపులైన్‌పై దాడి జరిగింది. దీనికి ఓ దేశం బాధ్యత తీసుకోలేదు. ఉక్రెయిన్ గత కొన్నేళ్లుగా ఈ గ్యాస్ పైపులైన్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ వస్తోంది. ఈనేపథ్యంలో కీవ్ హస్తం ఉండొచ్చన్న అనుమానాలు వెల్లడైనా, ఆ తర్వాత ప్రభుత్వం, సైన్యం తమకు సంబంధం లేదని వెల్లడించాయి. ఆ తర్వాత ఏకంగా అమెరికా ప్రత్యేక దళాలే ఈ గ్యాస్ పైపులైన్‌ను పేల్చివేశాయని, తద్వారా ఐరోపా రష్యాపై ఆధారపడే పరిస్థితి నుంచి దూరం చేసిందని ప్రముఖ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ సిమౌర్ హెర్ష్ కొన్నాళ్ల కిందట ఓ కథనం విడుదల చేశారు. దీనికి అప్పట్లో అమెరికా ఖండించింది. తాజాగా అమెరికా సరికొత్త ఇంటెలిజెన్స్ రిపోర్టులో పుతిన్ వ్యతిరేకులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు వెల్లడించారు. కానీ, వారెవరనే విషయాన్ని పేర్కొనలేదు. తమ వద్ద ఉన్నది ఎటువంటి ఇంటెలిజెన్స్ సమాచారమో వివరించేందుకు అమెరికా నిరాకరించింది. ఉక్రెయిన్‌తో సంబంధం ఉన్న పరోక్ష దళాలు దీనిలో పాల్గొన్నాయని మాత్రం వెల్లడిస్తోంది. వాస్తవానికి ఈ గ్యాస్ పైపులైన్‌పై దాడి జరిగిన సమయంలో తొలుత రష్యానే ఈ పనిచేసి ఉంటుందని అమెరికా సహా పలు దేశాలు అనుమానాలు వ్యక్తం చేశాయి. కానీ తాజాగా రష్యా ప్రభుత్వానికి ఈ దాడితో సంబంధం ఉందనడానికి ఎటువంటి ఆధారాలు లభించలేదని అమెరికా అధికారులు వెల్లడించారు. మరోవైపు అమెరికా లేదా బ్రిటన్ జాతీయులకు ఈ దాడితో ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. మాకు ఎలాంటి సంబంధం లేదు: ఉక్రెయిన్ నార్డ్‌స్ట్రీమ్ పైపులైన్ పేల్చివేతలో తమ అనుకూల గ్రూపు హస్తం ఉందని అమెరికా మీడియాలో విడుదలైన నివేదికలపై ఉక్రెయిన్ స్పందించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడి సలహాదారు దీనిపై స్పందిస్తూ మా ప్రభుత్వంపై వచ్చే కుట్ర కోణాలను తెలుసుకోవడాన్ని ఎంజాయ్ చేస్తాను.

# బిఆర్ఎస్ ప్రభుత్వానికి విఆర్ఎస్ తప్పదు


మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి

## కేంద్రంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి

**ములుగు, మార్చి 9, ప్రభాతవార్త:** కొండపోచమ్మ సాగర్ నిర్వాతుల సమస్యలను తక్షణమే పరి ష్కరించకపోతే భూనిర్వాసితుల వెంట ఇక్కడే ఉండి ప్రభుత్వంపై ఉద్యమం చేస్తానని కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేణుకాచౌదరి తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం సిద్దిపేట జిల్లా ములుగు మండల పరిధిలోని తునికిబొల్లారంలో కొండపోచమ్మసాగర్ భూనిర్వాసితుల మామిడ్యాల, బహిలంపూర్, తానేదార్‌పల్లి ఆర్అండ్ఆర్ కాలనీని ఆమె సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలు అడిగి తెలుసు కొని నిర్వాసితులకు ఇచ్చిన ఇళ్లను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు.
అనంతరం ఆమె మాట్లాడుతూ కేవలం ఫాంహౌజ్ వాస్తు కోసమే సిఎం కెసిఆర్ కొండపోచమ్మ సాగర్ నిర్మాణం చేసి పచ్చని పంటపొలాలను, నిండు కుటుంబాలను రోడ్డున పడేసి రైతుల పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ పేరుకే ముఖ్యమంత్రి సభలలో సొల్లు కబుర్లు చెప్పడం మానుకోవాలని అన్నారు. నీ సొంత నియోజకవర్గంలో ప్రజలు పడుతున్న కష్టాలను విడియోలు తీసుకొని వెళ్తున్న కేంద్రంలో చూపిస్తా, నీ రాష్ట్రాన్ని నువ్వు చక్కదిద్దుకునే తెలివి లేదు కానీ దేశాన్ని చక్కదిద్దుతానని వెళ్తున్నావ్ కెసిఆర్ ఎప్పుడైతే టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్ పార్టీగా మార్చావో అప్పుడే మీ తండ్రి, కొడుకు, కూతురు, అల్లునికి ప్రజలు విఆర్ఎస్ ఇచ్చేశారు అని ఆమె అన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌ను ఫోన్‌చేసి వారంలోగా నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రజల పక్షాన ఇక్కడే ఉండి పోరాటం చేస్తానని ఆమె తెలిపారు.
వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జశ్వంత్‌రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంసెట్-2023కి 39,526 మంది దరఖాస్తు

### ఏప్రిల్ 10 వరకు స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్-2023 దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నెల 3 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఎంసెట్-2023కి 39,526 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేశారు. అయితే ఇప్పటి వరకు 40,707 మంది ఫీజును చెల్లించినట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ తెలిపారు. గురువారం ఒక్క రోజు 5892 మంది ఫీజు చెల్లించగా.. వారిలో 5642 మంది దరఖాస్తులను అప్‌లోడ్ చేశారు. ఎంసెట్ దరఖాస్తులను ఈ నెల 3 నుంచి ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్న విషయం తెలిసిందే. ఇంజనీరింగ్ పరీక్షలను మే 7 నుంచి 9 వరకు రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదిల్లో నిర్వహించనున్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లను గ్రామీణ వైద్యులుగా గుర్తించాలి

### సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేఖ

**హైదరాబాద్ మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లను గ్రామీణ వైద్యులుగా గుర్తించి ఐడి కార్డులను ఇవ్వాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు కమ్యునిటీ పారామెడిక్స్ ట్రైనింగ్ గవర్నమెంట్ హాస్పిటల్స్ ట్రైనింగ్ ఇప్పించారన్నారు. కొన్ని కారణాల వల్ల ఉద్యమం నడుస్తున్న తరుణంలో ఐడి కార్డులు ఇవ్వలేకపోయిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు గుర్తింపు కార్డు, సర్టిఫికెట్ ఇవ్వలేదన్నారు. అయితే టిఎస్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సర్టిఫికెట్ ఇస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం హామి ఇచ్చిందన్నారు. కానీ ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఆర్ఎంపి, పిఎంపిలకు అవసరమైతే మరోసారి ట్రైనింగ్ ఇచ్చి, ఐడికార్డులు, సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. గ్రామాలలో వీరి సేవలు అవసరం అన్నారు. అత్యవసరమైన వారికి తాత్కాలికంగా చికిత్స చేస్తారన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకుని వచ్చానని, దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. అయితే మరోసారి ప్రభుత్వానికి గుర్తు చేయడానికి తాను లేఖ రాస్తున్నానన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లకు తగిన గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిఎం కెసిఆర్‌ను, మంత్రి హరీష్‌రావును కోరుతున్నానన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హారగోపాల్

## ఛత్తీస్‌గఢ్‌లో డ్రోన్ బాంబుదాడులను తక్షణమే నిలిపివేయాలి

### పౌర హక్కుల సంఘం డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 9, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ ప్రాంతంలో గత మూడేళ్లగా కొనసాగుతున్న డ్రోన్ బాంబ్ దాడులను నిలిపివేయాలని, 2023లో డ్రోన్‌లతోపాటు యుద్ధ హెలికాప్టర్లతో దాడి చేయడాన్ని జెనివా ఒప్పందం ఉల్లంఘనగానే భావిస్తూ ప్రభుత్వం యుద్ధ దాడులను అపాలని పౌర హక్కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ జి.హారగోపాల్, తెలంగాణ పౌర హక్కుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్; ఎన్.నారాయణరావు తదితరులు మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌లో ఇప్పటికే వందకు పైగా ఉన్న సెక్యూరిటి క్యాంప్‌లను తక్షణమే ఎత్తివేయాలని, సిలింగేర్ ప్రాంతంలో 500 రోజులకు పైబడి శాంతియుతంగా సిలింగేర్ సెక్యూరిటి క్యాంప్‌లకు వ్యతిరేకంగా ఆదివాసీలు చేస్తున్న ఆందోళనకు పరిష్కారంగా వెంటనే సిలింగేర్ క్యాంప్‌ను కూడా ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. జనవరి 11న ఛత్తీస్‌గఢ్‌లోని ఆదివాసీలపై జరిగిన ఏరియల్ బాంబ్‌పై నిజ నిర్ధారణ నివేదికను వారు విడుదల చేశారు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న నిర్బంధకాండను తక్షణమే ఆపాలని, ఆదివాసీలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఆదివాసీలతో శాంతి చర్చలు జరగాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల కాళ్ళ కింద ఉన్న ఖనిజ సంపదను దోపిడీ చేసేందుకే ప్రభుత్వాలు ఆదివాసీలపై దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ప్రొఫెసర్ గుంటి రవి, విష్ణు, మాదవకుమారస్వామి, జాబాలి తదితరులు పాల్గొన్నారు.

### కేంద్రం చేతితో ఇడి కీలుబొమ్మయితే..

## మీ సర్కారు చేతిలో పోలీసు శాఖ మాటేమిటి?

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్ మార్చి 9, ప్రభాతవార్త:** కేంద్రం చేతిలో ఇడి కీలుబొమ్మ అయితే మీ సర్కారు చేతిలో పోలీసు శాఖ కీలుబొమ్మ కాదా? అంటూ వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. దొంగలు ఎవర్రా అంటే భుజాలు తడుము కుంటున్నట్లు ఉన్న చిన్నదొర ప్రెస్‌మీట్ అన్నారు. ఏ తప్పు చేయకుంటే ఇడి, బోడిలకు భయమెందుకన్నారు. వాస్తవాలు బయటకు చెప్పే మీడియాపై చిన్నదొరకు ఎందుకు అంత అస హనం అన్నారు. సొంత మీడియాను జనం నమ్మడం లేదనా? నీ చెల్లి నిర్దోషి అయితే మొత్తం లిక్కర్ దందాలో ఏం జరిగిందో చెప్పాలన్నారు. మీ సర్కారు పతనం పెండింగ్.. కెసిఆర్‌కు కూడా జైలు ఖాయం అన్నారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో

## కాంగ్రెస్ అభ్యర్థి హార్షవర్ధన్‌రెడ్డిని గెలపించండి

### ఉపాధ్యాయ ఓటర్లకు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్ మార్చి 9, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి హార్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉపాధ్యాయ ఓటర్లను కోరారు. ఈమేరకు ఉపాధ్యాయ ఓటర్లకు బహిరంగ లేఖ రాసారు. గత తొమ్మిది సంవత్సరాలుగా పాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతునా్రని, జీతాలు, డిఏలు, పెన్షన్ల విషయంలో అన్యాయం జరుగుతుందని, ముఖ్య మంత్రి కలిసే పరిస్థితి లేదన్నారు. ఆత్మగౌరవాన్ని కించ పరిచే విధంగా ఉపాధ్యాయుల పట్ల ప్రవర్తిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌లలో పాత పెన్షన్న విధానం కొనసాగుతుందన్నారు. ఇక్కడ ఆ దిశగా అడుగులు వేసేందుకు కెసిఆర్ చర్యలు తీసుకోవడం లేదన్నారు. మీరు గెలిపించిన ఎమ్మెల్సీలు కెసిఆర్ వద్ద తమ సొంత పనులకు ప్రాధాన్యత ఇస్తూ ఉపాధ్యాయ సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. హార్షవర్ధన్‌రెడ్డి నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేస్తున్నారన్నారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణమద్దతు ఇస్తుందన్నారు. 13వ తేదిన జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హార్షవర్ధన్‌రెడ్డికి ఓటు వేయాలన్నారు. తాను గత నెల 6వ తేది నుంచి పాదయాత్రలో ఉన్నానని, అందుకే నేరుగా కలవలేకపోతున్నారనన్నారు. సమజానికి విజ్ఞత నేర్పే మీరు ఈ సారి విజ్ఞతతో కూడిన తీర్పు ఇస్తారని, హార్షవర్ధన్‌రెడ్డిని గెలిపిస్తారని ఆశిస్తున్నట్లు బహిరంగ లేఖలో పేర్కొన్నారు.

## టిఎస్ కాస్ట్, బాసర ఆర్జీయుకెటి మధ్య అవగాహన ఒప్పందం



### మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో ఎంఒయుపై సంతకం

### పరిశోధన, శాస్త్ర, సాంకేతిక అభివృద్ధికి, నూతన ఆవిష్కరణకు ఉపయోగం

**హైదరాబాద్ మార్చి 9, ప్రభాతవార్త:** విద్యా రంగంలో శాస్త్ర, సాంకేతికతను ఉపయోగించు కోవడం ద్వారా భోధన, పరిశోధన అవకాశాలను మరింత అన్వేషించేందుకు టిఎస్ కాస్ట్- బాసర ఆర్జీయుకేటీ మధ్య అవగాహన ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. గురువారం అరణ్యభవన్‌లో టిఎస్ కాస్ట్(తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ)- బాసర ఆర్జీయూకేటి మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆర్జీయుకేటి వైఎస్ ఛాన్సలర్ ప్రొ.వెంకటరమణ సమక్షంలో ఒప్పంద పత్రంపై టిఎస్ కాస్ట్ మెంబర్ ఎం.నగేష్, ఆర్జీయూకేటి డైరెక్టర్ సతీష్‌కుమార్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వల్ల రెండు సంస్థల ఉమ్మడి ఆసక్తి ఉన్న రంగాలైన పరిశోధన, శాస్త్ర, సాంకేతిక అభివృద్ధికి, నూతన ఆవిష్కరణలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రయోగశాల నుంచి సాంకేతికతలను జోడిస్తూ ఉమ్మడి రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను నిర్వహించడమే కాకుండా సెమినార్లు, సమావేశాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించేందుకు టిఎస్ కాస్ట్ ద్వారా ఆర్జీయుకేటి, యుజి, పీజీ విద్యార్థులకు మార్గనిర్దేశనం చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. శాస్త్ర, సాంకేతికతను ఉపయోగించుకోవడం, విద్యార్థుల్లో వీటి పట్ల మరింత ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అవగాహన ఒప్పందంతో పరిశోధన కార్యకలాపాలు మెరుగుపడతాయన్నారు. విద్యార్థులకు, అధ్యాపకులకు నూతన ఆవిష్కరణలకు ఎంతో ఉపయోగపడుతుందని వెల్లడించారు.
ముఖ్యమంత్రి కెసిఆర్ దిశ్శానిర్దేశనంలో ఐటి శాఖ మంత్రి కెటిఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో బాసర ఆర్జీయుకేటిలో మౌలిక వసతులు ఎంతో మెరుగుపడ్డా యన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు అభ్యసిస్తునా్రన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తుంటటంతో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ పాటు అవుట్ క్యాంపస్‌లో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. ఆర్జీయూకేటి సహకారంతో నిర్మల్ జిల్లాను ఐటి, ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. అదేవిధంగా ఆర్జీయుకేటి వైస్ ఛాన్సరల్ ప్రొ.వి.వెంకటరమణ, డైరెక్టర్ సతీష్‌కుమార్ పనితీరు బాగుందన్నారు. అనంతరం విసి వెంకటరమణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ఆవిష్కరణలను ప్రొత్సహించడం, అంకుర సంస్థల ఏర్పాటుకు ఆర్జీయుకేటి కృషి చేస్తుందన్నారు. దీంతో భాగంగానే నిర్మల్ జిల్లాలో ఆర్జీయుకేటికి అనుబంధంగా నిర్మల్ ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తునామన్నారు. నిజామాబాద్‌తో పాటు నిర్మల్ జిల్లాలో కూడా డిజైన్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకు తమ వంత కృషి చేస్తామన్నారు.

## మెస్‌ఛార్జీలు 50 శాతానికి పెంచండి

- బిసి హాస్టళ్లు, గురుకులాలకు సొంతభవనాలు నిర్మించండి
- మంత్రి గంగుల కమలాకర్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్‌ఛార్జీలను 50శాతానికి పెంచాలని అదనంగా 119 బిసి గురుకుల పాఠశాలలు ప్రారంభించి స్వంతభవనాలు నిర్మించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను కోరారు. ఈమేరకు గురువారం తమ ప్రతినిధి బృందంతో మంత్రినికి కలిసి వివిధ అంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు.కృష్ణయ్య మాట్లాడుతూ గత ఆరేళ్లుగా ప్రభుత్వం ఎలాంటి మెస్ ఛార్జీలు పెంచలేదని అయితే నిత్యావసర ధరలు మాత్రం అప్పటికి ఇప్పుడు నాలు గింతల రెట్లు పెరిగాయన్నారు. 2017లో కిలో కందిపప్పు 60 ఉంటే నేడు 160 రూపాయలకు పెరిగిందని ..అలాగే కిలో మంచినూనె అప్పుడు 55ఉంటే ఇప్పుడు 180వరకు పలుకుతుంద న్నారు. గ్యాస్‌ధర 400ఉంటే ఇప్పుడు 1200లకు పెరిగిందన్నారు. ఇలా నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడం వల్ల మంత్రి వర్గ ఉపసంఘం చేసిన 25శాతం సరిపోదన్నారు. సిఎం కెసిఆర్‌తో మాట్లాడి మెస్‌ఛార్జీలను 50శాతానికి పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరినట్లు పేర్కొన్నారు.అలాగే కాలేజీ కోర్సులు చదివే విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయాలని అలాగే బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు వెంటనే మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, రాజ్‌కుమార్, వేముల రామ కృష్ణ, వెంకట్ యాదవ్, నందగోపాల్, నిఖిల్, నిమ్మల వీరన్న ఉన్నారు.


మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## కలుషిత ఆహారంతో విద్యార్థినులకు అస్వస్థత

**మహబూబాబాద్, మార్చి 9, ప్రభాత వార్త:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో గురువారం కలుషిత ఆహారాన్ని తినడం వల్ల 20మంది విద్యార్థినులు తీవ్రఅస్వస్థతకు లోనయ్యారు. విషయాన్ని బయటకు పొక్కకుండా యాజమాన్యం రెండు కార్లలో స్థానిక ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చి చికిత్స అందించారు. మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత ఏరియా ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించి వైద్యులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారించి బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఆసుపత్రికి చేరుకొని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి వారికి ధైర్యాన్ని అందించారు. కలుషిత నీరు లేదా ఆహారాన్ని తీసుకోవడం వల్లే ఇలా జరిగి ఉండొచ్చని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూస్తామన్నారు. ఏది ఏమైనా విద్యార్థులు ఆసుపత్రిపాలు కావడం బాధాకరం అని, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నాయకులు ఎండి ఫరీద్, గద్దె రవి, నాయిని రంజిత్, సుదగాని మురళి, గుండా రాజశేఖర్, గూదె వీరన్న, మంగళంపల్లి రాజ్‌కుమార్, మందుల రఘు, శరత్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు వెంట జెర్రిపోతుల వెంకన్న, కన్నా, అశోక్ తదితరులు ఉన్నారు.


విద్యార్థులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## 15 నుంచి పిఇసెట్-2023 దరఖాస్తుల స్వీకరణ

### 13న నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(పీఈసెట్)-2023కి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 15 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 13న జారీ చేయనున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. పీఈసెట్-2023 షెడ్యూల్‌ను గురువారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, శాతవాహన వర్సిటీ వీసీ మల్లేషం, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, పాలమూరు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్, పీఈసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పీఈసెట్-2023 నోటిఫికేషన్‌ను ఈ నెల 13న జారీ చేయనున్నారు. 15 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. అపరాధ రుసుం లేకుండా మే 6 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 500తో మే 15 వరకు, రూ. 2000తో మే 20 వరకు, రూ. 5000 అపరాధ రుసుంతో మే 25 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఎస్సీ, ఎస్టీలకు రూ. 500 ఫీజుగా నిర్ణయించగా.. ఇతరులకు రూ. 900 ఫీజును నిర్ణయించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను మే 26 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జూన్ 1 నుంచి 10 వరకు ఫిజికల్ పరీక్షలను నిర్వహించనున్నట్టు తెలిపారు. జూన్ 3వ వారంలో ఫలితాలను వెల్లడించనున్నట్టు కన్వీనర్ రాజేష్ కుమార్ తెలిపారు.


సదస్సులో రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధన సంస్థ డైరెక్టర్ జనరల్ వాణి ప్రసాద్ పాల్గొన్న దృశ్యం

## సుస్థిర మనుగడ కోసం పర్యావరణ స్పృహ అవసరం

### ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్

**హైదరాబాద్ (చార్మినార్), మార్చి 9, ప్రభాతవార్త :** ప్రస్తుత పరిస్థితుల్లో భావితరాల సుస్థిర మనుగడ కోసం సమాజంలోని ప్రతీ మనిషికి పర్యావరణ స్పృహ ఎంతో అవసరమని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ అన్నారు.ప్రభుత్వ సిటీ కళాశాలలో గురువారం తెలుగు సాహిత్యం-పర్యావరణ చైతన్యం అన్న అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచటానికి ముఖ్యమంత్రి కేసిఆర్ 2015లో హరితహారం కార్యక్రమాన్ని సంకల్పించారని తెలిపారు. 230 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యాన్ని ఏడేళ్లలో సాధించి నేడు దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఆయన తెలియజేశారు.విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ ప్రపంచ దేశాల సరసన నిలబడిన ఎకైక నగరంగా ఐక్యరాజ్యసమితికి చెందిన ఎఫ్ఏఓ నుంచి గుర్తింపు పొందిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ సిటీ కళాశాల ఆజం హాల్, గ్రంథాలయాన్ని త్వరలోనే పునరుద్ధరించి, వారసత్వ వైభవాన్ని సంతరించటానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. గౌరవ అతిథిగా పాల్గొన్న పర్యావరణ పరిరక్షణ శిక్షణ,పరిశోధన సంస్థ డైరెక్టర్ జనరల్ వాణి ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి మనిషి ఆవసరాలు తీర్చటానికి మాత్రమేనని, అత్యాశ,పేరాశలు కోసం కాదని తెలిపారు. డాక్టర్.మామిడి హరికృష్ణ ప్రపంచ జీవావరణ సాహిత్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ పర్యావరణ సాహితీవేత్త డా.నాగసూరి వేణుగోపాల్, సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఐజాజ్,సదస్సు సంచాలకులు డా.కోయి కోటీశ్వరరావు,డా.జె.నీరజ, ప్రజాకవులు సుద్దాల అశోక్ తేజ, జయరాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత సమస్య తెలంగాణ సమస్యగా చిత్రీకరిస్తున్నారు

### తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్ మార్చి 9, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవిత అరెస్టును తెలంగాణ సమస్యగా చిత్రీకరిస్తున్నారని, ఆమె అరెస్టు తెలంగాణ ప్రజల సమస్య కాదని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. గురువారం కవిత అరెస్టు సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల మీద కోదండరాం మాట్లాడారు. తెలంగాణ ప్రజలు నిరుద్యోగం, అధిక ధరలతో సతమతం అవుతునా్రన్నారు. కవిత అంశం తెలంగాణాకు ముడ పెట్టడం అధికార మదం అని, అహంకారం అన్నారు. సారాయి వ్యాపారాన్ని విస్తరించేందుకు పాలుపడిన కవిత, మహిళా బిల్లుపై జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తాననడం సిగ్గుచేటు అన్నారు. సారాయి వ్యాపారంలో కవితకు ఏమీ పని అన్నారు. కవిత, ఆదానీ విషయంలో తెలంగాణ జన సమితి ఒకే విధానంతో ఉందన్నారు. సొంత వ్యాపారుల కోసం అధికారాన్ని ఎట్లా దుర్వినియోగం చేస్తారన్నారు. కవితను పార్టీ నుంచి కెసిఆర్ ఎందుకు సస్పెండ్ చేయడం లేదన్నారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తితో తెలంగాణ బచావో సదస్సును శుక్రవారం నిర్వహిస్తున్నా మన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు ఈ సదస్సుకు రావలన్నారు. రాష్ట్ర పరిస్థితులపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామన్నారు.

## హాల్‌టికెట్లను బోర్డు వెబ్‌సైట్‌లో పెట్టాలి

### ఇంటర్ బోర్డు అధికారులకు బిసి సంఘాల విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** కాలేజీలతో సంబంధం లేకుండా ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్లను ఇంటర్ బోర్డ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని బీసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ నెల 15 నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు జూనియర్ కాలేజీలతో సంబంధం లేకుండా విద్యార్థులకు హాల్ టికెట్లను బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని బీసీ విద్యార్థి సంఘం కేంద్ర అధ్యక్షులు తాటికొండ విక్రం, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ యాదవ్, బీసీ యువజన ంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం నాయకులు గురువారం ఇంటర్ బోర్డు సీఈవోకి వినతిపత్రం సమర్పించినట్టు తెలిపారు. ఫీజులు చెల్లించడం లేదనే సాకు చూపించి కార్పొరేట్ కాలేజీలు విద్యార్థులకు హాల్ టికెట్లను ఇవ్వడం లేదని విక్రం మండిపడ్డారు. ఫీజులు చెల్లించిన వారికి కాలేజీలు హాల్ టికెట్లను ఇస్తూ.. ఫీజు చెల్లించని వారికి నిరాకరిస్తున్నారని.. దాంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్వయంగా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరయ్యే విధంగా అవకాశం కల్పించాలని వారు ఇంటర్ బోర్డును డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డు అధికారులు తక్షణమే స్పందించకపోతే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉంటుందని.. కాబట్టి హాల్ టికెట్లను ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించిన సీఈవో జయప్రద బాయి శుక్రవారం నుంచి హాల్ టికెట్లను విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకునేలాగా ఏర్పాటు చేస్తామని చెప్పారని బీసీ సంఘాల నాయకులు తెలిపారు.

# ఉమన్స్ ప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబీకి హ్యాట్రిక్ ఓటమి

## 11 పరుగుల తేడాతో గెలిచిన గుజరాత్ టైటాన్స్



**ముంబయి:** ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న మహిళా ప్రీమియర్‌లీగ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు తొలిగెలుపు సాధించింది. ఆర్సీబీకి వరుసగా మూడో ఓటమితో లీగ్‌లో హ్యాట్రిక్ ఓటమి నమోదుచేసింది. 202 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన ఆర్సీబి మహిళాజట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 190 పరుగులుచేసి 11 పరుగుల తేడాతో ఓటమి పాలయింది. సోఫీ డివైన్ 45 బంతుల్లో 66 పరుగులు, హెథర్‌నైట్ 11 బంతుల్లో 30 పరుగులతో నాటౌట్‌గా నిలిచి రాణించినా చేయాల్సిన స్కోరు ఎక్కువగా ఉండటం మిగిలిన క్రికెటర్లు విఫలం కావడంతో ఆర్సీబీకి ఓటమి ఎదురయిందిజ. గుజరాత్ బౌలర్లలో ఆష్లే గార్డనర్ మూడు వికెట్లు తీస్తే అన్నాబెల్ సదర్‌ల్యాండ్ రెండు, మాన్సీ జోషి ఒక వికెట్‌తీసారు. అంతకు ముందు గుజరాత్ జెయింట్స్ భారీ స్కోరునమోదుచేసింది. ఓపెనర్ సోఫియా డంక్లీ 28 బంతుల్లో 65 పరుగులు చేసి విధ్వంసంచేసింది. హర్లిన్‌డియోల్ 45 బంతుల్లో 67 పరుగులుచేసి ఆమెసైతం అర్ధసెంచరీలు నమోదుచేసింది. దీనితో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 201 పరుగులుచేసింది. ఆర్సీబీ బౌలర్లలో శ్రేయాంక పాటిల్, హెథర్‌నైట్‌లు చెరో రెండు వికెట్లుతీసారు. ఈమ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ భారీ స్కోరు నమోదుచేసింది. ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో శ్రేయాంక్‌పాటిల్ బౌలింగ్ విజృంభించడంతో గుజరాత్ స్కోరు కాస్త కట్టడి అయింది. ముఖ్యంగా ఓపెనర్ సోఫియా డంక్లీ ఆకాశమే హద్దుగా చెలరేగింది. ఆర్సీబీ బౌలర్లను ఆరంభంనుంచే ఉతికి ఆరేసింది. 18 బంతుల్లోనే అర్ధసెంచరీ నమోదుచేసి వుమన్స్ ప్రీమియర్ లీగ్‌లో అత్యంత వేగంగా అర్ధసెంచరీ రికార్డును సృష్టించింది. మొత్తంగా మహిళా టి20 క్రికెట్‌లో ఇది నాలుగో వేగవంతమైన అర్ధసెంచరీ కావడం గమనార్హం. కాగా ఈ టోర్నీలో బెంగళూరు, గుజరాత్ జట్లు రెండు మ్యాచ్‌లు ఆడితే రెండింటిలోనూ ఓడిపోయాయి. దాంతో బోణీకోసం చూస్తున్న ఈరెండు టీమ్స్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఊరటలభించింది.

## ఇద్దరు లష్కరే తోయిబా ఉగ్రవాదుల అరెస్టు



**శ్రీనగర్, మార్చి 8:** జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు లష్కరే తోయిబా ఉగ్రవాదులను భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. వారి వద్ద నుంచి ఆయుధాలు, పెద్దఎత్తున మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నాయి. వివరాల్లోకి వెళితే, లష్కరే తోయిబాకు చెందిన ఇద్దరు మిలిటెంట్లు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని కలిగి ఉన్నారన్న ఆరోపణలతో ఉత్తరకశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా కుంబర్ వద్ద అరెస్టు చేసినట్లు జమ్మూకశ్మీర్ పోలీసులు తెలిపారు. రెండు ఏకే 47 తుపాకులు, బుల్లెట్లు, 15 ఏకే 47 రౌండ్లు, నిషేధదిత లష్కరే తోయిబా (టిఆర్ఎఫ్) 20 బ్లాంక్ పోస్టర్లు సహా పెద్ద సంఖ్యలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బారాముల్లా పోలీసులు, 176 బెటాలియన్ సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా కుంబర్‌లోని మోంచ్ ఖుద్ గ్రామంలో ఉగ్రవాదులు ఉన్నారన్న పక్కా సమాచారంతో గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో జంద్ పాల్ కుంజర్‌కు చెందిన ఖుర్షీద్ అహ్మద్ ఖాన్, రియాజ్ అహ్మద్ ఖాన్ అనే ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరేతోయిబాలో ఉగ్రవాద సహచరులుగా పనిచేస్తున్నట్లు విచారణలో ఇద్దరు నిందితులు వెల్లడించారు. వెంటనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. కుంజర్, పరిసర ప్రాంతాల్లో ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఉగ్రవాద సహచరులు ఈ అక్రమ మందుగుండు సామగ్రిని పొందారని పోలీసులు వెల్లడించారు. కుంజర్ పోలీసు స్టేషన్‌లో ఆర్మ్స్ అండ్ యుఎ యాక్ట్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రభుత్వ ఆస్తులు తరిగి కల్వకుంట్ల ఆస్తులు పెరిగాయి

≫ ఎక్కువుందనే బేటీ బచావో బేటీ పడావో పథకం తీసుకొచ్చారని గుర్తుచేశారు. మోడీ హయాంలో కేంద్రంలో మహిళా మంత్రుల సంఖ్య పెరిగిందన్నారు. అట్టడుగు వర్గాలను సైతం గుర్తించి ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేశారన్నారు. కేసీఆర్ మాత్రం గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ ఇస్తానని మాయమాటలు చెప్పి మోసం చేశారని గుర్తుచేశారు. మొదటి ముఖ్యమంత్రిగా దళితున్ని చేస్తానని చెప్పి దళిత సమాజానికి వెన్నుపోటు పొడిచారన్నారు. దళిత బంధు నేడు టీఆర్ఎస్ బంధుగా మారిందన్నారు. రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రధానిని తిట్టడానికే బీఆర్ఎస్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నారని విమర్శించారు. కల్వకుంట్ల పాలన నుంచి విముక్తి కల్పించి గుణాత్మకమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజాస్వామ్య పాలన బీజేపీ అందిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్‌లకు స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. గవర్నర్ వ్యవస్థనే అవమానం చేస్తూ మంత్రులు మాట్లాడడం బాధాకరమన్నారు. పేదోడికి రోగం వస్తే మరణమే శాసనం అయిందన్నారు. కేంద్రం ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ.5లక్షల వైద్య సదుపాయాలు పొందే అవకాశం కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలేదన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో అర్హులైన పేదలకు రేషన్ అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత తప్పు చేయకుంటే ఎందుకు తన సెల్‌ఫోన్లు పగులగొట్టిందో చెప్పాలన్నారు. మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజారెడ్డి, నాయకులు ఎగ్గని నర్సింహులు, ఎన్‌పీ వెంకటేశం, శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.



బుధవారం ప్రీతి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మంత్రులు కెటిఆర్, ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతిరాథోడ్

## ఇక కేంద్రంపై ముమ్మర పోరాటం

≫ కలకలం రేపింది. గురువారం విచారణకు రావాలని ఈడీ నోటీసుల్లో పేర్కొంది. హైదరాబాద్ వ్యాపారి అరుణ్ రామచంద్ర పిళ్లైతో కలిపి కవితను ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో రామచంద్ర పిళ్లై కవితకు బినామీ అని ఈడీ మంగళవారం సిబీఐ ప్రత్యేక న్యాయస్థానం తెలిపింది. మద్యం వ్యాపారులు ఆమ్ ఆద్మీ పార్టీ నేతలకు రూ.100 కోట్ల ముడుపులు ముట్టజెప్పిన సౌత్‌గ్రూప్‌లో కవిత పాత్ర కూడా ఉందని ఈడీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆమెకు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఢిల్లీ మద్యం కేసులోనే గతేడాది డిసెంబర్ 11న కవితను ఆమె ఇంటివద్దే సిబిఐ అధికారులు విచారించారు. దాదాపు ఏడున్నర గంటలపాటు వివిధ అంశాలపై కవితను ప్రశ్నించారు. తాజాగా ఈడీ ఆమెకు నోటీసులు జారీ చేసింది.

**కేంద్రంలోని ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి తెలంగాణ ఎప్పటికీ తలవంచదు**

కేంద్రంలోని ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి తెలంగాణ ఎప్పటికీ తలవంచదని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి కుట్రలకు ఆస్కారం లేదని ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఎన్నికలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ముమ్మాటికీ ఇది రాజకీయ కుట్రేనని, బురదజల్లే ప్రయత్నంలో భాగమేనని వెల్లడించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై నిత్యం ప్రజలతో మమేకమై పనిచేస్తున్న బిఆర్ఎస్ ఎవ్వరికీ భయపడబోదని, కుతంత్రాలను తిప్పికొట్టే సమయం త్వరలోనే ఉందని హెచ్చరించారు. ఇకనైనా చిల్లర రాజకీయాలకు స్వస్తి పలకాలని కవిత హితవు పలికారు. ఈ క్రమంలో విచారణకు విధిగా హాజరవుతానని, చట్టాలను గౌరవించే వ్యక్తిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. ఈడీ విచారణకు హాజరు కావడంతో పాటు ఎమ్మెల్సీ కవిత షెడ్యూల్ కార్యక్రమాలన్నీ యధావిధిగా ఉంటాయని భారత జాగృతి వర్గాలు వెల్లడించాయి.

## హోలీ సంబరాల్లో విషాదం

### హంద్రీనీవాలో గల్లంతైన రైల్వే ఎఎల్‌పి అమిత్‌ఖేర్

**గుంతకల్లు రైల్వే, మార్చి 8 ప్రభాతవార్త:** రంగుల పండుగ సందర్భంగా పలు రకాల రంగులను చల్లు కుంటూ ఆనందోత్సాహాలతో ఆనందంగా జరుపు కునే హోలీ పండుగ సంబరాల్లో తీవ్ర విషాదం నెలకొంది. కడుపుచేత పట్టుకుని కూటి కోసం తన వారందరినీ వదులుకుని ఎక్కడో వేలాది కిలో మీటర్ల సుదూర ప్రాంతాల నుంచి అనంతపురం జిల్లా గుంతకల్లు రైల్వే డివిజన్‌కు ఉద్యోగ రీత్యా వచ్చిన ఉత్తర ప్రదేశ్‌కు చెందిన అంకిత్ ఖేర్ అనే ఇరవై ఎనిమిదేళ్లరైల్వే సీనియర్ సహాయ లోకో పైలెట్, తన సహచర మిత్రులతో కలిసి హోలీ సంబరాలను ఆనందోత్సాహాలతో జరుపుకునే సందర్భంలో స్థానిక పడమటి గుంతకల్లు సమీపంలోని హంద్రీనీవా కాలువలో హఠాత్తుగా పడిపోయాడు. కాలువలో నీటి ప్రవాహం తీవ్రంగా ఉండటంతో అంకిత్‌ఖేర్ హంద్రీనీవా కాలువలో గల్లంతు కావడం గుంతకల్లు రైల్వే వర్గాల్లో, కుటుంబాల్లో తీవ్ర విషాధాన్ని కలిగిస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బందా ప్రాంతానికి చెందిన అంకిత్‌ఖేర్ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు పరీక్ష ద్వారా ఎఎల్‌పిగా ఎంపికయ్యాడు. 2020 మార్చి 02న మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు చీఫ్ క్ర్య కంట్రోలర్ డిపోలో ఎఎల్‌పిగా విధుల్లోకి చేరారు. బుధవారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో తన సహచర మిత్రులతో కలసి ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలను జరుపుకుటూ స్థానిక పడమటి గుంతకల్లురైల్వే స్టేషన్ ప్రాంతానికి స్నేహితులతో సరదాగా ఈత కోసం వెళ్లారు. ఈతకై ముగ్గురు కాలువలో దిగారు. నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో ముగ్గురు కాలవలో కొట్టుకుపోతున్న విషయాన్ని గమనించిన స్థానికులు ఇద్దరిని రక్షించారు. అంకిత్ ఖేర్ కోసం స్థానికులు, అగ్ని మాపక సిబ్బంది, రైల్వే వర్గాలు, రూరల్ పోలీసులు గాలించినా చికటిపడే వరకు కూడా అతని జాడ కనిపించకపోవడంతో రైల్వే వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

# భారత్-ఆస్ట్రేలియా మధ్య 50 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం

**మూడు రోజుల పర్యటనకు భారత్ వచ్చిన ఆసీస్ ప్రధాని ఆల్బనీస్**



బుధవారం గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమంవద్ద గాంధీజీకి పుష్పాంజలి ఘటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని ఆల్బనీస్

**న్యూఢిల్లీ,మార్చి 10:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య ద్వైపాక్షికబంధం మరింత పటిష్టంచేసుకునేదిశగా రెండుదేశాలు పనిచేస్తున్నాయి. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని ఆల్బనీస్ మూడురోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు బుధవారం విచ్చేసారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణసంబంధిత రంగాల్లో మొత్తం రెండుదేశాలు సంయుక్తంగాపనిచేయాలని నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. 2017 తర్వాత ఆస్ట్రేలియా ప్రధాని భారత్ పర్యటనకు రావడం ఇదే మొదటిసారి. ఆల్బనీస్ తర్వాత జపాన్‌ప్రధాని ఫుమియో కిషిడా కూడా రానున్నారు. క్వాడ్‌దేశాల కూటమి ప్రతినిదులు భారత్‌లోపర్యటించడం చర్చనీయాంశంగా మారింది. క్వాడ్‌లో భారత్, జపాన్, ఆస్ట్రేలియాతోపాటు అమెరికాకూడా సభ్యదేశంగా ఉంది. ఈ క్వాడ్‌కూటమి సమావేశం ఈ ఏడాది సిడ్నీలో భేటీ అవుతోంది. ప్రజాస్వామ్య సూత్రాలు, సిద్ధాంతాలపై రెండు దేశాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తాయని ఈ సందర్భంగా భారత్‌ప్రకటించింది. వ్యూహాత్మక భాగస్వామ్యం రెండుదేశాలమధ్య కొనసాగుతుంది. రెండు దేశాలుమధ్య గతేడాదే స్వేఛ్ఛా వాణిజ్యఒప్పందం జరిగింది. ఆర్థిక పరస్పరసహకారం వాణిజ్య ఒప్పందంగా ఈ ఒప్పందాన్ని పేర్కొన్నారు. దశాబ్దకాలంలో భారత్ ఒక అభివృద్ధిచెందిన దేశంతో ఎక్టా ఒప్పందం చేసుకోవడం ఇదే మొదటిసారి అని తెలుస్తోంది. దీనివల్ల భారత్ నుంచి ఆస్ట్రేలియాకు కొనసాగే 96శాతం ఎగుమతుల్లో ఎలాంటి సుంకాలు ఉండవు. అలాగే 85శాతం ఆస్ట్రేలియానుంచి వచ్చే దిగుమతులపైనా భారత్‌లో సుంకాలు ఉండవు. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం గత ఏడాది 27.5 బిలియన్ డాలర్లుగా ఉంది. రానున్న ఐదేళ్లలో ఎక్టా ద్వారా రెట్టింపు సంఖ్యకు అంటే 50 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనావేస్తున్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌నుంచి ఆల్బనీస్‌పర్యటన ప్రారంభం అవుతుంది. అలాగే రెండుదేశాలమధ్య జరిగే క్రికెట్‌మ్యాచ్‌ను కూడా వీక్షిస్తారు. అక్కడినుంచి సబర్మతి ఆశ్రమానికి చేరుకుని ఆనాటి గుర్తులు సందర్శిస్తారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌పై విమానం ల్యాండింగ్ అవుతుంది. అక్కడినుంచి మోడీతో ఆస్ట్రేలియా ప్రధాని ఎక్టాపరిధిలో విస్తృత స్థాయి చర్చలుజరుపుతారు.

## 'జన ఔషధి' కేంద్రాలలో నాణ్యమైన మందులు

**జనరిక్ ఔషధాలే సరఫరా**

**అధిక ధరలకు విక్రయించే ఫార్మా కంపెనీలపై నిఘా**

**ఎపి ఆరోగ్య మంత్రి విడదల రజనీ**



**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** జన ఔషది కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన మందులే అందుతాయని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ స్పష్టం చేసారు. ఈ కేంద్రాల్లో లభించే మందులన్ని జనరిక్ ఔషదాలని ఆమె వెల్లడించారు. ఈ మందులను వైద్యులు కచ్చితంగా సూచించాలన్నారు. వైద్యులకు మందుల విక్రయంలో పర్సంటేజ్ చూపుతూ మందుల్ని అధిక ధరలకు విక్రయించే ఫార్మా కంపెనీలపై నిఘా పెట్టాలన్నారు. ఇటువంటి కంపెనీలను వైద్యులు ప్రోత్సహించడం మంచిది కాదన్నారు. కంపెనీల పేరుతో వైద్యులు మందులు చీటీలు రాస్తుంటే, వాటిని మెడికల్ షాపులు ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఈ విషయాన్ని గమనించి డ్రగ్ ఇన్స్పెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఎటువంటి ఉపేక్ష ఉండకూడదన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ తన కార్యాలయం నుంచి విడుదలైన ఒక ప్రకటనల రాష్ట్రంలో 145 జన ఔషది కేంద్రాల్లో 1,759 జనరిక్ మందులు అందుబాటులోకి రానున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో సంఖ్య మరింతగా పెంచుతామన్నారు. నిర్మలా ఫార్మసీ కళా శాలల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి జనఔషది దివస్‌ని నిర్వహిం చినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలను సిఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి అందు బాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు. ప్రతి పల్లెలోను, పట్టణాలు, నగరాల్లోను క్షేత్రస్థాయిలో వైద్యం అందించేందుకు విలేజీ/ వార్డు క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటు లోకి తీసుకుని వచ్చామన్నారు. వైద్య సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలను సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు. ప్రతి పల్లెలోను, పట్టణాలు, నగరాల్లోను క్షేత్ర స్థాయిలో వైద్యం అందించేందుకు విలేజీ/వార్డు క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చా యన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. వైద్యం సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. బాలికలు, బాలింతల్లో అత్యధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణను చేపట్టినట్లు మంత్రి విడదల రజని తెలిపారు. ఇందుకు అనుగుణంగా విరివి బి-12 విటమిన్ మాత్రలను పంపిణీ చేసేందుకు ప్రత్యక్ష ప్రణాళికను అమలు చేయాలని అధికా రులను ఆదేశించినట్లు మంత్రి రజని తెలిపారు.

కొత్త ప్రోసీజరులతో కలిపి 3,255 ఆరోగ్యశ్రీ వైద్యసేవలు వెంటనే అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.. ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలోనే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేసామన్నారు.. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధి లోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేసామన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది.

కాబట్టి ప్రభుత్వ వైద్యశాలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎటు వంటి బకాయిలు లేకుండా చూస్తున్నామన్నారు. ఎంపానెల్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం, విశ్వాసం కలిగిందన్నారు. మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరీ పిరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంసీ, డబ్ల్యూ హెచ్ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామ న్నారు. భారీ మార్పులను ఆశించి, దానికి అనుగు ణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు. అందుకే విద్య, వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నాన్నారు. అనుభవం, సమర్ధత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.

## యువతకు ఉపాధి వైఎస్సార్సీతోనే సాధ్యం: శిద్దా రాఘవరావు

**గుంటూరు, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమని మాజీ మంత్రి, వైకాపా నేత శిద్ధా రాఘవరావు పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డి, అలాగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని మొదటి ప్రాధ్యాత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాఘవరావు పిలుపునిచ్చారు.. ఉమ్మడి ప్రకాశం జిల్లా నెల్లూరు జిల్లా, చిత్తూరు జిల్లాలకు చెందిన గ్రాడ్యుయేట్ , టీజర్ ఓటర్లను కోరారు. చట్ట సభల్లో యువత, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి బలమైన వాణి వినిపించేందుకు సమర్ధవంత నాయకులు కావాలని అందుకు వైకాపా అభ్యర్థులు చంద్రశేఖర్‌రెడ్డి, పెర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నివిధాలా అర్హులని పేర్కొన్నారు. సిఎం వైఎస్‌జగన్ నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు.. విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌లో అక్షరాలా 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు మన రాష్ట్రానికి రావటం ఒక చరిత్ర అని అన్నారు. పారిశ్రామిక ప్రగతి ద్వారా వేల మంది యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు.

## బక్ముత్ నగరాన్ని ఆక్రమిస్తే రష్యాకు అడ్డులేనట్లే

**ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆందోళన**



**కీవ్, మార్చి 8:** బక్ముత్ నగరాన్ని ఆక్రమిస్తే తూర్పు ఉక్రెయిన్‌లోని కీలక నగరాల్లో దూసుకెళ్లడానికి ఒక రష్యాకు అడ్డుఉండదని యుఎస్ మీడియా కథనం పేర్కొంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని ఉటంకిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. బక్ముత్ తర్వాత రష్యా బలగాలు ఇతర ప్రాంతాల్లోకి దూసుకెళ్లగలవని మాకు అర్థమైంది. దొనెట్స్క్ దిశగా బక్ముత్ నుంచి ఇతర నగరాలకు చొచ్చుకొనిపోవడానికి వారికి సులువవుతుంది అని జెలెన్‌స్కీ అంచనా వేశారు. ఉక్రెయిన్ తూర్పు ప్రాంతమైన బక్ముత్‌ను స్వాధీనం చేసుకోవాలని రష్యా ఆర్మీ గట్టిపట్టుతో ఉంది. ప్రస్తుతం ఈ నగరం పుతిన్ సేనల ముట్టడిలో ఉంది. రష్యాకు చెందిన ప్రైవేట్ సైన్యం అత్యంత క్రూరమైన వ్యూహాలతో ఉక్రెయిన్‌లోని కీలక నగరమైన బక్ముత్ వద్ద పోరాడుతోందని ఇదివరకు వార్తలు వచ్చాయి. దాంతో పెద్దసంఖ్యలో ప్రజలు వలస వెళ్లిపోతున్నారని తెలుస్తోంది. ఇటీవల నేను భద్రతా బలగాల చీఫ్‌తో సమావేశమయ్యాను. బక్ముత్ వద్ద దృఢంగా నిలబడాల్సి ఉందని ఆ సమావేశంలో సైన్యం వెల్లడించింది. కానీ మేం మా సైనికుల ప్రాణాల గురించి ఆలోచించాలి. అలాగే ఎదురుదాడికి సిద్ధంగా ఉండాలి. అక్కడి నుంచి రష్యా ఏం కోరుకుంటుందో మొదట అర్థం చేసుకోవాలి. రష్యా ఒక చిన్న విజయమైనా సాధించాలని కోరుకుంటోంది. బక్ముత్‌లో అంతా నాశనం చేసి సామాన్య ప్రజలందరిని చంపేసి దానికి దక్కించుకోవాలనుకుంటోంది అని జెలెన్‌స్కీ అన్నారు. రష్యా ఏడాది కాలంగా ఉక్రెయిన్‌పై దాడి కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఇరువర్గాల్లో ఎవరికీ విజయం దక్కే సూచనలు కనిపించడం లేదు. ఈ క్రమంలో పుతిన్ సైన్యం నుంచి దాడులు మరింత తీవ్రం అవుతాయనే ఆందోళనలు వినిపిస్తున్నాయి.

## అక్రమంగా ప్రవేశిస్తే రువాండాకు తరలిస్తాం!

**చొరబాటుదారులను హెచ్చరించిన బ్రిటన్ ప్రధాని రిషి సునాక్**



**లండన్, మార్చి 8:** దేశంలోకి అక్రమంగా ప్రవేశించేవారిపై ఇక కఠినంగా వ్యవహరిస్తామని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ హెచ్చరించారు. అక్రమ మార్గాల ద్వారా చొరబడే వారిని శరణార్థిగా పరిగణేందుకు అనుమతించబోమని స్పష్టం చేశారు. బోట్ల ద్వారా అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్న వారికి అడ్డుకట్ట వేసేందుకు బ్రిటన్ కొత్తగా తీసుకువచ్చిన విధానానికి సంబంధించిన వివరాలను రిషి సునాక్ మీడియా ముందు వెల్లడించారు. అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తే ఇక మీరు శరణార్థిగా ఆశ్రయం పొందలేరు. ఆధునిక బానిసత్వం రక్షణ ప్రయోజనాలను కూడా అందుకోలేరు. నకిలీ మానవ హక్కుల దావాలు కూడా వేయలేరు. మొత్తానికి ఇక్కడ ఉండలేరు అని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ వెల్లడించారు. అక్రమంగా వచ్చిన వారిని నిర్బంధించి కొన్ని వారాల్లోనే వారిని సొంత దేశానికి పం పిస్తాం. లేదా అటువంటి వారిని రువాండా వంటి ఇతర దేశాలకు తరలిస్తాం. ఒకసారి ఇలా వెనక్కి పంపినవారిని అమెరికా, ఆస్ట్రేలియా మాదిరిగా తిరిగి బ్రిటన్‌లోకి అడుగుపెట్టకుండా నిషేధిస్తాం అని రిషి సునాక్ స్పష్టం చేశారు. చిన్న పడవల ద్వారా ఇంగ్లీష్ ఛానల్‌ను దాటుకుని వచ్చే అక్రమ చొరబాట్లకు తాజాగా తీసుకువచ్చిన బిల్లు అడ్డుకట్ట వేస్తుందని బ్రిటన్ ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. అక్రమ వలసలను అరికట్టడం తన ప్రాధానాంశాల్లో మొదటిదని చెబుతోన్న రిషి సునాక్ ఇందుకు సంబంధించిన ముసాయిదా చట్టాన్ని ప్రకటించారు. చట్టపరంగా దేశంలోకి ప్రవేశించే వారితో పాటు స్థానికులకు ఇలా అక్రమంగా వలసవచ్చే గ్యాంగుల వల్ల ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితి నైతికమైంది కాదని అందుకే ఈ బోట్లను అడ్డుకునేందుకు ఈ కొత్త చట్టమని స్పష్టంచేశారు.

## ఎపి జ్యుడీషియల్ సర్వీసుల్లో 30 జూనియర్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ, మార్చి8, ప్రభాతవార్తప్రతినిధి:** జూనియర్ జడ్జి( జ్యూడిషియల్ సర్వీసెస్) పోస్టుల కోసం ఎదురు చూస్తున్న న్యాయవాద విద్యర్హతలు కలిగిన అభ్యర్థులకు చక్కని అవకాశం లభించింది. ఇందుకు సంబంధించిన భర్తీ ఉత్తర్వు లు జారీ అయ్యాయి. రాష్ట్ర జ్యుడీషియల్ సర్వీసుల్లో 30 జూనియర్ సివిల్ జడ్జి(జెసీజే) పోస్టుల భర్తీకి హైకోర్టు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఇందులో 24 పోస్టులను ప్రత్యక్ష విధానంలో భర్తీ చేస్తారు. ఆరు పోస్టులను రిక్రూటమెంట్ బైట్రాన్స్‌ఫర్ ద్వారా భర్తీ చేస్తారు. ఈ నెల 17 నుంచి ఏప్రిల్ ఆరో తేది వరకు హైకోర్టు వెబ్‌సైట్ (ఆన్‌లైన్)లో దరఖాస్తులు సమర్పించేందుకు గడువు ఇచ్చారు. ఏప్రిల్ 24న కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ పరీక్ష నిర్వహి స్తారు. ఈ పరీక్షల్లో 40 అంతకన్నా ఎక్కువ మార్కులు సాధించిన వారిని 1:10 నిష్పత్తిలో రాత పరీక్షకు అనుమతినిస్తారు. ఓసీ 15, ఈడబ్ల్యుఎస్-3, బీసీ-ఏ 3, బీసీ-బీ 1, బీసీ-డీ1, బీసీ-ఈ1, ఎస్సీ-4, ఎస్టీ-1 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పరీక్షలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను హైకోర్టు రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్) ఎస్.కమలాకరరెడ్డి విడుదలచేసారు. జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి సంబంధించిన అన్ని వివరాలు సంబంధింత వెబ్‌సైట్ ద్వారా లభిస్తాయి. అభ్యర్దులను దరఖా స్తులు చేసుకున్న తరువాత కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తారు.

## కిరణ్ అబ్బవరం కొత్త చిత్రం ప్రారంభం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా శివం సెల్యులాయిడ్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం2గా వస్తున్న సరికొత్త లవ్ యాక్షన్ డ్రామా రూపొందనుంది.. ఈచిత్రం ద్వారా విశ్వకరుణ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రం ప్రారంభోత్సవం రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరిగింది.. హీరోపై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు వివి వినాయక్



క్లాప్ ఇవ్వగా, ప్రముఖ నిర్మాతలు దగ్గుబాటి సురేష్‌బాబు, ఎఎం రత్నం, కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాతలు కెఎస్ రామారావు, జెమినికిరణ్, శిరీష్ వల్లభనేని వంశీ, నల్లమలపు బుజ్జి, రామ్ తాళ్లూరి, దామోదర ప్రసాద్, కెకె రాధామోహన్, బెక్కం వేణుగోపాల్, ప్రసన్నకుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ తదితరులు అతిథులుగా హాజరైసినిమా విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈనెలలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. ఇతర వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

## సాయికుమార్ 'మూడో కన్ను' షూటింగ్ కంప్లీట్....

సెవెన్ స్టార్ క్రియేషన్స్, ఆడియెన్స్ పల్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సునీత రాజేందర్, ప్లాన్‌బి డైరెక్టర్ కెవి రాజమహి నిర్మిస్తున్న చిత్రం మూడోకన్ను.. అమెరికాలో జరిగిన యదార్ధ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ అంథాలజీ చిత్రానికి నలుగురు కొత్త దర్శకులయిన సూరత్ రాంబాబు, కె.బ్రహ్మయ్య ఆచార్య, కృష్ణమోహన్, మావిటి సాయి సురేంద్రబాబు వీళ్లని పరిచయం చేస్తున్నారు. నాలుగు కథలు, నలుగురు దర్శకులు, ఈ కథలో ప్రధానపాత్ర పోషించిన సాయికుమార్ మాట్లాడారు. కొత్త కథతో వస్తున్న కొత్తవాళ్లను ఎంకరేజ్ చేయటానికి ఈసినిమా చేస్తున్నానని అన్నారు. ఈసినిమా చేయటం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈచిత్రంలో మరో





ప్రధానపాత్రలో నటిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, కథ అత్యంత ఉత్కంఠ భరితంగా ఉంటుందని అన్నారు. అలాగే తెలుగు ఫిలిం దర్శకుల సంఘం అధ్యక్షుడు కాశీ విశ్వనాధ్ మాట్లాడుతూ, తొలిసారి తెలుగు ఫిలిం చరిత్రలో మా యూనియన్‌లో మెంబర్‌షిప్ ఉన్న నలుగురు కొత్త దర్శకులను పరిచయం చేస్తున్న మా మెంబర్ కెవి రాజమహికి ధన్యవాదాలు అన్నారు. ఈచిత్రం లో తాను కూడ భాగమైనందుకు ఆనందంగా ఉందన్నారు. చిత్ర నిర్మాతల్లో ఒకరైన కెవి రాజ మహి, సునీత రాజేందర్‌లు మాట్లాడారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం ఏప్రిల్‌లో రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నా మన్నారు.

## 'శబ్దం'లో లైలా లుక్

డాషింగ్ హీరో ఆది పినిశెట్టి మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. వైశాలి సూపర్‌హిట్ తర్వాత దర్శకుడు అరివళగన్‌తో కలిసి ఆది పినిశెట్టి చేస్తున్న చిత్రం శబ్దం.. 7జి ఫిల్మ్స్ శివ, అల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈచిత్రాన్ని నిర్మించనుండగా, ఎస్ భానుప్రియ శివ సహనిర్మాత.. ద్విభాషా చిత్రంగా తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈచిత్రంలో కథానాయికగా లక్ష్మీమీనన్ నటిస్తోంది.. తాజాగా ఈచిత్రంలో సీనియర్ హీరోయిన్ లైలా కీలకపాత్రలో నటిస్తున్నారని మేకర్స్ తెలిపారు. ఇందులో మునుపెన్నడూ చూడని పాత్రలో లైలా కన్పించనున్నారు.. ఈచిత్రం కోసం ప్రముఖ నటీనటులు, ప్రతిభావంతమైన సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.



## వరుణ్ సందేశ్ 'చిత్రం చూడర'

వరుణ్ సందేశ్ హీరోగా ధనరాజ్, కాశీ విశ్వనాధ్ ప్రధానపాత్రల్లో ఆర్‌ఎస్ హార్షవర్ధన్ దర్శకత్వంలో రూ పొందుతున్నసినిమా టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. బిఎం సినిమాస్ బ్యానర్‌పై శేషు మారంరెడ్డి, బోయపాటి భాగ్యలక్ష్మి నిర్మిస్తు న్నారు.. ఈసినిమాకు చిత్రం



చూడర అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వరుణ్‌సందేశ్, ధనరాజ్, కాశీ విశ్వనాధ్ ఏదోతప్పు చేసి పట్టుబడిన నిందితులుగా పోలీసు స్టేషన్‌లో కూర్చోవటం క్యూరియా సిటీని పెంచుతోంది.. అల్లరి రవిబాబు, తని కెళ్ళ భరణి, రాజా రవీంద్ర, శివాజీరాజా, శీతల్ భట్, మీనాకుమారి అన్నపూర్ణమ్మ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ధన తుమ్మల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు..రాధన్ సంగీతం అందిస్తున్నారు.



న్యూ ఫొటోలుక్
కాజల్ అగర్వాల్

## వసంత్ రవి హీరోగా 'అశ్విన్స్'



శ్రీ వెంకటేశ్వర సినీ చిత్రం బ్యానర్‌పై వెర్సటైల్ యాక్టర్ వసంత్ రవి హీరోగా రూపొందుతున్న సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ అశ్విన్స్... తరమణి, రాకీ వంటి చిత్రాల్లో అద్భుతంగా నటించి వర్సటైల్ యాక్టర్‌గా మెప్పించిన వసంత్ రవి తాజా చిత్రమిది.. శ్రీవెంకటేశ్వర సినీ చిత్రం అధినేత , సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్ ప్రసాద్, వి.బాపినీడు సమర్పణలో అశ్విన్స్ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. ప్రవీణ్ డేనియల్ ఈచిత్రానికి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందుతోంది.. విదేశాల్లో ఉన్న మన ఇండియన్ డైరెక్టర్ తరుణ్ తేజ్ తెరకెక్కించారు. స్క్రీన్‌ప్లే రైటర్, ఫిల్మ్‌మేకర్‌గా తరుణ్ తేజ యూరప్‌లోని పలు యూరప్ ఇంటర్నే షనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్, ఇండిపెండెంట్ ఫిల్మ్ కమ్యూనిటీల్లో తన షార్ట్‌ఫిలింస్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సంపాదించుకున్నారు.. గురువారం అశ్విన్స్ మూవీ ఫస్ట్‌లుక్‌ను బ్లాక్‌బస్టర్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచంద్రన్ విడుదల చేశారు. ప్రేక్షకుల, విమర్శకుల ప్రశంసలు పొందిన 20 నిముషాల పైలట్ ఫిల్మ్ ఆధారంగా అశ్విన్స్‌ను రూపొందించారు దర్శకుడు తరుణ్ తేజ, ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్‌గా తెలిపారు. చీకటి ప్రపంచం నుంచి మానవులకు చెడును చేసే 1500 ఏళ్ల నాటి శాపం.. దీని కారణంగా అమాయకులైన కొంతమంది యూ ట్యూబర్స్ బలైపోతుంటారు. వసంత్ తోపాటు విమలారామన్, మురళీధరన్, సారస్ మీనన్, ఉదయదీప్ (జాతీయ అవార్డు గ్రహీత), సిమ్రాన్ పరీక్ నటిస్తున్నారు. విజయ్ సిద్ధార్ద్ సంగీతం అందిస్తున్నారు.

## 'అగ్నినక్షత్రం' తెలుసా..తెలుసా.. పాట

మంచు మోహన్‌బాబు, మంచు లక్ష్మీప్రసన్న కలిసి నటించిన తొలి చిత్రం 'అగ్నినక్షత్రం'.. వంశీకృష్ణ మళ్ల దర్శకత్వం వహించారు.. లక్ష్మీప్రసన్న పిక్చర్స్, మంచు ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై మంచు మోహన్‌బాబు, మంచులక్ష్మి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలోని తెలుసా తెలుసా.. పాటను ఉమెన్స్‌డే సందర్భంగా హీరోయిన్ సమంత తన సోషల్‌మీడియా ద్వారా



విడుదల చేశ్శారు. ఈపాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది.. ఈపాటలో లక్ష్మీప్రసన్నతోపాటు ఆమె తనయ విద్యా నిర్వాణ మంచు కూడ కనువిందు చేయటం విశేషం.. త్వరలో ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించనున్నారు. ప్రముఖ మలయాళ నటుడు సిద్ధిక్, యువ హీరో విశ్వంత్,చైత్ర శుక్లతోపాటు భారీ తారాగణంతో ఈసినిమా తెరకెక్కుతోంది.. వంశీ కృష్ణ మళ్ల దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రానికి అచ్చు రాజమణి సంగీతం అందిస్తున్నారు. గోకుల్ భారతి సినిమాటోగ్రఫీ అందించారు. మధురెడ్డి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.

## బాలకృష్ణ మూవీ షూటింగ్‌లో జాయిన్

గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్‌రావిపూడి క్రేజీ ప్రాజెక్టు ఎన్‌బికె 108... షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. వరుస హిట్‌లతో దూసుకుపోతున్న నటి శ్రీలీల ఈసినిమాలో చాలాకీలకపాత్రలో నటిస్తున్నారు.. గురువారం హైదరాబాద్‌లో జరుగుతున్న ఈసినిమా షూటింగ్‌లో శ్రీలీల జాయిన్ అయ్యారు. ఈసందర్భంగా శ్రీలీల, బాలకృష్ణ చేయి పట్టుకున్నట్టుగా ఉన్న బ్యూటిఫుల్ స్టిల్‌ను విడుదల చేశారు. ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై కొన్ని ముఖ్యమైన



సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.. బాలకృష్ణను మునుపెన్నడూ చూడని పాత్రలో మనకు కన్పించనున్నారు. ఈసినిమాలో డిఫరెంట్ లుక్‌లో కన్పించనున్నారు. బాలకృష్ణ మార్క్ యాక్షన్, మాస్ ఎలిమెంట్స్, అనిల్ రావిపూడి మార్క్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయి.. ఈ మూవీలో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. బాలకృష్ణ గత రెండు సినిమాలకు సంగీతం అందించిన థమన్ ఈచిత్రానికి కూడ సంగీతం అందిస్తున్నారు.

## విశ్వక్‌సేన్ 'దాస్ కా ధమ్కీ' 22న రిలీజ్

డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ తొలి పాన్‌ఇండియా చిత్రం దాస్ కా ధమ్కీ... విడుదలకు సిద్ధమవుతోంది. ఈచిత్రం మార్చి 22న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్టు మేకర్స్ అధికారికంగా తెలిపారు. సినిమాలో విశ్వక్ పాత్రలోని రెండు షేడ్స్‌ను చూపించే అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. పోస్టర్‌లో క్లాస్‌తోపాటు మాస్ అవతార్‌లో కన్పించారు.. అత్యంత



భారీ బడ్జెట్‌తో ఉన్నత ప్రమాణ విలువలతో రూపొందిన ఈచిత్రానికి విశ్వక్‌సేన్ హీరో.. దర్శకుడు, నిర్మాత... ఈచిత్రంలో ఆయనకు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తోంది.. మేకర్స్ ఇప్పటి వరకు విడుదల చేసిన మూడు పాటలు చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి.. లియోన్ జేమ్స్ సంగీతం అందించారు.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్న ఈచిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ డైలాగులు రాశారు.తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల

## 'లవ్ యూ రామ్' సాంగ్ రిలీజ్

క్లాసిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లతో ఆకట్టుకున్న దర్శకుడు కె.దశరధ్ అందిస్తున్న కథతో తెరకెక్కుతున్న చిత్రం లవ్ యూ రామ్.. ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వం వహిస్తున్నారు. డివై చౌదరి, కె.దశరధ్ కలిసి మన ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీ చక్ర ఫిలింస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని



నిర్మిస్తున్నారు. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్ జంటగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్, వీడియోకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి ఉండాలని ఉంది నీతో.. అనే పాటను విడుదల చేశారు. కె.వేద ఈ పాటను లవ్లీగా కంపోజ్ చేశారు.. కథానాయిక మనసులోని భావాలను అందంగా ఆవిష్కరించింది.. రోహిత్, అపర్ణల కెమిస్ట్రీ ఆకట్టుకుంది.. సుధాకర్ బొర్రా, డి.నాగేశ్వరరావు సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు..

# మహిళలు నడుపుతున్న థియేటర్..



ఆ జిల్లా వాసుల ముప్పై ఏళ్ల కల అది. దానిని నిజం చేశారు. అక్కడి మహిళలు! పైసా పైసా కూడబెట్టి పొదుపు చేసిన సొమ్ముతో వాళ్లు నడుపుతున్న బెలూన్ థియేటర్.. కుమురం భీం జిల్లా వాసుల రంగుల కలని ఎలా నిజం చేసిందో తెలుసుకోవాలంటే ఈ మహిళా విజయం గురించి తెలుసుకోవాల్సిందే..

కుమురంభీం జిల్లావాసులకు మూడు దశాబ్దాలుగా ఒక్క సినిమా థియేటర్ కూడా లేదు. అందుకే వాళ్లకి వినోదం చాన్నాళ్లుగా అందని ద్రాక్షే అయ్యింది. ఒకవేళ సినిమా చూడాలనుకుంటే పక్కజిల్లాకి వెళ్లాల్సిందే. అలాంటిది అక్కడి ప్రజలు ప్రస్తుతం ఆధునిక సదుపాయాలతో, ఎసి చల్లదనంలో సినిమా చూస్తున్నారంటే అదంతా అక్కడి స్వయం సహాయక సంఘాల మహిళల గొప్పదనమే. పూర్తిగా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ థియేటర్‌ని చూసి దర్శకుడు రాజమౌళి సైతం మురిసిపోయారు. ఇదంతా ఎలా సాధ్యమైదంటే.. 'ఇక్కడ ఏళ్లుగా సినిమా థియేటర్ లేదన్న విషయాన్ని గ్రహించిన పిక్చర్ టైమ్ సంస్థ ఆ లోటు తీర్చాలనుకుంది. మామూలుగా అయితే థియేటర్ నిర్మాణానికి చాలా సమయం పడుతుంది. బదులుగా తేలిగ్గా, తక్కువ సమయంలో నిర్మించే బెలూన్ థియేటర్‌ని నిర్మించాలనుకున్నారు. అంతవరకూ బాగానే ఉంది. కానీ ఆసాఫాబాద్‌లో థియేటర్‌ని మీరే నిర్వహించాలని అధికారులు చెప్పినప్పుడు మొదట నమ్మలేకపోయాం. తర్వాత కంగారు పడ్డాం. కానీ అధికారులు ఇచ్చిన ధైర్యం మాలో ఉత్సాహాన్ని నింపింది. మేము పొదుపు చేసిన రూ.30 లక్షలతో 2022 జనవరిలో థియేటర్‌కి అంకురార్పణ జరిగింది. పిక్చర్‌టైమ్ సంస్థ రూ.20 లక్షల ఆర్థిక సహకారంతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్నీ అందించింది. మార్చి 8న 'రాధేశ్యామ్' సినిమాతో మా బెలూన్ థియేటర్ ప్రారంభం అయితే ఆర్ఆర్ఆర్ సినిమాతో హౌజ్‌ఫుల్ కలెక్షన్లు వచ్చాయి. అంటారు సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి.

**అన్నీ మేమే అయి...** బెలూన్ థియేటర్.. వినడానికి కొత్తగా ఉంది కదూ! దీనిలో సదుపాయాలు కూడా అలానే ఉంటాయి. చూడ్డానికి గాలితో నిండిన పెద్ద బుడగలా ఉండే థియేటర్ సామర్థ్యం. 120 సీట్లు. హెచ్‌డి ప్రొడక్షన్‌తో పాటు 5.2 డాల్బీ డిజిటల్ సౌండ్, ఎసి, కుషన్ సీట్లు ఉంటాయి. ప్రమాదాలకు తట్టుకునే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వీటిని రూపొందించారు. 'సినిమాని ఎలా డౌన్‌లోడ్ చేయాలో, దానిని ఎలా ప్రదర్శించాలో, అందుకు సంబంధించిన లైసెన్స్‌లు తీసుకోవడం, టిక్కెట్లు ఇవ్వడం వంటి విషయాలపై పిక్చర్ టైమ్ సంస్థ ప్రతినిధులు మాకు వారంరోజుల పాటు శిక్షణ ఇచ్చారు. థియేటర్ ఆవరణలో చిరుతిళ్ల దుకాణాలను మా సభ్యులతోనే ఏర్పాటు చేశాం. లాభాల్లో మాకు 60 శాతం వాటా. పిక్చర్ టైమ్ సంస్థ 40 శాతం తీసుకుంటుంది. ఏడాదిలో అన్ని ఖర్చులు పోను రూ.10 లక్షల ఆదాయం వచ్చింది. అంటే పెట్టుబడిలో 30శాతం వెనక్కి వచ్చేసింది. ఈ డబ్బుని మారుమూల గ్రామాల్లో ఉన్న పేద సంఘాల మహిళలకు స్వయం ఉపాధి రుణాలుగా ఇస్తూ, ఆర్థిక చేయూతనందిస్తున్నామని' అంటున్నారు ఈ థియేటర్‌ని నడుపుతున్న 30 మంది మహిళలూ ముక్తకంఠంతో!



**రాజమౌళి మెచ్చారు..** సినిమా అభిమానులని ఆకట్టుకుంటున్నఈ థియేటర్ గురించి తెలిసి దర్శకుడు రాజమౌళి దంపతులు ఇక్కడకు వచ్చారు. ఆ సదుపాయాలు చూసి మురిసిపోయారు. స్థానిక పంచాయతీ కూడా రూ.కోటి నిధులు కేటాయించడంతో శౌచాలయాలు, ప్రవహరీ తదితర వసతులు అందుబాటులోకి వచ్చాయి. ❑

# ఉద్యోగంలో ఎదగాలా?



ఉద్యోగం ఆర్థిక వెసులుబాటు కలిగిస్తుంది. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. సంతోషాన్నీ, సంతృప్తినీ ఇస్తుంది. గుర్తింపు తెచ్చిపెడుతుంది. ఇన్ని లాభాలు చేకూర్చే ఉద్యోగంలో ఉన్న స్థితిలోనే ఉండిపోలేం కదా! మరింత ఉన్నతి సాధించే క్రమంలో ఈ సూత్రాలు పాటించమంటున్నారు కెరియర్ కౌన్సెలర్లు...

- తోటి ఉద్యోగులు మీలాగే ఉండాలని ఆశించొద్దు. ఒకరికి సలహాలివ్వాలని చూడొద్దు. మంచికి పోయినా పెడార్థాలు తీసేవారు ఉంటారని గుర్తుంచుకోండి. మీ వరకూ మీరు ఎంత నాణ్యమైన ఉత్పాదకతను ఇవ్వగలరో ఆలోచించి ప్రణాళికతో, నిబద్ధతతో పనిచేయండి.
- ఏ రంగంలోనయినా ప్రోత్సహించి సాయం అందించేవారితోబాటు నిరుత్సాహపరుస్తూ అవరోధాలు కలిగించేవారూ ఉంటారు. అలాంటివారి మీద కోపతాపాలు వద్దు. అప్రమత్తంగా ఉంటూ లక్ష్యం దిశగా సాగండి.
- ఉద్యోగం ఇష్టంగా కాకుండా భారంగా అనిపించిందంటే ఎదుగుదల మీద ధ్యాస తగ్గుతుంది. శారీరక, మానసిక ఆరోగ్యమూ దెబ్బతినే ప్రమాదముంది. కనుక చేసే పనుల్లో ఎప్పటికప్పుడు సులవైన మార్గాలు కనిపెట్టండి.
- సహోద్యోగులు లేదా పై అధికారుల విషయంలో మీకేదైనా అసంతృప్తి ఉన్నా.. ఆ విషయాలు చర్చకు పెట్టొద్దు. అవి చిలవలు పలవలై మీమీద సదభిప్రాయాన్ని పోగొడతాయి.
- ఎంత సమర్థంగా చేస్తున్నా ఒక్కోసారి ఆశించిన ఫలితం రాకపోవచ్చు. అడ్డంకులు ఎదురవ్వొచ్చు. మన నడిచే దారిలో ముళ్లూ రాళ్లూ ఎదురైనంతలో డీలాపడి వెనక్కెళ్లం కదా! ఉద్యోగమైనా అంతే. తెలివిగా దాటుకుంటూ ముందుకెళ్లాలి.
- ముందుగా లక్ష్యాలను నిర్దేశించుకుంటే వాటిని ఎలా చేరాలో స్పష్టత వస్తుంది. సునాయాసంగా గమ్యం చేరిపోతామని ఊహల్లో తేలిపోవద్దు. ఏవైనా ఆటంకాలూ ఎదురైనంతలో నిరాశచెందక పట్టుదలగా ప్రయత్నించాలి.
- పనిలో మూసవిధానానికి స్వస్తి చెప్పండి. లేదంటే ఎదుగుదల ఉండదు. ఎప్పటికప్పుడు ఇంకా కొత్తగా ఏం చేయొచ్చో ఆలోచించండి.
- తోటి ఉద్యోగులతో విభేదాలు వస్తే ఆ విషయాన్ని వారితోనే చర్చించండి. విషయం తేటతెల్లమవుతుంది. అంతే తప్ప తొందరపడి ఉద్యోగం మానేయొద్దు. అశాంతిని కొనితెచ్చుకోవద్దు. ❑

# అందమైన నర్తించే నగలు !







ఈ కాలపు అమ్మాయిల అభిరుచుల్ని ఆకళింపు చేసుకొని విభిన్న రకాలైన నగలు/యమాక్సెసరీస్‌ని రూపొందిస్తున్నారు డిజైనర్లు. ఇలా ప్రత్యేకమైన థీమ్స్‌తో రూపొందించిన ఆయా నగలు కూడా అతివల మనసు దోచుకుంటున్నాయి. ఈ క్రమంలోనే డ్యాన్సింగ్ థీమ్‌తో రూపొందించిన ఆభరణాలూ మగువల్ని నలుగురిలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించేలా చేస్తున్నాయి. బుట్టబొమ్మలా డ్యాన్స్ చేస్తున్నట్లుగా రూపొందించిన చెవిదిద్దులు, పెండెంట్స్, బ్రూచ్ పిన్స్, ఉంగరాలు, బ్రేస్‌లెట్ బ్యాంగిల్స్.. వంటివెన్నో ఆకర్షణీయంగా తయారుచేస్తున్నారు డిజైనర్లు. వీటిలోనూ రోజ్‌గోల్డ్‌తో పూత పూసినవి, రంగురంగుల రాళ్లు/ముత్యాలు/నవరత్నాలు.. వంటివి పొదిగినవి, క్లాత్ జ్యుయలరీ తరహావి.. ఇలా విభిన్న డిజైన్లలో రూపొందించిన ఈ నగలు అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి. అటు సంప్రదాయ దుస్తుల పైనే కాదు.. ఇటు ట్రెండీ అవుట్‌ఫిట్స్‌పైనా ఇట్టే నప్పుతోన్న ఈ నగల్ని ఇష్టపడని అమ్మాయి ఉండరంటే అతిశయోక్తి కాదు. అలాంటి కొన్ని స్టైలిష్ డ్యాన్సింగ్ జ్యుయలరీ పీసెస్‌పై మీరూ ఓ లుక్కేసేయండి ! ❑















# చేతిలో చెయ్యేసి..

జీవిత సగభాగమైన వారి హృదయంలో పూర్తి స్థానాన్ని పొందాలంటే భాగస్వామికి నూరేళ్లపాటు కలిసి నడుస్తానన్న భరోసానివ్వాలని చెబుతున్నారు నిపుణులు. జీవితమంతా తోడుగా నిలుస్తామని చేతిలో చేయ్యేసి చెప్పే ప్రయాణంతో అవతలివారి మనసును కొల్లగొట్టొచ్చంటున్నారు. ఒకరికొకరు మనసిచ్చి పుచ్చుకోవడంలో చేసుకొనే బాసలు, చెప్పుకొనే ఊసులు శాశ్వతం కావాలి. అప్పుడే ఆ ప్రేమ వందేళ్లైనా సజీవంగా ఉంటుంది. అలా జరగాలంటే ఇరువురి ప్రేమలోనూ నిజాయితీ ఉండాలి.

**ఆ ఇరువురూ..** ఎదుటివారికిచ్చిన మాటను తప్పకూడదు. జీవితభాగస్వామి నమ్మకాన్ని వమ్ము చేయకూడదు. అంతేకాదు, వారిపట్ల ఉండే ప్రేమలో అంకితభావం నిండి ఉండాలి. ప్రతి అనుభవం, అనుభూతినీ కలిసి పంచుకుందామనుకొని ఒట్టేసుకుంటే చాలు. ఆ బంధం శాశ్వతమవుతుంది.

**కలిసి..** సంతోషంలో మాత్రమే భాగస్వామ్యాన్ని కోరుకోకూడదు. కష్టాలు, సమస్యలెదురయ్యే సందర్భాల్లోనూ ఒకరికొకరు తోడుగా నిలబడి పోరాడదామనుకోవాలి. అప్పుడే అవి వచ్చినంత వేగంగా దూదిపింజల్లా మాయమవుతాయి. అసలైన ప్రేమలో గౌరవం నిండి ఉంటుంది. మనసంతా నింపుకొన్నామని అనుకుంటే సరిపోదు. వారికిచ్చే గౌరవమర్యాదలోనే ఎంత ప్రేమను పంచుతున్నామో అర్థమవుతుంది. క్లిష్టమైన సందర్భాల్లో చేతిలో



చేయివేసుకొని ఒకరికొకరు ఎదుటివారి మనసుకు దగ్గరగా జరిగి, తోడుగా నిలిస్తే చాలు. ఆ ఇరువురినీ ఒంటరితనం బాధించదు. ఎటువంటి సమస్యనైనా కలిసి ఛేదించగల ధైర్యం వస్తుంది. కష్టాలు రావడా నికి కూడా భయపడతాయి.

**ఇరువురూ...** అనారోగ్యాలు, ఆందోళన, ఒత్తిడి వంటివి దరిచేరకుండా ఇరువురూ కలిసి పోరాడదామనే లక్ష్యాన్ని ఒట్టుగా వేసుకోవాలి. వాటి కోసం జాగ్రత్తలను పాటించడానికి ఇద్దరూ సిద్ధపడాలి. ఆరోగ్యపరిరక్షణను సవాల్‌గా తీసుకోవడానికి భాగస్వామితో కలిసి అడుగులేయాలి. కలిసి ప్రయత్నిస్తే దేన్నైనా సాధించొచ్చని తెలుసుకోవాలి. ఒకరి చేయి మరొకరు వీడకుండా ఉంటూ.. నిండైన ఆరోగ్యం మన సొంతం అనుకొంటే, ఏ అనారోగ్యం దరికి రాదు. కలిసి వేసే ప్రతి అడుగూ సంతోషంతో నిండుతుంది. జీవిత భాగస్వామికి ఎప్పటికప్పుడు తాజాగా తీయని ప్రేమను అందించగలిగితే. ఆ ఇరువురి జీవితం నందనమవనమవుతుంది. ఆ జంట అనుబంధం మాటలకందని భావమవుతుంది. ❑

## చెలి చిట్కా

బాదంపప్పు ఎక్కువకాలం తాజాగా ఉండాలంటే.. వాటిని నిల్వ చేసే డబ్బాలో రెండు మూడు చెంచాల పంచదార వేయండి.



## సూపీ నూడుల్స్

కప్పు, క్యాబేజి తురుము – అరకప్పు, క్యారెట్ – ఒకటి, ఉల్లిపాయ – ఒకటి క్యాప్సికమ్ – ఒకటి, పచ్చి బఠాణీలు–రెండు చెంచాలు, నీల్లు – లీటరు, సన్నగా తరిగిన వెల్లుల్లి పలుకులు – చెంచా, ఉప్పు – చెంచా, మిరియాలపొడి – చెంచా, మొక్కజొన్నపిండి – చెంచా, తరిగిన ఉల్లిపొరక – చెంచా.

**తయారీ విధానం :** పచ్చి బఠాణీలు, ఉల్లిపొరక తప్పించి మిగతా కాయగూరలు, వెల్లుల్లి పలుకులని కుక్కర్‌లో రెండు విజల్స్ వచ్చేంతవరకూ ఉడికించుకోవాల. కుక్కర్ మూత తీసి కాయగూర ముక్కలని వడకట్టి పక్కన పెట్టకోవాలి. కాయగూరలు ఉడికించిన నీటిలోనే పచ్చి బఠానీలు, నూడుల్స్, ఉప్పు, మిరియా లపొడి వేసుకుని ఉడికించుకోవాలి. కొద్దిగా నీల్లు తీసుకుని అందులో మొక్క జొన్నపిండి వేసి కలిపి ఉడుకు తున్న నూడుల్స్‌లో వేసు కోవాలి. కొద్దిగా చిక్కగా మార గానే కాయగూర ముక్కలు, ఉల్లిపొరక వేసుకుంటే సూపీ నూడుల్స్ సిద్ధం. ❑



# చదువులో లోపాలను సరిదిద్దండి


## వ్యథ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న :** మా అమ్మాయి చదువంటే భయపడిపోతున్నది. కళ్ళు పెద్దవి కడుపు చిన్నది అన్నట్టు ప్రవర్తిస్తోంది. అంటే ఐఐటిలో సీటు సాధించి గొప్ప ఇంజనీర్ కావాలని లక్ష్యం పెట్టుకున్నది. అయితే ఇంటర్ మొదటి సంవత్సరం పాస్ కావడమే కష్టం అన్నట్టు ఉంది. కాలేజీలో చెప్పేది అర్థం కావడం లేదని ఏడుస్తున్నది. మ్యాథ్స్, ఫిజిక్సు, కెమిస్ట్రీ మూడు కష్టంగా ఉన్నాయని అంటున్నది. పోనీ అలా అయితే గ్రూపు మార్చి ఆర్ట్సు సబ్జెక్టులు చదవమంటే ససేమిరా అంటున్నది. ఎలాగైనా ఐఐటిలో సీటు సాధించాలి అంటున్నది. ఈ నేపథ్యంలో ఇప్పటికే రెండు కాలేజీలు మార్చిము. అయినా ఆమెలో మార్పు రావడం లేదు. రోజు కాలేజీ నుంచి ఇంటికి రాగానే ఏడుస్తోంది. ఇంట్లో అందరిపైన కోపం ప్రదర్శిస్తోంది. సరిగా అన్నం తినడం లేదు. రోజు రోజుకు చిక్కిపోతున్నది. చేతులు, కాళ్ళు, శరీరం చమటతో తడిచిపోయిచల్లబడుతున్నది. బరువు కూడ బాగా తగ్గి 38 కిలోలు ఉన్నది. ఇప్పుడు మరొక పేరున్న కాలేజీలో చేర్పించమని మొండికేస్తున్నది. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా దేవుని ఫోటోలు కనిపించినా, గుడి ముందు వెళ్లినా నోటితో గొనుగుతుంటుంది దేవుళ్లను తిడుతుంది. అది తప్పని చెపితే వారి వల్లనే కదా తనకు చదువు రావడం లేదని విమర్శలు చేస్తుంది. మాకు ఒకతే అమ్మాయి మేము వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నాము. నేను, మావారు డిగ్రీ వరకు చదువుకున్నాము. అయితే ఉద్యోగాలు దొరకనందున ఉన్న పొలం చూసుకుంటూ, పది ఆవులు పెంచుకుంటున్నాము. మేము బాగా చదవకపోవడంవల్ల ఉద్యోగాలు రాలేదని ఆమెను చక్కగా చదివిస్తే మంచి ఉద్యోగం వస్తుందని భావించాము. అందుకని చిన్నప్పటి నుంచి ఆమెకు మంచి లక్ష్యాలు ఎంచుకోమని చెప్పేవాళ్లము మేము ఆమెను డాక్టరు చేయాలని తలపోశాము. అయితే ఆమె ఇంజనీరు కావాలని లక్ష్యంగా పెట్టుకున్నది. దీంతో ఐఐటి లేదా ఎన్ఐటిలో సీటు సాంధించాలని లక్ష్యంగా పెట్టుకోమని చెప్పాము. అయితే ఇప్పుడు ఆమె ఆ లక్ష్యం సాధించలేనన్న భయం పెంచుకుని బాధపడుతున్నది. సానుకూలంగా ఆలోచించమని, ఓటమే విజయానికి పునాది అని ప్రేరణ కల్పించినప్పటికీ ఆమెలో మార్పు రావడం లేదు. ఆత్మవిశ్వాసం కృషి పట్టుదల లక్ష్యసాధనకు మూలమని చెప్పినప్పటికీ ఆమె ఆత్మన్యూనతతో కొట్టుమిట్టాడుతున్నది. ఇటీవల ప్రముఖ రచయితలు రాసిన పుస్తకాలు తెచ్చి ఇచ్చాము. అవి చదివి ధైర్యంగా ముందుకు వెళ్లమని చెప్పినప్పటికి ప్రయోజనం లేకపోతున్నది. రోజు రోజుకు చిక్కిపోతున్నందున ఆకలి వేయడానికి బరువు పెరగడానికి మంచి మందులు ఇమ్మని డాక్టరును కలిశాము. ఆయన అన్ని విని సైకాలజిస్టుకు చూపమని సలహా ఇచ్చారు. మానసిక ఒత్తిడివల్ల ఆకలి క్షీణించిందని చెప్పారు. అయితే ఏదో మందులు ఇచ్చి క్రమం తప్పకుండా వాడమన్నారు. చదువు రాకపోతే సైకాలజిస్టు ఏమి చేస్తారో నాకు అర్థం కావడం లేదు. ఈ దశలో మా అమ్మాయికి ధైర్యం రావాలంటే ఏమి చేయాలో సూచించండి. **- ఒక సోదరి, రాయచోటి**

**జవాబు:** అమ్మా మీ అమ్మాయి లక్ష్యం మంచిదే. మీ ప్రోత్సాహం కూడ మంచిదే. మీరే కాదు ప్రతి తల్లి, తండ్రి కూడ తమ పిల్లలను బాగా చదివించి గొప్పవారిని చేయాలని కలలు కంటారు. అయితే పిల్లలు శక్తి సామర్థ్యాలు, తెలివితేటలను సరిగా అంచనా వేయడంలో కొందరు విఫలమవుతుంటారు. సమాజాన్ని, తెలిసిన వారిని చూసి ఏలాని, చదువు లేదా వృత్తి, ఉద్యోగాలు గొప్పవనుకుంటారు. వాటిని పిల్లలపై రుద్దడానికి ప్రయత్నిస్తారు. పిల్లలు కూడా తమ స్థాయి తెలుసు కోకుండా లక్ష్యాలు నిర్దేశించుకుంటారు. ఇక కాలేజీలు, చదువు చెప్పే లెక్చరర్లు, టీచర్లు కొందరు గుడ్డిగా పాఠాలు చెప్పడానికి పరిమితం అవుతున్నారు. పాఠాలను అర్థమయ్యేలా చెప్పడం కంటే బట్టీ పట్టించడానికే ఎక్కువ శ్రమ పడుతుంటారు. దీనివల్ల చదువులో మూల సూత్రాలు అర్థం కాక చదివిన పాఠాలను అర్థం చేసుకోలేక పలువురు విద్యార్థులు ఇబ్బంది పడుతుంటారు. కొంతమందికి బట్టీపట్టడం సులభంగా ఉంటుంది. అయితే అలాంటి వారు కూడ ఉన్నత చదువులు చదివేటప్పుడు ఇబ్బందులు పడు తుంటారు. అయితే కొందరు మాత్రం తమ లోపాలను గుర్తించి, మూల సూత్రాలను తిరిగి నేర్చుకుని చదువులో రాణిస్తుంటారు. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమెలో ఉన్నత మైన లక్ష్యం ఉంది. అయితే ఆమెకు పాఠాలు సరిగా అర్థం కావడం లేదని తెలుస్తున్నది. దీనివల్ల ఆమెలో విసుగు, భయం, ఆందోళన, ఒత్తిడి పెరిగి పోతున్నది. ఒత్తిడివల్ల ఆకలి మందగించడం, నిద్రపట్టక పోవడం, ఏడవడం జరుగుతున్నది. అలాగే ఆమె దేవుళ్ళను చూసి గొనగడాన్ని బట్టి చూస్తే ఆమెలో అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ కూడ ఉన్నట్టు భావించాలి. కాబట్టి ముందు ఆమెకు కౌన్సెలింగ్ చేయించండి. అదే సమాయంలో మంచి లెక్చరర్ల ద్వారా చదువులో సమస్యలను తొలగించండి. చదువులో మెళుకువలను నేర్పించండి. దీంతో పాటు రోజు కొద్దిసేపు శారీరక వ్యాయామాలు చేయించడం మంచిది. సమతుల ఆహారం, సరిపడ నిద్ర, ఒత్తిళ్ళ నిర్వహణ కూడ అవసరమని గుర్తించండి. పాఠాలు అర్థమైతే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని గుర్తించండి. తరువాత లక్ష్యసాధన సులవు అవుతుంది. ❑




# కాకా పురాణిక్

ఆధ్యాత్మికం

సాయిబాబా షిరిడీ గ్రామాన్ని విడిచి (దగ్గరనున్న ఒకటి, రెండు గ్రామాలకుతప్ప) ఎక్కడకూ పోయినట్లు దాఖలాలులేవు. కానీ, ఇతర ప్రదేశాలలో జరిగే సంగతులు ఆయనకు తెలుసును. ఇతర సద్గురువులను గూర్చి కూడా తెలుసు. తెలియచేయటమేకాదు, భౌతిక రూపాలు మాత్రమే వేరు అని సాయి తెలియచేస్తారు. ధోపేశ్వర్‌లో కాక పురాణిక్ అనే మహనీయుడు ఉండేవాడు. డాక్టర్ పండిత్ ఆయన భక్తుడు. పండిత్ ఒకసారి షిరిడీకి వచ్చి సాయి బాబాకు త్రిపుంద్ర రేఖలు దిద్ది, కంఠానికి చందనం పూసాడు. సాయికి అంతకు ముందు ఎప్పుడూ అలా చేయలేదు. అలా చేయనివ్వటానికి కారణాన్ని దాదా కేల్కర్ అడగగా 'నేను (పండిత్) బ్రాహ్మణుడను, బాబా ముసల్మాన్ కదా ఎలా పూజించటం అని సంకోచించకుండా, తన గురవైన కాక (పురాణిక్)గా భావించి పూజించాడు. అని సాయి చెప్పాడు. హరి వినాయక్ సాఠే పూనాలో ఉన్నత ప్రభుత్వోద్యోగిగా ఉన్నాడు. ఆ సమయంలో కాకా పురాణిక్ పూనాకు వచ్చి, దేవ్ అనే భక్తుని ఇంట్లో ఉన్నాడు. సాఠే, కాకా పురాణిక్‌ను తన గృహానికి విచ్చేయమని కోరాడు. తీరుబడి లేనందువల్ల రాలేనని సున్నితంగా చెప్పారు కాక పురాణిక్. సాఠే ఆఫీసుకు వెళ్ళాడు. వెంటనే కబురు వచ్చింది కాకా పురాణిక్ నుండి సాఠేకు. ఆ కబురు విన్న వెంటనే కాకా పురాణిక్ తన గృహానికి వచ్చేందుకు రవాణా సౌకర్యాన్ని కలుగచేశాడు. సాఠే గృహానికి చేరాడు. కాకా పురాణిక్ కేడా వేంచేశారు. సాఠే ముక్కుసూటి మనిషి, అందరితోను సూటిగా మాట్లాడతాడు. 'హమహారాజ్, ఉదయం అడిగితే నేను రాలేనని చెప్పారు గదా! ఇంతలో మనసు మార్చుకుని వచ్చారు. కారణం ఏమిటి? అడిగాడు సాఠే కాకా పురాణిక్‌ను. సాఠే ఇంట్లో తగిలించి ఉన్న సాయిబాబా ఫోటోను చూపిస్తూ, కాకా పురాణిక్ 'నేను మీ ఇంటికి వచ్చి, నిన్ను చూసేదాక, మీరు (సాయిబాబా) నన్ను నిలువనీయలేదు' అన్నారు. కాక పురాణిక్ మాఘ శుద్ధ త్రయోదశినాడు (ఫిబ్రవరి చివరిలో) శరీరాన్ని విడిచారు. ఆ సద్గురువులను స్మరించి, తరించెదము గాక!

**- యం.పి.సాయినాథ్**





# సిరీస్ కోసం రెండు జట్లు అమీ తుమీ



## నేడు అమ్మదాబాద్‌లో బోర్డర్‌గవాస్కర్‌ట్రోఫీ చివరిటెస్ట్

**అమ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో నాలుగో టెస్టుకు భారత్ సిద్ధం అవుతోంది. ఆసీస్ కూడా సిరీస్‌ను సమంచేయాలన్న పట్టుదలతో ఉంది. సిరీస్‌ను కైవసంచేసుకోవాలంటే టీమిండియా విధిగా గెలవాలి లేదా డ్రాగా ముగియాలి. అదేసమయంలో ఆస్ట్రేలియాకు తప్పక నెగ్గాల్సి న పరిస్థితి. ఇక ఈ మ్యాచ్ అమ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానుంది.

ఈమ్యాచ్‌కోసం భారత్ రెండు మార్పులుచేసే ఛాన్స్ ఉంది. బ్యాట్‌తో విఫలం అవుతున్న వికెట్ కీపర్ శ్రీకర్‌భరత్, శ్రేయస్ అయ్యర్‌లను పక్కటనపెట్టి వారిస్థానాల్లో సూర్యకుమార్‌యాదవ్ ఇషాన్‌కిషన్‌లను తుదిజట్టులోకి తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు సమాచారం. ఇక పిచ్‌లో కూడా మార్పులు ఉండే అవకాశం ఉంది. తొలిమూడు టెస్టులు స్పిన్‌ట్రాక్‌పై జరగ్గా నాలుగో టెస్టుకోసం ఆల్‌రౌండ్ వికెట్‌ను సిద్ధంచేస్తున్నట్లు తెలుస్తోంది. తొలిరెండురోజులపాటు బౌన్స్ ఉండటంతో చివరిరెండురోజులు స్పిన్నర్లకు అనుకూలించేలా పిచ్‌ను సిద్ధంచేసినట్లు తెలుస్తోంది. ఇక ఈమ్యాచ్‌కోసం రెండు పిచ్‌లను సిద్ధంచేసారు. పేస్‌ట్రాక్‌ను రెడీచేస్తేమాత్రం భారత్‌ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగుతుంది. ఆసందర్భంగా శ్రేయస్ అయ్యర్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో నేరుగా ఫైనల్‌కు చేరాలంటే భారత్ విధిగా చివరి టెస్టులో గెలిచి తీరాలి. డ్రాచేసుకున్నా ఓడినా భారత్ ఫైనల్‌కు చేరే అంశం.

న్యూజిలాండ్, శ్రీలంక జట్లమధ్య జరిగే సిరీస్ ఫలితంపై ఆధారపడి ఉంటుంది. మూడో టెస్టులో నెగ్గిన ఆసీస్ ఇప్పటికే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో తుదిపోరుకు అర్హత సాధించింది. నాలుగో టెస్టులోభారత్ ఒకవేళ ఓడితే అప్పుడు కివీస్‌చేతిలో శ్రీలంక టెస్టుసిరీస్‌ను ఓడాలిస ఉంటుంది. ఇక టీమిండియా తుదిజట్టు రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, ఛతేశ్వర్‌పూజారా, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, జడేజా, అక్షర్‌పటేల్, అశ్విన్, ఉమేశ్‌యాదవ్,సిరాజ్‌లున్నారు.

## సిరీస్ డ్రాగా ముగిసినా మేం బేఫికర్

### ఆసీస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్




**మోతేరా:** భారత గడ్డపై జరుగుతున్న నాలుగు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని డ్రాచేసుకున్నా చాలని ఆస్ట్రేలియా టీమ్ తాత్కాలిక కెప్టెన్ స్టీవ్‌స్మిత్ పేర్కొన్నాడు. గురువారంనుంచి గుజరాత్‌లోని మోతేరా స్టేడియంలో నాలుగోటెస్టు ప్రారంభం నేపథ్యంలోస్టీవ్‌స్మిత్ వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. తొలిరెండు టెస్టుల్లోభారత్, మూడో టెస్టులో ఆసీస్ విజయం సాధించాయి. ప్రస్తుతం 1:2తో సిరీస్‌లో వెనకబడిన ఆసీస్‌టీమ్ చివరిటెస్టులో గెలిస్తేనే సిరీస్ డ్రా అవుతుంది. తల్లి ఆరోగ్యం క్షీణించడంతో ఆసీస్ కెప్టెన్ కమిన్స్ స్వదేశానికి వెళ్లిపోయాడు. దీనితోనాలుగోటెస్టులోను కెప్టెన్‌గా టీమ్‌ను స్మిత్‌నడిపిస్తున్నాడు. భారత్‌గడ్డపై టీమిండియాతో రెండు టెస్టుల్లో గెలవడం ఏ జట్టుకైనా చాలా పెద్దరికార్డు అని, కానీ సిరీస్ ప్రారంభంలో మేం గెలిచే అవకాశాలు సృష్టించుకోలేకపోయామన్నారు. వాస్తవానికి ఆసీస్‌కంటే భారత్‌కే ఇపుడు చివరిటెస్టులో గెలుపు అవసరమని, సిరీస్‌లో 2:1తో ఆధిక్యంలో ఉన్న టీమిండియా ఆహ్మదాబాద్ టెస్టులో గెలిస్తే ఐసిసి వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్త్‌ని ఖరారుచేసుకుంటుంది. ఒకవేళ ఓడితేమాత్రం న్యూజిలాండ్, శ్రీలంక మధ్యజరిగే రెండు టెస్టుల సిరీస్‌పలితంపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆసీస్‌జట్టు ఫైనల్ బెర్తును ఖరారుచేసుకుంది. అందువల్లనే చివరిటెస్టులో ఆసీస్ చెలరేగిపోయే అవకాశం కూడా లేకపోలేదు.

# పీలే ఆస్తుల్లో 70% పిల్లలకే!






**బ్రాసిలియా:** బ్రెజిల్ లెజండరీ ఫుట్‌బాల్ ఆటగాడు పీలే గత ఏడాది డిసెంబరులో కన్నుమూసిన సంగతి తెలిసిందే. తాజాగా పీలేకు సంబంధించిన ఆస్తుల పంపకాలు లాయర్ల సమక్షంలో కుటుంబసభ్యులకు అప్పగించారు. పీలే కోరికమేరకు వీలునామాలో ఆస్తిలో 30శాతం ఆతని భార్యకు చెందితే మిగిలిన 70శాతం వాటా ఆయన పిల్లలకు పంచాడని తేలింది. పీలే మొత్తం మూడు వివాహాలుచేసుకోగా ఇద్దరితో విడిపోయాడు. చివరిగా 2010నుంచి మార్సియా సిబెలే హోకితో సంబంధం కొనసాగించాడు.

2016లో ఆమెను పెళ్లిచేసుకున్నాడు. పీలే తుదిశ్వాసవరకూ మార్సియా ఆతని పక్కనే ఉండి సపర్యలుచేసింది. అందుకు మరణానంతరం తన ఆస్తిలో 30శాతం వాటా ఇవ్వాలని వీలునామారాసాడు. పీలే చివరిరోజుల్లో గడిపిన గౌరోజాలోని మాన్షన్ హౌస్ విల్లా మార్సియాకు వెళ్లింది. సావోపోలోలోని రిసార్టుకూడా ఆమెకే దక్కుతుంది. మిగిలిన 70శాతం ఆస్తులు పీలే పిల్లలు పంచుకుంటున్నారు. పీలేకు ఏడుగురు పిల్లలు ఉన్నారు. ప్రపంచానికి పరియంలేని మరో కుమార్తెకూడా వీరితో సమానంగా ఆస్తిని పంచుకుంటున్నది. 70శాతం ఆస్తులను ఎనిమిది మంది సమానంగా పంచుకోవాలని రాసాడు. ఆప్రకారమే ఆస్తుల పంపకాలు జరుగుతాయని లాయర్లు తెలిపారు.

## బుమ్రాకు న్యూజిలాండ్‌లో సర్జరీ పూర్తి



**న్యూఢిల్లీ:** టీమిండియా అగ్ర శ్రేణి ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాకు న్యూజిలాండ్ లోశస్త్రచికిత్స పూర్తి అయిం ది. 2019 నుంచి వెన్నుగాయంతో బాధపడుతున్న బుమ్రా గడచిన ఆరునెలలుగా క్రికెట్‌కి దూరంగా ఉంటున్నా డు. దాంతో వెన్నుగాయం సమస్య పూర్తిగా తొలగిపోవాలంటే సర్జరీ ఒక్కటే మార్గమని వైద్యులు సూచించడంతో ఇటీవల న్యూజిలాండ్‌కువెళ్లిన బుమ్రా సర్జరీ చేయించుకున్నాడు. సెంట్రల్ కాంట్రాక్టుప్లేయర్ కావడంతో ఈస ర్జరీ ఖర్చుమొత్తం బిసిసిఐ భరిస్తోంది. న్యూజి లాండ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రోవన్ స్కౌటె న్ పర్యవేక్షణలో బుమ్రాకి సర్జరీ విజయవం తంగాపూర్తి అయినట్లు బిసిసిఐ ప్రకటించిం ది. బుమ్రా కనీసం ఒక ఆరునెలలు క్రికెట్‌కి దూరంగా ఉండాలి. మార్చి 31నుంచి ప్రారం బం అయ్యే ఐపిఎల్ 2023తోపాటు పాక్‌గ డ్డపై జరగాల్సి ఉన్న ఆసియాకప్ 2023కి కూడా బుమ్రా దూరంఅవడం ఖాయమని తెలుస్తోంది. భారత్ వేదికగా ఈఏడాది అక్టోబరునవంబరులో వన్డేప్ర పంచకప్ జరగనుంది. ఈ టోర్నీ టూమ్‌కి బుమ్రా ఫిట్‌నెస్ సాధించే అవకాశం ఉంది. బిసిసిఐ టార్గెట్‌కూడా బుమ్రాని వరల్డ్‌కప్‌టైమ్‌కి ఫిట్‌గా ఉంచాలని తెలుస్తోంది. గత ఏడాది జరిగిన ఆసియా కప్ 2022, టి20 వరల్డ్‌కప్2022లో బుమ్రా లేకపోవడంతో భారత్ జట్టు బౌలింగ్‌లో బలహీనంగా కనిపించింది.



## నేనుకూడా ఉమన్ ప్రీమియర్‌లీగ్‌కు వెళతా!


### బాలీవుడ్‌నటి సైయామి ఖైర్

**ముంబయి:** మహిళా క్రికెట్ ఫీవర్ ప్రతి ఒక్కరికీ పాకింది. తొలిసారిగా బిసిసిఐ ఆధ్వర్యంలో మహిళల ప్రీమియర్‌లీగ్ జరుగుతుంఒది. కొత్తతరం చిన్నారులు క్రికెట్‌ను కెరీర్‌గా మలుచుకోడానికి ఈ లీగ్ అక్కరకొస్తుందని క్రీడా విశ్లేషకులు చెపుతున్నారు. సంపాదనతోపాటు క్రేజ్‌ను కూడా దక్కించుకున్నారు. తాజాగా ఒక బాలివుడ్ క్వీన్ కూడా వచ్చే ఏడాది వుమన్‌ప్రీమియర్‌లీగ్ సెలక్షన్‌కు వెళతానని వెల్లడించింది. అంతేకాకుండా తానుప్రాక్టీస్‌చేస్తున్న విడియోను తన సోషల్‌మీడియా ఖాతాలో షేర్‌చేసింది. బాలివుడ్‌నటి సైయామి ఖేర్ తెలుగులో సాయిధరమ్‌తేజ్ తొలిసినిమా రేయ్ హీరోయిన్. నాగార్జునతో వైల్డ్‌డాగ్‌చిత్రంలోనూ నటించింది. హిందీ మరాఠి భాషల్లోను సినిమాలుచేసింది. తాజాగా తన స్నేహితులతోకలిసి క్రికెట్‌ప్రాక్టీస్‌చేస్తున్న విడియోను సోషల్‌మీడియాలో పోస్టుచేసింది. ఇపుడు 11 మందిని జట్టుగా కట్టి ఆడుతున్నానని, మహిళల ప్రీమియర్‌లీగ్‌చూడటం ఆనందంగా ఉంది. నా చిన్ననాటికలను నిజంచేసుకోడానికి ఎలాంటి షూటింగ్‌లు లేకపోతే వచ్చే ఏడాది వుమన్‌ప్రీమియర్‌లీగ్ సెలక్షన్‌కోసం వెళ్తానని ప్రకటించింది

# వాణిజ్యం

## పదోన్నతుల్లో గూగుల్ సెన్సేషన్

**వాషింగ్టన్, మార్చి 8:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెక్ కంపెనీలు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. ఈ క్రమంలో ఉద్యోగుల విషయంలో కంపెనీలు ఆచితూచి అడుగు వేస్తున్నాయి. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా యుఎస్ టెక్ దిగ్గజం గూగుల్ ఇటీవలి కాలంలో అనేకమంది ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా ప్రమోషన్ల విషయంలో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ యేడాది తక్కువ మందిని సీనియర్ స్థానాలకు ప్రమోట్ చేయనున్నట్లు ఇప్పటికే ఉద్యోగులకు వెల్లడించినట్లు సమాచారం. ప్రమోషన్ ప్రక్రియ మేనేజర్ నేతృత్వంలో ఉండనుంది. గత సంవత్సరం ప్రక్రియకు సమానం ఉంటుంది. నియామకాలు నెమ్మదిగా ఉన్నందున ఎల్6, అంతకంటే ఎక్కువ స్థాయిలో తక్కువ ప్రమోషన్‌లు ఉండనున్నట్లు తెలుస్తోంది. గూగుల్ తీసుకొచ్చిన కొత్త పనితీరు సమీక్ష వ్యవస్థ గ్రేడ్‌ని అమలు చేస్తున్నందున ఈ పరిస్థితి వచ్చిందని తెలుస్తోంది. కంపెనీ వృద్ధికి అనుగుణంలో సీనియర్, నాయకత్వ పాత్రల్లో సరిపడా సంఖ్యలో గూగర్లను ఉండేలా చూడడమే కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇ-మెయిల్‌లో స్పష్టం చేసినట్లు సమాచారం. కంపెనీలో మిడిల్ మేనేజ్‌మెంట్ స్థాయిలో ఉద్యోగుల పనితీరు, ఉత్పత్తులను సమర్థవంతంగా తీసుకురాగల సామర్థ్యం గురించి ఆందోళనల నేపథ్యంలో ప్రమోషన్ల విధానంలో మార్పులకు కంపెనీ దిగిందని తెలుస్తోంది. అయితే కంపెనీ గత యేడాది దీనికి సంబంధించి ఒక అంతర్గత సర్వేను కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది. పదోన్నతి పొందాలనుకునే టెక్నికల్ ఉద్యోగుల 6-8 మధ్య తమను తాము స్వయంగా నామినేట్ చేసుకోవచ్చని గూగుల్ ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో పేర్కొంది. ఆర్థిక సంక్షోభం కారణంగా టెక్ దిగ్గజం భారీగా ఆదాయ కోతలను ఎదుర్కొంది. ఈ క్రమంలో జనవరిలో ప్రపంచవ్యాప్తంగా 12వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. అయితే తొలగించిన ఉద్యోగులకు స్థానిక చట్టాలకు అనుగుణంగా పరిహారాలను అందిస్తున్నట్లు అప్పట్లో వెల్లడించారు.




## ఫెడ్ రిజర్వ్ హెచరికలతో మార్కెట్లకు బ్రేక్

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఆర్థిక అస్థిరతలకు కారణమైన ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఫెడ్ చేస్తున్న చర్యలు మరింత వేగం పుంజుకోనున్నాయి. ఇకపై వడ్డీరేటు కూడా వేగంగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. తాజాగా ఫెడ్ చైర్మన్ రేట్ల పుంపు గురించి సంచలన ప్రకటన చేయడం ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తోంది. సెంట్రల్ బ్యాంకు పాలసీ రూపకర్తలు ఊహించిన దానికంటే వడ్డీరేట్ల పెంపు ఎక్కువగా ఉండే అవకాశంఉందని ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ హెచ్చరించారు. ఈ ప్రకటనతో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కుప్పకూలాయి. దీనికి తోడు డాలర్ భారీగా బలపడింది. తాజా ఎకనమిక్ డేటా ప్రకారం రానున్న కాలంలో వడ్డీరేట్ల పెంపు గతంలో ఊహించినదాని కంటే ఎక్కువగా ఉండనుందని పావెల్ హెచ్చరించారు. ఎకనమిక్ డేటా వేగవంతమైన పాలసీ టైటనింగ్ అవసరమని సూచించినట్లయితే, దానికి అనుగునంగా రెట్ల పెంపు వేగాన్ని పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పాలెల్ తెలిపారు. గత డిసెంబరులో ఫెడ్ అధికారులు టర్మినల్ రేటును 5.1శాతంగా నిర్ణయించారు. అయితే తాజాగా పావెల్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఇది రానున్న రోజుల్లో 5.5శాతం-575శాతం మధ్యకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. అయితే అంతిమంగా రేట్లు ఎంత వరకు పెరుగుతాయనే విషయాన్ని మాత్రం పావెల్ ప్రకటించలేదు. ద్రవ్యోల్బణం విషయంలో అమెరికా సెంట్రల్ బ్యాంకు తీసుకునే నిర్ణయాలను భారత్‌సహా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల సెంట్రల్ బ్యాంకులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటాయి. అయితే ఈసారి పావెల్ ప్రకటన చూస్తుంటే రేట్ల పెంపు 50 బేసిస్ పాయింట్ల వరకు ఉండవచ్చని తెలుస్తోంది.



## ఈవీలు పెరుగుతున్న కొద్దీ చైనాపై ఆధారపడాల్సిందే: జిటిఆర్ఐ

**న్యూఢిల్లీ, మార్చి 8:** దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ మద్దతుతో పాటు ప్రజలు కూడా పర్యావరణహితమైన వాహనాల కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పెరుగుతున్నా కొద్దీ చైనాపై ఎక్కువగా ఆధారపడాల్సి ఉంటుందని ప్రముఖ ఎకనామిక్ థింక్ ట్యాంక్ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) వెల్లడించింది. ముఖనంయగా భారత్ ముడి సరుకులతో పాటు బ్యాటరీ, మినరల్స్ ప్రాసెసింగ్ కోసం చైనాపై ఆధారపడాల్సి ఉంటుందని జిటిఆర్ఐ నివేదిక తెలిపింది. అంతేకాకుండా ఈవీల వల్ల బ్యాటరీ తయారీ, వినియోగం, రీసైక్లింగ్ పెరగడంతో కాలుష్యం కూడా అధికంగా పెరుగుతుందని నివేదిక అభిప్రాయపడింది. అంతర్జాతీయంగా ఉత్పత్తి అవుతున్న లిథియంలో 60శాతం చైనాలోనే ప్రాసెస్ అవుతోంది. ఇదికాకుండా 65శాతం కోబాల్ట్, 93శాతం మాంగనీస్‌లను ఆ దేశం ప్రాసెస్ చేస్తోంది. లిథియం అయాన్ సేల్స్‌లో వాడే కేథోడ్, యానోడ్లను చైనాకు చెందిన కంపెనీలు తయారు చేస్తాయి. ఈ క్రమంలో దేశీయంగా ఈవీల ఉత్పత్తి ఊపందుకుంటే ముడి సరుకుల కోసం చైనాపై ఆధారపడాల్సి ఉంటుందని నివేదిక వెల్లడించింది. ఇదే సమయంలో ఈవీల వల్ల భవిష్యత్తులో ఉపాధి అవకాశాలపై ప్రభావం ఉంటుందని, దిగుమతులు, విద్యుత్ వినియోగం పెరగడం, ప్రభుత్వ రవాణా నెమ్మదించడం, లిథియం లభ్యత వంటి అంశాల్లో సవాళ్లను పరిష్కరించే చర్యలు ఉండాలని జిటిఆర్ఐ సహ-వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాస్తవ చెప్పారు. ముఖ్యంగా ఈవీల్లో వాడే లిథియం, గ్రాఫైట్, కోబాల్ట్ వంటి ఖనిజాల వాడకం వల్ల వాటి వెలికితీత, ప్రాసెస్, రవాణా, నీటి కాలుష్యం వంటి అంశాలను మరువకూడదని అజయ్ పేర్కొన్నారు.



## మార్కెట్ వాటాలో మారుతి వెనుకంజ!

**చెన్నై, మార్చి 8:** ఈ యేడాది ఫిబ్రవరి నెలకు సంబంధించి రిటైల్ వాహన అమ్మకాల్లో గణనీయమైన వృద్ధి నమోదైన విషయం విదితమే. అందులో ప్రధాన వాహన తయారీ కంపెనీలైన మారుతీ సుజుకి, హ్యుండాయ్‌లు మార్కెట్ వాటా కోల్పోయాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఫాడా) ప్రకటనలో తెలిపింది. టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా ఇండియా కంపెనీలు తమ వాటాను పెంచుకు న్నాయి. తాజా ఫాడా రిటైల్ డేటా ప్రకారం గత నెల మారుతి సుజుకి మార్కెట్ వాటా 42.36 శాతం నుంచి 41.40 శాతానికి, హుండాయ్ వాటా 14.95 శాతం నుంచి 13.62 శాతానికి తగ్గాయి. ఇదే సమయంలో టాటా మోటార్స్ తన వాటాను 13.16శాతం నుంచి 13.57శాతానికి, మహీంద్రా గతేడాది 7.06శాతం నుంచి ఏకంగా 10.22 శాతంతో రెండంకెల వృద్ధిని, కియా ఇండియా 5.27 శాతం నుంచి 6.81శాతానికి మార్కెట్ వాటాను పెంచుకున్నాయి. వీటితో పాటు టయోటా కిర్లోస్కర్ మోటార్, స్కోడా ఆటో కూడా తమ వాటాలో గణనీయంగా వృద్ధిని సాధించాయి. హోండా, ఎంజీ మోటార్స్, నిస్సాన్, రెనాల్ట్ కంపెనీల వాటా తగ్గిందని ఫాడా పేర్కొంది.


## హాట్‌స్టార్‌లో హెచ్‌బిఒ కంటెంట్ క్లోజ్

**వాషింగ్టన్, మార్చి 8:** ప్రముఖ ఒటిటి ప్లాట్‌ఫాం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ యూజర్లకు బ్యాడ్ న్యూస్. ఇప్పటికే ఐపిఎల్ ప్రసారాలు దూరం కాగా, ఇప్పుడు హాలీవుడ్ సినిమాలు అందించే హెచ్‌బిఒ కంటెంట్ కూడా కనుమరుగు కానుంది. మార్చి 31 నుంచి ఈ ప్రసారాలు నిలిచిపోనున్నాయి. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఈ విషయాన్ని ధృవీకరించింది. హెచ్‌బిఒ కంటెంట్ ఇక హాట్‌స్టార్‌లో ఉండబోదని తెలిపింది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఇప్పటికే 10 భాషల్లో లక్ష గంటలకుపైగా అందుబాటులో ఉన్న టివిషోలు, సినిమాలు, ప్రధాన స్పోర్ట్స్ ఈవెంట్లను ఆనందించొచ్చని ట్వీట్‌లో పేర్కొంది. హెచ్‌బిఒ ఒరిజినల్ షోలను డిస్నీస్టార్ 2016 నుంచి ప్రసారం చేస్తోంది. ఇందుకోసం హెచ్‌బిఒతో 2015 డిసెంబర్‌లో ఒప్పందం చేసుకుంది. హాట్‌స్టార్ కాస్త 2020లో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌గా మారిన తర్వాత కూడా ఈ ఒప్పందం కొనసాగింది. ముఖ్యంగా హెచ్‌బిఒలో ప్రసారం అయ్యే గేమ్ ఆఫ్ థ్రోన్స్‌కు భారత్‌లో చాలా మందే అభిమానులు ఉన్నారు. అమెరికాలో ప్రసారం అయ్యే రోజే హాట్‌స్టార్‌లనూ అందుబాటులోకి వచ్చేది. వీటితో పాటు హెచ్‌బిఒలో అందుబాటులో ఉండే హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌లను వీక్షించేవారు. ఇకపై హాట్‌స్టార్‌లో ఆ కంటెంట్ లభించదు.




## చివరి నిమిషంలో స్టాక్ సూచీలకు లాభాలు

**ముంబై, మార్చి 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు, చివరి నిమిషంలో లాభాల్లోకి మళ్లాయి. వడ్డీరేట్ల పెంపుపై ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలతో అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల పవనాలు వీస్తున్నప్పటికీ, మన సూచీలు మాత్రం సానుకూలంగా ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 59,916.10 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 123.63 పాయింట్లు పెరిగి 60,348.09 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.95 పాయింట్లు లాభపడి 17,754.40 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి, ఐటివిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్, మారుతి సుజుకి, ఎస్‌బిఐ, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టైటాన్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రెండేళ్ల తర్జనభర్జనల తర్వాత డిహెచ్‌ఎఫ్‌ఎల్ ప్రమోటర్లయిన కపిల్ వాద్వాన్, ధీరజ్ వాద్వాన్‌లను ఐడిబిఐ బ్యాంకు ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించింది. బుధవారం ఐడిబిఐ బ్యాంకు షేరు 0.51 శాతం నష్టపోయి రూ.48.95 వద్ద ముగిసింది. అదానీ గ్రూపు కంపెనీల షేర్లు వరుసగా ఆరో రోజూరాణించాయి. రుణాల ముందస్తు చెల్లింపు, జీక్యూజీ పార్ట్‌నర్స్ మరిన్ని వాటాలను కొనుగోలు చేయనుందన్న సమాచారం నేపథ్యంలో కంపెనీ షేర్లు పుంజుకున్నాయి.




## ఎయిర్ ఇండియాలోనే మహిళా పైలట్లు ఎక్కువ

**న్యూఢిల్లీ, మార్చి 8:** టాటా గ్రూప్ యాజమాన్యంలోని విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తన 1,825 మంది పైలట్లలో 15శాతం మంది మహిళా పైలట్లు ఉన్నారని బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. అత్యధిక సంఖ్యలో మహిళా పైలట్లను కలిగిన ఏకైక విమానయాన సంస్థగా తాము అవతరించామని తెలిపింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థలోని ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాలలోని 90 కంటే ఎక్కువ విమానాలను మొతనంత మహిళలతోనే షెడ్యూల్ చేశామని, ఈ విమానాలను దేశీయ, అంతర్జాతీయ రూట్లలో నడుపుతున్నట్లు సంస్థ పేర్కొంది. పూర్తిగా మహిళలలో నడుస్తున్న ఈ 90కిపైగా విమానాల్లో ఎయిర్ ఇండియా నుంచి 40, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ గల్ఫ్ రూట్లో 10 అంతర్జాతీయ ఫ్లైట్లు, ఎయిర్ ఏసియా ఇండియాలోని 40కిపైగా విమానాలు దేశీయంగా ప్రయాణిస్తున్నాయి. అంతేకాకుండా ఎయిర్ ఇండియాలోనే మొత్తం సిబ్బందిలో 40 శాతానికిపైగా మహిళలు ఉన్నారని, 1825 మంది పైలట్లలో 275 మంది అంటే 15శాతం మహిళా పైలట్లతో ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో మహిళా పైలట్లు దేశంలో ఉన్నారని ఎయిర్ ఇండియా సిఇఒ, ఎండి క్యాంప్‌బెల్ విల్సన్ అన్నారు. ఇక ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాలలోని మొత్తం సిబ్బందిలో మూడింట ఒక వంతు మహిళలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.